25-3Pg1exHMNWJQEVRSKNWJQE.qxd:25-3Pg1exHMNWJQEVRSKNWJQE.qxd 01/01/01 10:47 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
గుంటూరు
: fb.com/vaartha Digital
Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
25-3-2025 మంగళవారం సంపుటి: 31 సంచిక: 52 పేజీలు: 12 వెల: 6.50

ఓట్ల కోసం లక్షల కోట్ల ఎన్నికల వ్యయం అవసరమా?

9లో

జస్టిస్ యశ్వంత్ వర్మ తిరిగి అలహాబాద్ హైకోర్టుకు..

నీటి ఎద్దడి రానివ్వొద్దు

ముందస్తు జాగ్రత్తలతో వడదెబ్బ మరణాలు నివారించాలి

పాఠశాలల్లో వాటర్‌బెల్ విధానం

వేసవి ప్రణాళికపై సిఎం చంద్రబాబు

విజయవాడమార్చి 24,ప్రభాతవార్తప్రతినిధి: రాష్ట్రంలో ఏ ప్రాంతంలోనూ తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని మంచినీటి సమస్య కనిపించకుండా చూడాలన్నారు..అందుకు అనుగుణంగా అధికారులు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో బోర్లుకు వెంటనే మరమ్మత్తులు చేయించాలి.మంచినీటి ఎద్దడి ఉన్న శివారు ప్రాంతాలకు వాటర్ ట్యాంకర్లు,ఇతర ప్రత్యామ్నయ పద్ధతుల్లో నీరు అందించాలన్నారు. వేసవి ప్రణాళికపై ముఖ్యమంత్రి చంద్రబాబు సచివాలయంలో సోమవారం సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన నీటి ఎద్దడి అనే మాట ఎక్కడా విన్పించకూడదన్నారు. నగర,పట్టణ ప్రాంతాల్లో ఇది అవసరమన్నారు. ప్రతిపాఠశాలకు నీటి వసతి అందుబాటులో ఉండాలి. ప్రభుత్వ సంస్థలు,కీలకంగా రెవెన్యూ, పోలీసు,స్థానిక సంస్థలు మంచినీటిని ప్రజలకు అందుబాటులో ఉండడానికి విరివిగా చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి.వాటికి నీటిని అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంధసంస్థల సహకారం తీసుకోవాల >>2

ఆపరేషన్ మోడల్‌లో పోలవరం-బనకచర్ల ప్రాజెక్టు నిర్వహణ

సిఎం చంద్రబాబు

విజయవాడ మార్చి 24,ప్రభాతవార్త ప్రతినిధి: పోలవరం-బనకచర్ల అనుసంధానం ప్రాజెక్టుకు ఆర్థిక భారం పడకుండా ఆపరేషన్ మోడల్‌లో నిర్వహించేందుకు గల అవకాశాలను పరిశీలించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు.ఈ ప్రాజెక్టు విషయంలో వెనక్కు తగ్గేది లేదన్నారు. గోదావరి జలాలను పోలవరం నుంచి లిఫ్టుల ద్వారా తరలించేందుకు అయ్యే విద్యుత్ వినియోగాన్ని ప్రాజెక్టు ప్రాంతంలోనే పంప్డ్ స్టోరేజ్, సోలార్ విద్యుత్ ప్లాంట్లు నెలకొల్పడం ద్వారా ఉత్పత్తి చేసి భారం తగ్గించవచ్చని చెప్పారు. దీనిపై >>2

టిటిడి ఆస్తుల పరిరక్షణకు ప్రత్యేక కమిటీ



విఐపి బ్రేక్ దర్శనాలు మళ్లీ పాతసమయంలోనే: చైర్మన్ బిఆర్ నాయుడు

తిరుమల,మార్చి 24ప్రభాతవార్తప్రతినిధి: దేశవ్యాప్తంగా ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి పలు రకాలుగా దాతలు,భక్తులు ఇచ్చిన విలువైన స్థలాలు, ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకుంటామని, ఈ ఆస్తుల పరిరక్షణకు ప్రత్యేక కమిటీ నియమిస్తున్నామని టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు వెల్లడించారు. శ్రీవారి ఆస్తులకు సంబంధించి న్యాయస్థానాల్లో ఇప్పటికీ ఫెండింగ్‌లో ఉన్న కేసులను త్వరగా పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. టిటిడిలో అన్యమత ఉద్యోగులను తొలగిస్తామని స్పష్టం చేశారు. దేశంలోని అన్ని రాష్ట్రాల రాజధానుల్లోనేగాక ఇతర దేశాల్లో కూడా ఏడుకొండల వెంకన్న ఆలయాలు నిర్మిస్తామని, ఇప్పటికే పలువురు ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఆలయ నిర్మాణాలకు ఆమోదం తెలిపారని చెప్పారు. ఏడాదిన్నర కాలంలో ఆలయాలు నిర్మాణాలు చేయాలని బోర్డు సంకల్పించిందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో పలుచోట్ల ఆగిన దేవాలయాల పనులను చేపట్టి పునః నిర్మించేందుకు ఈ సమావేశంలో నిర్ణయించామని ఆయన తెలిపారు. తిరుమల అన్నమయ్య >>2

సాయం అందించే చేతుల కోసం

పి-4 పథకం రెడీ

మొదటి దశలో 20 లక్షల కుటుంబాలకు ప్రయోజనం: సిఎం చంద్రబాబు

విజయవాడ,మార్చి 24,ప్రభాతవార్తప్రతినిధి: రాష్ట్రంలో సంపన్నవర్గాల వారు పేదలకు సాయం అందించేందుకు వీలుగా ప్రభుత్వం పీ4 విధానం ద్వారా ప్లాట్‌ఫామ్ నిర్మిస్తుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఉగాది రోజున ప్రారంభించే జీరో పావర్టీ - పీ4 విధానంపై సోమవారం సచివాలయంలో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. సాయం అందించేందుకు ఎవరైనా ముందుకు రావొచ్చని, ఎవరినీ ఇందుకోసం ఒత్తిడి చేయొద్దని అధికారులకు సూచించారు. ఎన్నారైలు కూడా పీ4లో భాగస్వాములు కావొచ్చని, గతంలో తన హయాంలో చేపట్టిన జన్మభూమి తరహాలోనే పీ4 కార్యక్రమానికి కూడా ప్రజాదరణ వస్తుందనే నమ్మకం తనకు ఉందన్నారు. పేదలకు మద్దతుగా నిలిచేందుగా స్వచ్ఛందంగా ముందుకొచ్చే ఎవరైనా ఈ వేదికను వినియోగించుకోవచ్చని స్పష్టం చేశారు. పీ4 విధానంలో ప్రభుత్వ పాత్ర కేవలం ఇరువర్గాలను ఒక వేదికపైకి తీసుకురావడమేనని, ప్రభుత్వం తరపున ఎవరికీ అదనపు సాయం ఉండదని చెప్పారు. ఉన్నతవర్గాల వాళ్లు సాయానికి ముందుకొచ్చేలా వారిలో స్ఫూర్తి నింపాలని ముఖ్యమంత్రి అన్నారు. లద్ధి పొందేవారిని బంగారు కుటుంబంగా, సాయం చేసే వారిని మార్గదర్శిగా పిలవాలని సూచించారు. బంగారు కుటుంబానికి ఎంపికలో ఎలాంటి పొరపాట్లు జరగడానికి వీల్లేదని చెప్పారు. గ్రామసభ, వార్డు సభలు నిర్వహించడం ద్వారా తుది జాబితా రూపొందిస్తే వివాదరహితంగా ఉంటుందని అన్నారు. పీ4 కార్యక్రమానికి, రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం వివిధ వర్గాల ప్రజలకు అమలు చేస్తున్న పథకాలకు ఎటువంటి సంబంధం లేదని సీఎం అన్నారు. పీ4 కార్యక్రమం అనేది సమాజంలో అత్యంత వెనకబడిన వర్గాలకు చేయూత నిచ్చేందుకు చేపట్టిన కార్యక్రమం అని అన్నారు. పీ4, ప్రభుత్వ పథకాల అమలుకు ఎటువంటి సంబంధం లేదన్నారు. ప్రజల్లో ఎలాంటి అనుమానాలకు అధికారులు తావివ్వకూడదని తెలిపారు. ఉగాది రోజున అమరావతిలో జరిగే పీ4 ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రతిగ్రామం నుంచి ఒకరైనా హాజరయ్యేలా, ప్రతి నియోజకవర్గం నుంచి ఒక బస్సు ఏర్పాటు చేస్తున్నట్టు అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. పేదరిక నిర్మూలన జీవన ప్రమాణాలు పెంచడమే ప్రభుత్వ అంతిమ లక్ష్యమని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ కార్యక్రమం ద్వారా మొదటి దశలో 20 లక్షల కుటుంబాలకు లబ్ధి కలగనుంది. రాష్ట్రంలో జీరో పావర్టీ లక్ష్యం చేరే వరకు పీ4 కార్యక్రమం నిరంతరం కొనసాగుతుంది. పీ4 తో సంపద సృష్టిస్తాం. పేదరికం నిర్మూలిస్తాం. సంపద కొందరికే పరిమితం అవడంతో పేదలకు ఇబ్బందులు తప్పడం లేదు. కేంద్ర ప్రభుత్వం నిధులు ఇస్తున్న 73 కార్యక్రమాలు రూ. 10 వేల కోట్లతో జరుగుతున్నాయి. సర్వే రాళ్లపై రూ. 650 కోట్లు ఖర్చు చేశారు. వాటిపై బొమ్మలు వేసుకున్నారు. ఆ బొమ్మలు తీయడానికి రూ.30కోట్లు ఖర్చయింది. మన రాష్ట్రం 2047 నాటికి స్వర్ణాంధ్ర విజన్ సైద్ధాంతిక పత్రానికి అనుగుణంగా విజయాలు సాధించాలన్నారు.కలసి అందరం పనిచేద్దాం,మన రాష్ట్రాన్ని సుసంపన్నం చేసుకుందామన్నారు.

గుంటూరు సిఐడి ఆఫీసుకు పోసాని

విజయవాడ,మార్చి 24,ప్రభాతవార్త ప్రతినిధి: వైకాపా నేత, సినీ నటుడు పోసాని కృష్ణమురళి గుంటూరు సిఐడి ప్రాంతీయ కార్యాలయానికి వచ్చారు. ఏపి సిఎం చంద్రబాబును దూషించిన కేసులో బెయిలు మంజూరు చేసే క్రమంలో వారంలో రెండు రోజులు సిఐడి కార్యాలయంకు పోసాని హాజరుకావాలని గుంటూరు న్యాయస్థానం షరతు విధించింది. అందులో భాగంగానే సోమవారం,గురువారం గుంటూరు సిఐడి కార్యాలయంలో సంతకం చేయాలని కోర్టు ఆదేశించింది. ఈ నేపథ్యంలో సిఐడి కార్యాలయానికి ఆయన హాజరయ్యారు.

జల సంరక్షణకు 'పల్లె పుష్కరిణి'

విజయవాడ, మార్చి 24 ప్రభాతవార్త ప్రతినిధి: వర్షపునీటిని ఒడిసి పట్టి భూగర్భ జలాలు పెంపొందించేందుకు పల్లెపుష్కరిణి పేరుతో చెరువులను అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో జలసంరక్షణ కార్యక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యం ఇవ్వనుంది. మండలానికి ఒకటి నుంచి రెండు చొప్పున మొదటి విడతగా రాష్ట్ర వ్యాప్తంగా 660 చెరువులకు పూర్వ వైభవం తీసుకురానుంది. వీటిని ప్రజలకు ఆహ్లాదాన్ని ఆరోగ్యాన్ని అందించే ఉద్యాన వనాలుగానూ అభివృద్ధి చేయనుంది. జలసంరక్షణలో అత్యంత ప్రాధాన్యంగల చెరువుల నిర్వహణపై పంచాయతీల నిర్లక్ష్యం కారణంగా అనేకచోట్ల వాటి రూపురేఖలు మారిపోయాయి. 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఇలాంటి చెరువులను గుర్తించి ఉపాధి పథకంలో అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.ఇందుకోసం ప్రత్యేక మార్గదర్శకాలు రూపొందించి విడుదల చేసింది. చెరువులను ఈ నెల 31లోగా అధికారులు ఎంపికచేసి ఏప్రిల్ 7న గ్రామ సభల్లో ఆమోదం తీసుకోవాలని. జూన్ 30లోగా 660చెరువుల అభివృద్ధి పనులు పూర్తిచేయాలి. వర్షాకాలంలో చెరువుల్లో చేరిన నీటిని సంరక్షించాలన్నది ప్రభుత్వ ప్రధాన ఉద్దేశం.



25-3pg2exHMNWJQE.qxd:25-3pg2exHMNWJQE.qxd 01/01/01 10:45 AM Page 1

సోమవారం పార్లమెంటు ప్రాంగణంలో అరకు కాఫీ స్టాల్స్ ప్రారంభిస్తున్న కేంద్రమంత్రులు రామ్మోహన్, పీయూష్, ఓరమ్, రిజుజు

పార్లమెంటు వద్ద అరకు కాఫీ స్టాల్

సిఎం చంద్రబాబు, మంత్రి సంధ్యారాణి హర్షం

విజయవాడ,మార్చి24,ప్రభాతవార్తప్రతినిధి: పార్లమెంటు ప్రాంగణంలో ఏపీ గిరిజన సహకార సంస్థ ఆధ్వర్యంలో అరకు కాఫీ స్టాళ్ల ఏర్పాటు అయ్యాయి. ఈ కేంద్రాల ఏర్పాటుపై సీఎం చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. మన్‌కీ బాత్‌లో అరకు కాఫీని ప్రోత్సహించినందుకు ప్రధాని మోదీకి, పార్లమెంట్‌లో స్టాల్‌ను ఏర్పాటు చేయడానికి అనుమతిచ్చిన లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు సీఎం చంద్రబాబు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ మైలురాయిని నిజం చేసిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఇది మనందరికీ, ముఖ్యంగా మన గిరిజన రైతులకు గర్వకారణమని సీఎం వ్యాఖ్యానించారు. వారి అంకితభావం, కృషి అరకు కాఫీని జాతీయ స్థాయిలో అత్యున్నత స్థాయికి తీసుకువచ్చాయని పేర్కొన్నారు. ప్రతి కప్పును ఆస్వాదిస్తున్నప్పుడు, వారి స్ఫూర్తిదాయకమైన ప్రయాణాన్ని కూడా గుర్తుంచుకుందామని సీఎం పిలుపునిచ్చారు. పార్లమెంట్ లో మన అరకు కాఫీ స్టాళ్లను ప్రారంభించడానికి ప్రోత్సహించిన సీఎం చంద్రబాబుకు విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పల నాయుడు.అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ కృతజ్ఞతలు చెప్పారు. లోక్‌సభ, రాజ్యసభలలో 2 కాఫీ స్టాల్స్ కేంద్రమంత్రులు రామ్మోహన్, పీయూష్, ఓరమ్, రిజుజుకు ప్రారంభించారు. అరకు కాఫీ పార్లమెంటులో తన స్థానాన్ని సంపాదించుకోవడం చూసి చాలా ఆనందంగా ఉందని మంత్రి నారా లోకేశ్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ నుంచి వచ్చిన ఈ ఆర్గానిక్ కాఫీ లక్షన్నర మంది గిరిజన రైతుల అంకితభావాన్ని వారి గొప్ప వారసత్వానికి నిదర్శనమని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా అరకు కాఫీని ప్రోత్సహించడంలో, జీఐ ట్యాగ్‌ను పొందడం, గిరిజన రైతులకు మద్దతు ఇవ్వడం, ప్రపంచ వేదికలపై ప్రదర్శించడంలో కీలకంగా ఉన్న దార్శనిక నాయకుడు సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు చెప్పారు. పార్లమెంట్‌లో అరకు కాఫీ స్టాల్‌కు కృషి చేసిన స్పీకర్ ఓం బిర్లా, ఇతర కేంద్రమంత్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వీరి మద్దతు గిరిజన సమాజాలను ఉద్ధరించి భారతదేశ సేంద్రీయ వారసత్వాన్ని ప్రపంచవ్యాప్తంగా తీసుకువెళుతుందని పేర్కొన్నారు.

గిరిజన సంక్షేమ శాఖా మంత్రి సంధ్యారాణి హర్షం: పార్లమెంటులో అరకు కాఫీ స్టాళ్ల ఏర్పాటుపై గిరిజన సంక్షేమ మంత్రి సంధ్యారాణి హర్షం వ్యక్తం చేశారు. స్టాళ్ల ఏర్పాటును ప్రోత్సహించిన సీఎం చంద్రబాబుకు అలానే లోక్‌సభ, రాజ్యసభలో కాఫీ స్టాళ్లను ప్రారంభించిన కేంద్రమంత్రులు రామ్మోహన్, పీయూష్, ఓరమ్, రిజుజుకు మంత్రి సంధ్యారాణి కృతజ్ఞతలు తెలిపారు.

పోలవరం-బనకచర్ల ప్రాజెక్టు నిర్వహణ

>> సోమవారం సాయంత్రం సచివాలయంలో జలవనరుల శాఖ అధికారులతో సుదీర్ఘ సమీక్షను నిర్వహించారు. ఈ అనుసంధానానికి సంబంధించి డిటెయిల్డ్ ప్రాజెక్టు రిపోర్టు ఈ ఏడాది జూన్ 20 నాటికి పూర్తి చేయాలని, ఇదే ఏడాది అక్టోబర్ 20 కల్లా ప్రాజెక్టుకు సీడబ్ల్యుసీ ఆమోదం పొందేలా చూడాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. పర్యావరణ అనుమతులు కూడా పొంది, త్వరగా పనులు ప్రారంభించాలని చెప్పారు. పోలవరం- బనకచర్ల అనుసంధానానికి మొత్తం రూ.81,900 కోట్లు ఖర్చుకానుంది. ఈ అనుసంధానం ద్వారా రోజుకు 2 టీఎంసీలు డిశ్చార్జ్ అవుతుంది. 368.60 కి.మీ ఓపెన్ కెనాల్ ద్వారా నీరు తరలిస్తారు. మెయిన్ టన్నెల్ 20.50 కి.మీ ఉండగా, సిద్ధాపురం ట్విన్ టన్నెల్స్ 6.60 కి.మీ., పైపులైను 17 కి.మీ. వరకు నిర్మిస్తారు. ఇందుకోసం మొత్తం 9 లిఫ్టులు వినియోగిస్తారు. 3,377మెగావాట్ల విద్యుత్ అవసరం అవుతుంది. ఈ ప్రాజెక్టు కార్యరూపం దాల్చేందుకు 15,300ఎకరాల అటవీ భూమితో కలిపి మొత్తం 54,000 ఎకరాలు సేకరించాల్సి ఉంటుంది. అలాగే బొల్లాపల్లి రిజర్వాయర్ కోసం 5 గ్రామాల్లో 18 నివాసప్రాంతాల వారికి పునరావాసం కల్పించాల్సి ఉంది. ఈ అనుసంధాన ప్రక్రియను ప్రభుత్వం మొత్తం 3 సెగ్మెంట్లుగా చేపట్టనుంది.

జిఎన్‌యు వ్యవస్థాపకుడు, రెక్టార్ డాక్టర్ గియా కావ్టెలిష్విలి, విద్యావ్యవహారాల వైస్ రెక్టార్ ప్రొఫెసర్ జార్జ్ గవ్తాడ్జే, అడ్మినిస్ట్రేటివ్ ఎఫైర్స్ వైస్ రెక్టార్ డాక్టర్ గొడెర్జి బుచాష్విలి తదితరలతో మంత్రి నారా లోకేష్

ఉత్తరాంధ్రకు అంతర్జాతీయ వర్సిటీ

జార్జియా నేషనల్ వర్సిటీతో ఒప్పందం

రూ.1,300 కోట్లు పెట్టుబడికి జిఎన్‌యు రెడీ

విజయవాడ,మార్చి24,ప్రభాతవార్తప్రతినిధి: ఉత్తరాంధ్రలో విద్యావ్యవస్థను అత్యంత పటిష్టం చేయనున్నట్లు ఏపీ మానవవనరులు,విద్యా,ఐటి శాఖా మంత్రి నారా లోకేష్ స్పష్టం చేసారు.అంతర్జాతీయ ప్రమాణాలతో ఇక్కడ విద్యాసంస్థలు రానున్నాయన్నారు.జార్జియా నేషనల్ యూనివర్సిటీ (జీఎన్‌యూ)ని ఉత్తరాంధ్రలో ఏర్పాటు చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో విద్యార్థులకు నాణ్యతతో కూడిన ఉన్నత విద్యను అందించే ఆశయంతో ఉత్తరాంధ్ర లో ప్రతిష్టాత్మక ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ఏర్పాటుకు జార్జియా నేషనల్ యూనివర్సిటీ (జీఎన్‌యూ) ఏపీ ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సమక్షంలో జార్జియన్ నేషనల్ యూనివర్సిటీ శీనిగీ (బివిగీ)తో అవగాహన ఒప్పందం కుదిరింది. ఉండవల్లి నివాసంలో జరిగిన కార్యక్రమంలో జిఎన్‌యు, ఎపి ప్రభుత్వ ప్రతినిధులు ఎంఓయూపై సంతకాలు చేశారు. ఒప్పందం ప్రకారం ఉత్తరాంధ్రలో ఇంటర్నేషనల్ యూనివర్సిటీ స్థాపించడానికి బివిగీ సుమారు రూ.1,300 కోట్లు పెట్టుబడి పెడుతుంది. ఈ ఒప్పందంతో గ్లోబల్ ఎడ్యుకేషన్ ఎకో సిస్టమ్ అభివృద్ధి చెందడంతోపాటు 500మందికి ఉపాధి లభిస్తుంది. అంతర్జాతీయ విశ్వవిద్యాలయ స్థాపనకు మద్దతుగా పెట్టుబడి, సాంకేతికత, ప్రణాళిక రూపకల్పన, ఎక్విప్ మెంట్ లలో బివిగీ బలాలను ఉపయోగించుకోవడం ఈ సహకారం లక్ష్యం. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ జార్జియన్ నేషనల్ యూనివర్సిటీతో ఈ ఒప్పందం మన విద్యార్థులకు ప్రపంచస్థాయి విద్యను అందించడంతోపాటు ఏపీ విద్యారంగాన్ని ప్రపంచపటంలో నిలిపేందుకు దోహదపడుతుందని అన్నారు. రాష్ట్రంలో ఉన్నతవిద్య ప్రమాణాలను మెరుగుపర్చడం, గ్లోబల్ ఎక్స్ పోజర్, పాఠ్యాంశాలను మెరుగుపర్చడం, అధునాతన విద్య, సాంకేతికలను అందించడం, పరిశోధన, నవీన ఆవిష్కరణలను ప్రోత్సహించడం ఒప్పందం ప్రధాన లక్ష్యం. అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన ప్రోగ్రామ్ లలో ముఖ్యంగా టెక్నాలజీ, బిజినెస్, ఆరోగ్య హెల్త్ కేర్ లలో జిఎన్ యు నైపుణ్యాలను అందిస్తుంది. అధ్యాపకులు, విద్యార్థుల నడుమ నాలెడ్జి షేరింగ్ ను సులభతరం చేయడం, ఆంధ్రప్రదేశ్ విద్యార్థులకు ప్రపంచ విద్యా వ్యవస్థల అభ్యసన విధానాలపై అవగాహన కల్పిస్తుంది. రాష్ట్రంలో సాంకేతిక విద్య, పారిశ్రామిక పురోగతికి దోహదం పడుతుంది. లీ॥గి వంటి ప్రపంచస్థాయి సంస్థలతో బివిగీ సంబంధాలు మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తాయి. పరిశ్రమ డిమాండ్లకు అనుగుణంగా నైపుణ్యాలు, అర్హతలతో కూడిన విద్యార్థులను సన్నద్ధం చేసి జాతీయ, అంతర్జాతీయస్థాయి ఉపాధి అవకాశాలకు ఊతమిస్తుంది. 2002లో స్థాపించబడిన జార్జియన్ నేషనల్ యూనివర్సిటీ శీనిగీ జార్జియాలో అతిపెద్ద యూనివర్సిటీగా అవతరించడమేగాక, అంతర్జాతీయంగా పేరెన్నికగన్న డైనమిక్ ప్రైవేట్ విశ్వవిద్యాలయాల్లో ఒకటిగా ఉంది. 1,100 మందికి నైపుణ్యం కలిగిన అధ్యాపక సిబ్బందిని కలిగి ఉన్న ఈ యూనివర్సిటీలో విద్యనభ్యసించిన సుమారు 52,500 మంది పూర్వవిద్యార్థులు ప్రపం చవ్యాప్తంగా వివిధరంగాల్లో స్థిరపడ్డారు. జిఎన్ యు ప్రపంచవ్యాప్తంగా పేరొందిన 4 ఇంటర్నేషనల్ అక్రిడిటేడెట్ ఫ్యాకల్టీ ప్రోగ్రామ్స్ తోపాటు పలు అగ్రశ్రేణి గ్లోబల్ కంపెనీల కొలాబరేషన్ కలిగి ఉంది. ఫండింగ్ తో కూడిన ఇంటర్నేషనల్ ఎక్స్చేంజి ప్రోగ్రామ్ లను కూడా నిర్వహిస్తుంది. ఈ కార్యక్రమంలో జిఎన్ యు వ్యవస్థాపకుడు, రెక్టార్ డాక్టర్ గియా కావ్టెలిష్విలి, విద్యావ్యవహారాల వైస్ రెక్టార్ ప్రొఫెసర్ జార్జ్ గవ్తాడ్జే, అడ్మినిస్ట్రేటివ్ ఎఫైర్స్ వైస్ రెక్టార్ డాక్టర్ గొడెర్జి బుచాష్విలి, ఫైనాన్స్ అండ్ రిసోర్సెస్ వైస్ రెక్టార్ లెవాన్ కలందరిష్విలి, ఇండియా ఆపరేషన్స్ అండ్ అడ్మిషన్స్ డైరక్టర్ జొన్నలగడ్డ వివేకానంద మూర్తి, ఆత్మీయ ఎడ్యుకేషన్ ఫౌండర్, చైర్మన్ హమ్మిక్ వాఘేలా, సిఇఓ చిరాగ్ వాఘేలా, ఎకనమిక్ డెవలప్ మెంట్ బోర్డు సీఈవో సాయికాంత్ వర్మ, ఏపీ కాలేజ్ ఎడ్యుకేషన్ కమిషనర్ భరత్ గుప్త, విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

నీటి ఎద్దడి రానివ్వొద్దు

>> న్నారు. సమ్మర్ యాక్షన్ ప్లాన్‌పై డిజాస్టర్ మేనేజ్మెంట్, పంచాయతీ రాజ్, మున్సిపల్, ఆరోగ్య శాఖల అధికారులతో సమీక్ష చేశారు. ఈ సందర్భంగా సీఎం నిర్దిష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ఎండల తీవ్రతపై ముందుగా వివిధ విభాగాల నుంచి సమాచారం తెప్పించి ప్రజలను అప్రమత్తం చేయాలని డిజాస్టర్ మేనేజ్మెంట్ అధికారులకు సీఎం సూచించారు. ఎండ వేడిమి సమాచారాన్ని మొబైల్ అలెర్ట్స్ ద్వారా ఆయా ప్రాంతాల ప్రజలకు తెలియజేసి, వారు ఎండలబారిన పడకుండా జాగ్రత్తలు తీసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. ముందస్తు జాగ్రత్తల ద్వారా వడదెబ్బ మరణాలు నివారించవచ్చని ముఖ్యమంత్రి అన్నారు. మార్కెట్లు, బస్‌స్టాండ్లు, కూలీ అడ్డాలు, ఇతర జన సమూహం ఉండే ప్రాంతాల్లో ప్రభుత్వ పరంగా చలివేంద్రాలు, మజ్జిగ కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. స్వచ్ఛందంగా చలివేంద్రాలు ఏర్పాటు చేసే వారికి ప్రభుత్వ శాఖల పరంగా సహకారం అందించాలని సూచించారు. 2014- 19 మధ్య కూడా ప్రజలకు ఉచితంగా ప్రభుత్వం తరుఫున మజ్జిగ అందించామన్నారు.ఈసారి కూడా ఎండలు తీవ్రంగా ఉండే ప్రాంతాల్లో మజ్జిగ పంపిణీ కేంద్రాలు ఏర్పాట్లు చేయాలని అన్నారు. రాయలసీమతో పాటు ప్రకాశం జిల్లాలో పశుగ్రాసం కొరతతో పాటు పశువులకు తాగునీరూ లభించని పరిస్థితి ఉంటుందని, ఇలాంటి ప్రాంతాల్లో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. పశువులకు నీరు అందించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాల్లో రూ.35 కోట్లతో 12,138 నీటితొట్ల నిర్మాణం చేపట్టాలని అన్నారు. కూటమి ప్రభుత్వం మనసున్న ప్రభుత్వం అనేది గుర్తెరిగి అధికారులు తమ ఆలోచనలను అమలు చేయాలని సీఎం అన్నారు. వేసవిలో పశువులు, పక్షుల దాహాన్ని తీర్చుకోడానికి ఇబ్బందులు పడకుండా సాధ్యమైనంత వరకు నీటి సదుపాయం కల్పించాలని అన్నారు.

పాఠశాలల్లో వాటర్ బెల్ విధానం అమలు చేయాలని, తప్పనిసరిగా తాగునీరు అందుబాటులో ఉంచాలని సూచించారు. అడవుల్లో అగ్నిప్రమాదాలు, కార్చిచ్చులపై అప్రమత్తంగా ఉండాలని, డ్రోన్లతో పర్యవేక్షించాలని సూచించారు. ఎవరైనా బాధ్యతా రాహిత్యంగా కార్చిచ్చుకు కారణం అయినట్లు తెలిస్తే కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. మున్సిపాలిటీల్లో నీటి సమస్య పరిష్కారానికి అవసరమైన రూ.39 కోట్లు విడుదలకు కూడా సీఎం గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. నీటి లభ్యత పెంచేందుకు గ్రామాల్లో నరేగా ద్వారా ఫాం పాండ్స్ నిర్మాణం, చెరువుల్లో పూడికతీత పనులు చేపట్టాలని సూచించారు. అదే విధంగా వేసవిలో నరేగా కూలీలకు అదనపు పనిదినాలు మంజూరు చేయడంతో పాటు, వారికి పని ప్రాంతంలో నీళ్లు, ఇతర సౌకర్యాలు కల్పించాలన్నారు. ఉదయం 6 గంటల నుంచి 11 గంటల లోపు ఉపాధి హామీ కూలీలు పనులు ముగించుకుని ఇంటికి చేరుకునేలా చూడాలన్నారు. అదేవిధంగా మున్సిపల్ కార్మికులకు మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4 గంటలలోపు బయట ప్రాంతాల్లో పని అప్పగించకుండా చూడాలని సూచించారు. అన్ని ఆసుపత్రుల్లో బెడ్లు, వైద్యులు, వడదెబ్బకు ట్రీట్మెంట్ అందించే అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఇప్పటి నుంచే దోమల నివారణ చర్యలు చేపట్టాలని...తద్వారా మారుమూల ప్రాంతాల ప్రజలు వ్యాధుల భారినపడకుండా చూడాలన్నారు.ఎండలు తీవ్రంగా ఉంటాయని ప్రకృతి విపత్తుల నియంత్రణ యంత్రాంగం హెచ్చరిస్తోంది.ఈ సంస్థ సమాచారం ప్రజలకు అందించాలి.వారు ఎండలో బయటకు రాకుండా చర్యలు తీసుకోవాల్సి ఉంది. ఈ సమీక్షలో సీఎస్ విజయానంద్‌తో పాటు ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

టిటిడి ఆస్తుల పరిరక్షణకు ప్రత్యేక కమిటీ

>> భవనంలో టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు అధ్యక్షతన పాలకమండలి సమావేశం సోమవారం ఉదయం నుండి సాయంత్రం వరకు సుదీర్ఘంగా జరిగింది. ఈ సమావేశంలో చర్చించి తీసుకున్న నిర్ణయాలను టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, ఇఒ శ్యామలరావు మీడియాప్రతినిధులకు వెల్లడించారు. రాష్ట్రముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాలుగురోజుల ముందు తిరుమల పర్యటనలో గోవిందుని దర్శనానికి విచ్చేసిన సమయంలో పలుప్రధాన అంశాలపై స్పష్టత ఇచ్చారన్నారు.ఆయన సూచనల మేరకు వాటిపై సోమవారం జరిగిన పాలకమండలిల సమావేశంలో పలు నిర్ణయాలు తీసుకున్నామన్నారు.తిరుపతి అలిపిరి సమీపంలో ముంతాజ్ హోటల్ నిర్మాణానికి వేరేచోట భూమిని కేటాయించాలని సిఎం ఆదేశించారన్నారు. అలిపిరి వద్ద ఉన్న 35.24 ఎకరాలతోబాటు 15 ఎకరాల టూరిజం భూమిని కూడా టిటిడి స్వాధీనం చేసుకుంటుందన్నారు. సైన్స్‌సిటీకి కేటాయించిన 20 ఎకరాల స్థలంలో ఎలాంటి నిర్మాణాలు చేయకపోవడంతో తిరిగి స్వాధీనం చేసుకోనున్నామని తెలిపారు. భవిష్యత్తులో కూడా టిటిడి పరిధిలోని ఏడుకొండలకు ఆనుకుని ఉన్న ప్రాంతాల్లో ఎలాంటి వ్యాపార కార్యకలాపాలు చేపట్టకుండా నిర్దిష్టమైన కార్యాచరణ అమలుచేస్తామన్నారు. టిటిడికి చెందిన స్థలాల్లో అలిపిరి ఆనుకునిఉన్న ప్రాంతాల్లో ప్రభుత్వ విభాగాలకు కేటాయించిన భూములను స్వాదీనం చేసుకుని, ప్రత్యామ్నాయం చూపేలా ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు. టిటిడి ఆస్తుల్లో ఒక్కఅంగుళం కూడా ఆక్రమణలు లేకుండా చర్యలు తీసుకుంటామని ఛైర్మన్ నాయుడు తేల్చిచెప్పారు.

పోటుకార్మికులపై జిఎస్టీభారం తొలగించాం: ఐదుగురితో నూతన ఆగమసలహామండలి: ఏడుకొండల వేంకటేశ్వరస్వామి పవిత్రమైన అన్నప్రసాదాలు, లడ్డూలు, వడలు తయారుచేస్తున్న పోటు కార్మికులకు చెల్లిస్తున్న 43వేల రూపాయలు వేతనంలో కటాచేస్తున్న జీఎస్‌టి భారాన్ని టిటిడి చెల్లించేలా చూస్తామన్నారు. టిటిడి ఉద్యోగులకు మూడునెలల ఒక్కసారి సుపథం ద్వారా దర్శనం కల్పిస్తామని ఇఒ తెలిపారు. టిటిడి ఉద్యోగులకు నేమ్‌బ్యాడ్జ్‌పై అధ్యయనం చేశామని, అమలుచేయడానికి చూస్తామన్నారు. టిటిడి పాత ఆగమసలహామండలి రద్దుచేశామని, నూతన ఆగమసలహామండలిని ఐదుగురు ఆగమపండితులతో కమిటీని నియమించనున్నామని ఇఒ శ్యామలరావు చెప్పారు. ప్రస్తుతం ఉదయం 8గంటలకు, ఉదయం 10గంటలకు ఇలా అమలవుతున్న విఐపి బ్రేక్ దర్శనాల సమయాన్ని రద్దుచేసి, ఈ దర్శనాలను ఇకనుండి ఉదయం 5.30గంటలకే ప్రారంభించాలని సూచించడం జరిగిందన్నారు. ఇది ప్రయోగాత్మకంగా ట్రయల్‌రన్ చూసి ఆ తరువాత పూర్తిస్థాయిలో అమలుచేసేదిశగా చర్యలు తీసుకుంటామన్నారు. తిరుపతి గంగమ్మ, తలకోన, కర్నూల్ జిల్లాలోని బుగ్గ, అనకాపల్లిలోని ఉపమాక, ధర్మవరం, తెలంగాణాలోని కొడంగల్,సికింద్రాబాద్, కరీంనగర్‌లలో నూతనంగా ఆలయాలు నిర్మిస్తున్నామని ఇఒ ప్రకటించారు. టిటిడి విద్యాసంస్థల్లో 180మంది కాంట్రాక్టు అధ్యాపకుల జీతభత్యాల పెంపుపై కమిటీ వేశామని చెప్పారు. దివ్యాంగులు, వృద్ధుల ప్రత్యేక దర్శనాల టిక్కెట్స్ ఆఫ్‌లైన్‌లో జారీచేసేందుకు కమిటీని వేశామని,అధ్యయనం తరువాత తెలియజేస్తామన్నారు.ఈ సమావేశంలో టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, బోర్డు సభ్యులు జి.భానుప్రకాష్‌రెడ్డి, సుచిత్ర ఎల్లా, నర్సిరెడ్డి, జ్యోతులనెహ్రూ, ఎంఎస్ రాజు, పనబాక లక్ష్మి, మునికోటేశ్వరరావు, దర్శన్ తదితరులు పాల్గొన్నారు.

విజయవాడలో ఇక అర్ధరాత్రి 12 గంటల దాకా రెస్టారెంట్లు, హోటళ్లు

విజయవాడ.మార్చి24.ప్రభాతవార్తప్రతినిధి: ఏపీలోఅతిపెద్దనగరాల్లో ఒక్కటి,రాజధాని పరిధిలోని విజయవాడలో ఇకపై అర్ధరాత్రి 12 గంటల వరకూ ఇక నుంచి అన్ని రెస్టారెంట్లు, హోటళ్లు తెరిచి ఉండబోతున్నాయి.ఇది ఒక రకంగా రాష్ట్రమంతటికి ఉపయుక్తం కానున్నది.నిత్యరద్దీగా ఉండే విజయవాడకు ఇది మంచి సదుపాయంగా మారింది. నగరంతో పాటు ఎన్టీఆర్ జిల్లా వ్యాప్తంగా ఈ మేరకు పోలీసులు అనుమతి ఇచ్చారు. ఆదివారం రాత్రి నుంచే ఇవి అమల్లోకి వచ్చేశాయి. 2018లోనే చంద్రబాబు సర్కారు హోటళ్లను అర్ధరాత్రి వరకూ ఉంచేందుకు అనుమతి ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.తాజాగా వాటిని అమలు చేస్తూ విజయవాడ పోలీసు కమిషనర్ రాజశేఖరబాబు తాజాగా ఆదేశాలు జారీ చేశారు. తొలి మూడు నెలలు ప్రయోగాత్మకంగా పరిశీలించనున్నారు.12 గంటల వరకూ హోటల్స్, రెస్టారెంట్లు: విజయవాడ నగరానికి రైళ్లు, బస్సుల్లో రాత్రి 10 గంటలు దాటిన తర్వాత వచ్చేవారు వేల సంఖ్యలో ఉంటారు. నగరంలోని రాత్రి 9.30 సమయమైన తర్వాత అన్నిహోటళ్లు మూతపడుతున్నాయి. ఆహారం కావాలంటే నగరంలో అర్ధరాత్రి వరకూ ఉండే ఫుడ్ కోర్టులను వెతుక్కుంటూ వెళ్తున్నారు. అందువల్ల నగరంలో జనసంచారం గత పదేళ్ల కాలంలో రాత్రి సమయాల్లో విపరీతంగా పెరిగింది. రాత్రి వేళ విధులు నిర్వహించే వారు పెరిగారు.

సానుకూలంగా స్పందించిన కమిషనర్: ఏ పన్నూ చెల్లించని వారికి అర్ధరాత్రి వరకూ అనుమతి ఇస్తున్నప్పుడు, ప్రభుత్వానికి 13రకాల పన్నులు చెల్లిస్తున్న తమకు కూడా అనుమతి ఇవ్వాలని సీఎం చంద్రబాబును కోరడం సత్ఫలితం ఇచ్చింది. ఇదే విషయాన్ని రెండు రోజుల కిందట విజయవాడలో హోటళ్ల అసోసియేషన్‌తో నిర్వహించిన సమావేశంలోనూ కలెక్టర్ లక్ష్మీశ, పోలీసు కమిషనర్ రాజశేఖర్‌బాబు దృష్టికి తీసుకెళ్లడంతో వారు సానుకూలంగా స్పందించారు. ఈ నేపథ్యంలోనే ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర సంఘం పరిధిలో 144 రెస్టారెంట్లు, 46హోటళ్లకు సభ్యత్వం ఉన్నాయి. అయితే సభ్యత్వం లేని వాటిని గమనించినట్లయితే చిన్నా పెద్ద హోటలన్నింటినీ కలుపుకుని 200కు పైగా ఉన్నాయి. పాత పద్ధతిలో హోటళ్లు, రెస్టారెంట్‌లు మూసివేయాల్సిన సమయం రాత్రి 10 గంటలకు కావడంతో 9.30కే సర్దుకోవాల్సి పరిస్థితి వస్తోంది. చెన్నై నుంచి పినాకినీ, హైదరాబాద్ నుంచి శాతవాహన, విశాఖనుంచి రత్నాచల్ సహా నవజీవన్ లాంటి రైళ్లన్నీ రాత్రి 9గంటల తర్వాతే విజయవాడకు వస్తాయి.బస్సుల్లో తెల్లవారుజాము వరకూ ప్రయాణికులు దిగుతూనే ఉంటారు. వీరికి బందరు రోడ్డులో ఈట్‌స్ట్రీట్, బీఆర్‌టీఎస్ రోడ్డులో సత్యనారాయణపురం వద్ద ఫుడ్‌కోర్టులు తప్ప మరో హోటల్ కనిపించదు. ప్రజల సౌకర్యంతోపాటు హోటళ్ల మనుగడ కోసం రాత్రి 12 గంటల వరకూ తెరిచి ఉంచాలంటూ తాము చాలాకాలంగా కోరుతున్నామని రాష్ట్రహోటళ్ల అసోసియేషన్ అధ్యక్షుడు ఆర్.వి. స్వామి, విజయవాడ అధ్యక్షులురమణ, కోశాధికారి మల్లిఖార్జున్ పేర్కొన్నారు.విశాఖలో ఈ ప్రక్రియ విజయ వంతంగా సాగుతోందని,అదేవిధంగా ఇక్కడసైతం తమప్రయత్నం ఫలించినందుకు ఆనందంగా ఉందన్నారు.

అభిషేక్ మొహంతికి హైకోర్టులో ఊరట

హైదరాబాద్, మార్చి 24, ప్రభాతవార్త: కరీంనగర్ మాజీ పోలీసు కమిషనర్ అభిషేక్ మొహంతికి హైకోర్టులో ఊరట లభించింది. క్యాట్‌లో విచారణ పూర్తయ్యే వరకు తెలంగాణ నుంచి ఆయనను బదిలీ చేయవద్దని హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఉమ్మడి ఎపి కేడర్ 2011 బ్యాచ్ ఐపిఎస్ అధికారి అయిన అభిషేక్ మొహంతి రాష్ట్ర విభజన తరువాత ఎపికి కేటాయించపడ్డారు. కొంతకాలం అక్కడ పనిచేశాక క్యాట్‌ను ఆశ్రయించి నాలుగేళ్ల క్రితం తెలంగాణకు వచ్చారు. అయితే ఆయనను ఎపికి బదిలీ చేస్తూ ఇటీవల కేంద్ర హోంశాఖ ఆదేశాలు జారీ చేసింది. ఆ సమయంలో ఆయన కరీంనగర్ పోలీసు కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. అయితే ఇదే సమయంలో ఎంఎల్‌సి ఎన్నికల కోడ్ అమల్లో వుండడంతో ఆయన బదలీ తాత్కాలికంగా ఆగింది.

బిల్లుల కోసం రోడ్లను ఊడుస్తూ నిరసన వ్యక్తం చేస్తున్న కాంట్రాక్టర్లు

కాంట్రాక్టర్ల వినూత్న నిరసన

విజయనగరం, మార్చి 24 ప్రభాతవార్త ప్రతినిధి: ఉత్తరాంధ్రాకు చెందిన కాంట్రాక్టర్లు వినూత్నంగా తమ నిరసన వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ వద్ద రోడ్లు ఊడ్చి నిరసన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంతో పాటు ప్రస్తుత ప్రభుత్వం కూడా తమను నిర్లక్ష్యం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో తాము చేసిన నిర్మాణ పనులకు సంబంధించిన బకాయిలను ఇప్పటి వరకూ చెల్లించలేదని వాపోయారు. అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వమైనా తమ గోడు పట్టించుకుంటుందేమోనని ఆశపడ్డామని, అయితే తమ ఆశలన్నీ నిరాశలయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం కూడా రోడ్ల మీద గుంతలు పూడ్చి కాలక్షేపం చేస్తోందే గానీ తమకు రావాల్సిన బకాయిల గురించి ఏమాత్రం పట్టించుకోలేదని బిల్డర్స్ అసోసియేషన్, సబ్‌కాకు చెందిన కాంట్రాక్టర్లు విమర్శించారు. ఇరిగేషన్, పంచాయితీరాజ్, మున్సిపాల్టీ, రోడ్లు, భవనాలు, నాబార్డ్ తదితర శాఖలు, విభాగాల్లో తాము చేసిన నిర్మాణ పనులకు సంబంధించి కోట్లల్లో బకాయిలు పెండింగ్‌లో ఉండిపోయాయని బిల్డర్స్ అసోసియేషన్ నాయకులు కె.శ్రీనివాస రెడ్డి, సాగి శివాజీ, సబ్‌కా నేత ఎ.చిన్నంనాయుడు పాత్రికేయులతో మాట్లాడుతూ వాపోయారు. కేవలం బ్యాంకుల నుంచే కాకుండా ప్రైవేట్ ఫైనాన్షియర్ల నుంచి కూడా అప్పులు తీసుకుని నిర్మాణ పనులు పూర్తి చేశామని తెలిపారు. కానీ యేళ్ల తరబడి తమ బకాయిలు పెండింగ్‌లో ఉండిపోవడంతో ఆయా బ్యాంకుల నుంచి, ఫైనాన్షియర్ల నుంచి ఒత్తిళ్లు ఎదుర్కొంటున్నామని, తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నామని పేర్కొన్నారు. కనీసం ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం తమ ఇబ్బందులు, సమస్యలపై స్పందించి పెండింగ్‌లో ఉన్న బకాయిలు చెల్లించాలని కోరారు.

రైల్వే జీఎం జైన్‌చే మ్యాన్ ఆఫ్ ది మంత్ అవార్డును అందుకుంటున్న సిబ్బంది

ప్రయాణికుల భద్రతే ప్రధానం

మ్యాన్ ఆఫ్ ది మంత్ అవార

జాతీయ టేబుల్ టెన్నిస్‌లో పతకాలు సాధించిన ఉద్యోగినులు సహదేవ సత్యవతి,మద్దా బేబి సరోజినిని అభినందిస్తున్న సిఎస్

జాతీయ టేబుల్ టెన్నిస్‌లో పతకాలు సాధించిన ఉద్యోగినులకు సిఎస్ అభినందనలు

విజయవాడ,మార్చి24,ప్రభాతవార్తప్రతినిధి: ఢిల్లీలో ఇటీవల జరిగిన ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్లో ఆంధ్రప్రదేశ్ నుండి పాల్గొన్నరాష్ట్ర సచివాలయ ఉద్యోగులు కాంస్య పథకాలు సాధించడం పట్ల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ అభినందనలు తెలిపారు. ఈమేరకు కాంస్య పథకాలు సాధించిన మైనార్టీ సంక్షేమ శాఖలో సహాయ కార్యదర్శిగా పనిచేస్తున్న మద్దా బేబి సరోజిని,జిఏడిలో సెక్షన్ అధికారిగా పనిచేస్తున్న సహదేవ సత్యవతిలు సోమవారం రాష్ట్ర సచివాలయంలో వారు సాధించిన కాంస్య పతకాలు, ప్రశంసా పత్రాలను సిఎస్ కు చూపించారు. ఈసందర్భంగా సిఎస్ విజయానంద్ ఇద్దరు క్రీడా కారులను ప్రత్యేకంగా అభినందిస్తూ రానున్న రోజుల్లో మరిన్ని పతకాలు సాధించాలని ఆకాంక్షించి వారికి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

వైద్యం, న్యాయవృత్తులు విశ్వాసంపై నిలబడ్డాయి

సుప్రీంకోర్టు విశ్రాంత చీఫ్ జస్టిస్ ఎన్.వి. రమణ

పిఇఎస్ వైద్య కళాశాలలో ఘనంగా 17వ స్నాతకోత్సవం!

కుప్పం, మార్చి 24 ప్రభాతవార్త వైద్యం, న్యాయ వృత్తులు విశ్వాసంపై నిలబడినవని సుప్రీంకోర్టు విశ్రాంత చీఫ్ జస్టిస్ ఎన్.వి. రమణ పేర్కొన్నారు. సోమవారం కుప్పం పిఇఎస్ వైద్య కళాశాలలో జరిగిన 17వ స్నాతకోత్సవం కార్యక్రమంకు జస్టిస్ ఎన్.వి. రమణ గౌరవ అతిథిగా హాజరై ప్రసంగించారు. వైద్య వృత్తి సేవాధర్మంతో కూడుకుందన్నారు. మనుషుల జీవన గమ్యాలను మార్చగల శక్తి వైద్య వృత్తిలో ఉందని ఆయన పేర్కొన్నారు. న్యాయ, వైద్య వృత్తుల మధ్య ఉన్న సమాంతర గుణాల గురించి వివరించారు. యువ వైద్యులు ప్రజాస్వామ్య ఆరోగ్య విధానాల రూపకల్పనలో భాగస్వాములు కావాలని ఆయన సూచించారు. పిఇఎస్ మెడికల్ డైరెక్టర్ డా॥ సురేష్ కృష్ణమూర్తి మాట్లాడుతూ పిఇఎస్ వైద్య కళాశాల స్థాపనార్థక లక్ష్యాలను వివరించారు. పిఇఎస్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తున్న నేపథ్యంలో వారి ప్రతిభను ప్రశంసించారు. మాజీ మెడికల్ సూపరింటిండెంట్ డా॥ ఎల్. కృష్ణ మాట్లాడుతూ పిఇఎస్ వైద్యకళాశాల అభివృద్ధి, విద్యార్థుల కృషిని కొనియాడారు. ఇన్‌చార్జ్ డీన్, ప్రిన్సిపాల్ డా॥ సుబ్బారావు ర్యాలీ స్వాగతోపన్యాసం చేశారు. ఉత్తమ విద్యార్థిగా ఎంపికైన డా॥ విజయ్‌కుమార్‌ను స్వర్ణపతకంతో ఈసందర్భంగా సత్కరించారు. ఎంబిబిఎస్ పూర్తి చేసిన 145మంది, పిజి కోర్సు పూర్తి చేసిన 84మంది వైద్య విద్యార్థులకు డిగ్రీ పట్టాలు ప్రదానం చేశారు. కార్యక్రమంలో మెడికల్ సూపరింటిండెంట్ డా॥ సుబ్రమణ్య, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కుప్పం పిఇఎస్ వైద్యకళాశాల స్నాతకోత్సవంలో జ్యోతిప్రజ్వలన చేస్తున్న విశ్రాంత సిజెఐ ఎన్.వి. రమణ

ఆదాయంపైనే అందరి దృష్టి

తిరుమల,మార్చి 24ప్రభాతవార్తప్రతినిధి: హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి,టిటిడి అధికారులు ఆదాయం పెంచుకునే దిశగా అడుగులేశారు. పలు రకాలుగా చేస్తున్న ఖర్చులు తగ్గించుకునే విషయంలో కూటమి ఆధ్వర్యంలోని టిటిడి పాలకమండలి తొలి బడ్జెట్‌లోనే మంచి ఆలోచనతో నిర్ణయాలు తీసుకున్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి టిటిడి వార్షిక బడ్జెట్‌ను 5,258.68కోట్ల రూపాయల అంచనాతో రూపొందించి ఆమోదించారు. గత ఏడాది వార్షిక బడ్జెట్ కంటే ఈ ఏడాది 78.83కోట్ల రూపాయలు ఆదాయం అదనంగా సమకూర్చుకునే దిశగా తయారుచేశారు. ఇందులో వడ్డీకాసుల వేంకటేశ్వరస్వామి దర్శనానికి ప్రపంచం నలుమూలల నుండి విచ్చేస్తున్న భక్తులు తమ మొక్కుబడుల్లో భాగంగా హుండీ కి సమర్పించుకునే కానుకల ద్వారా 1,729 కోట్ల రూపాయలు ఆదాయం వస్తుందని అంచనా వేశారు. గత బడ్జెట్‌కంటే ఈ బడ్జెట్‌లో 58కోట్ల రూపాయలు అదనంగా హుండీ ఆదాయం రావచ్చని భావించారు. గత ఏడాది బడ్జెట్‌లో హుండీ కానుకల ద్వారా 1,611కోట్ల రూపాయలు అంచనా వేయగా దానికంటే అదనంగా 60కోట్ల రూపాయలు ఆదాయంతో 1,671కోట్ల రూపాయలు సమకూరింది. వెంకన్నకు సంబంధించిన బంగారు ఆభరణాలు, నగదు వివిధ బ్యాంకుల్లో చేసిన డిపాజిట్‌ల పై వడ్డీరూపంలో 1,310 కోట్లు రూపాయలు ఆదాయం లభిస్తుంది. గత ఏడాది బడ్జెట్‌కంటే (రూ.1,253కోట్లు)67కోట్లు రూపాయలు అదనంగా వడ్డీరూపంలో ఆదాయం చేకూరుతుంది. తిరుమలేశుని లడ్డూలు, వడలు, ఇతరత్రా ప్రసాదాల విక్రయాలు ద్వారా 600కోట్లు రూపాయలు ఆదాయం చేకూరుతుంది. గత ఏడాది బడ్జెట్‌కంటే ఈ ఏడాది 50కోట్లు రూపాయలు అదనంగానే అంచనా వేశారు. వివిపి బ్రేక్ దర్శనాలు, ఎస్ఇడి దర్శనాలు(రూ.300)టిక్కెట్ల ద్వారా 310కోట్లు రూపాయలు ఆదాయం వస్తుందని పద్దు రూపొందించారు. గత ఏడాదికంటే 5కోట్ల రూపాయలు అదనంగానే చేకూరనుంది. టిటిడి ట్రస్టులద్వారా ఈ ఏడాది బడ్జెట్‌లో 90కోట్లు రూపాయలు ఆదాయం రావచ్చని అంచనా. గత ఏడాది కంటే 5కోట్లు అదనంగా సమకూరుతుందని భావించారు. ఉద్యోగుల రుణాలు, అడ్వాన్స్‌లు చెల్లింపులు, ఇఎండి, సెక్యూరిటీ డిపాజిట్‌లకు ఈ బడ్జెట్‌లో 76.38కోట్ల రూపాయలు అంచనా వేశారు. గత ఏడాదికంటే ఈ బడ్జెట్‌లో కేటాయింపులు 47కోట్ల రూపాయలు తగ్గించారు. ఇవేగాక గదులు, కల్యాణమండపాల అద్దెల రూపంలో 157 కోట్లు రూపాయలు, తలనీలాల విక్రయాల ద్వారా 176.50కోట్లు ఆదాయం గడించవచ్చని అంచనాతో రూపొందించారు. సోమవారం తిరుమల అన్నమయ్యభవనంలో టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు అధ్యక్షతన జరిగిన పాలకమండలి సమావేశంలో టిటిడి అధికారులు రూపొందించిన 2025-26 వార్షిక బడ్జెట్ 5,258.68కోట్ల రూపాయల పద్దును బోర్డు సభ్యులు ఆమోదించారు. 2025-26 బడ్జెట్ తయారీ సమయానికి టిటిడి ఖాతాల్లో బ్యాంకుల్లో నిల్వ 488.90కోట్ల రూపాయలు ఉంది. గత ఏడాది బడ్జెట్‌లో 543.07కోట్ల రూపాయలు బ్యాంకుల్లో నిల్వఉన్నట్లు చూపారు. 2024-25 వార్షిక బడ్జెట్‌ను 5,141.74కోట్లు రూపాయలతో అంచనావేసి గత పాలకమండలి ఆమోదించగా అదనంగా 38.11కోట్లు ఆదాయం లభించింది. దీంతో గత ఏడాది బడ్జెట్‌ప్రతిపాదనలు సవరించడంతో 5,179.85కోట్లు చేకూరింది. 2023-24 సంవత్సరానికి వార్షిక బడ్జెట్ 4,411కోట్ల రూపాయలుగా అంచనా వేసిన అధికారులు రెట్టింపుస్థాయిలో 5,122.80కోట్లు రూపాయలు ఆదాయం గడించింది.

ఖర్చుల తగ్గింపునకు మార్గాలు రూ.5,258.68కోట్లతో పద్దు - గత ఏడాదికంటే రూ.78.83కోట్లు అదనం 2025-26 టిటిడి వార్షిక బడ్జెట్ ఆమోదం

భాషను బలవంతంగా రుద్దడాన్ని వ్యతిరేకిస్తా: డి.సిఎంపవన్ కల్యాణ్

విజయవాడ మార్చి 24 ప్రభాతవార్త ప్రతినిధి: త్రిభాషా విధానంలో హిందీని మాత్రమే నేర్చుకోవాలని ఎవరూ చెప్పలేదని భాషను బలవంతంగా రుద్దడాన్ని తానూ వ్యతిరకేస్తానని ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి జనసేన అధినేత పవన్‌కల్యాణ్ అన్నారు. ఓ ప్రసార మాధ్యమానికి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన త్రిభాషా విధానం, లోక్‌సభ నియోజకవార్గల పునర్విభజన సమకాలీన రాజకీయాలపై తన అభిప్రాయాలను వెల్లడించారు. భాషా విధానం గురించి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో 20 తమిళ, 107 ఒరియా, 57 కన్నడ, 5 సంస్కృతం, 400 ఉర్దూ, 37 వేలకుపైగా తెలుగు మాధ్యమ పాఠశాలలు ఉన్నాయని తెలిపారు. వీటి ఉద్దేశం మాతృభాషలో బేసిక్ ఫౌండేషన్ సులభంగా అర్థం చేసుకోవడమేనని పేర్కొన్నారు. హిందీ వల్ల తమిళానికి ముప్పు ఉందనే భావన తమిళనాడులో ఉందనే ప్రశ్నకు స్పందిస్తూ ఏ భాషనూ బలవంతంగా రుద్ద కూడదని, అలా జరిగితే తానే వ్యతిరేకిస్తానని తెలిపారు. తమిళం నేర్చుకోవాలని ఎవరూ తనను ఒత్తిడి చేయలేదని తానే నేర్చుకున్నానని వివరించారు. త్రిభాషా విధానంలో హిందీనే నేర్చుకోవాలని ఎవరూ చెప్పలేదని, అందులో ఐచ్ఛికాలు ఉన్నాయన్నారు. తాను త్రిభాషా విధానంలో

రూపొందినవాడినేనని, ఆంగ్లం, తెలుగు , హిందీ తెలుసన్నారు. ఇది తనకు లబ్ధి చేకూర్చిందన్నారు. హిందీని నేర్చుకుని తెలుగుకు తాను దూరంకాలేదని, ఇంకా దగ్గరయ్యానని తెలిపారు. ఎక్కడో ఉన్న బ్రిటిషువారి ఆంగ్లాన్ని నేర్చుకోవడానికి లేని భయం హిందీని నేర్చుకునేందుకు ఎందుకని ప్రశ్నించారు. ఉత్తరాది రాష్ట్రాల్లోని పలు భాషలు హిందీతో కనుమరుగయ్యాయనే వాదనను ఆయన కొట్టిపారేశారు. పలువురు డీఎంకే నేతలు హిందీ మాట్లాడుతున్నారని తెలిపారు. తమిళనాడు ఆంధ్రా నేతలు పలువురు హిందీ మాట్లాడుతున్నా బహిరంగంగా హిందీని వ్యతిరేకిస్తున్నారని గుర్తు చేశారు. త్రిభాషా విధానాన్ని రుద్దడంగా చూడడంలేదని పలు భాషలు నేర్చుకునేందుకు అవకాశంగా భావిస్తున్నామని తెలిపారు. త్రిభాషా విధానం ఆంధ్రప్రదేశ్ కర్ణాటకలో సహజమన్నారు.

అమరావతిలో ఉద్యోగుల భవన సముదాయాల పనులకు టెండర్లు

విజయవాడ మార్చి 24 ప్రభాతవార్త ప్రతినిధి: రాజధాని అమరావతిలో ఉద్యోగుల కోసం నిర్మించిన భవన సముదాయాల తుది పనులకు సీఆర్డీఏ ఆదివారం టెండర్లు ఆహ్వానించింది. ఆన్‌లైన్ విధానంలో ఈ నెల 24 నుంచి ఏప్రిల్ 15వరకు టెండర్లు దాఖలు చేయవచ్చు. చివరి రోజునే టెండర్లను అధికారులు తెరవనున్నారు. సుమారు రూ.2022 కోట్ల అంచనా వ్యయంతో మొత్తం నాలుగు టెండర్లు ఆహ్వానించారు. ఈ పనుల కోసం గత జనవరిలో టెండర్లు పిలవగా గుత్తేదారులు ఎవరూ ముందుకు రాలేదు. ఎస్+12 విధానంలో బహుళ అంతస్తుల అపార్ట్‌మెంట్‌లుగా ప్రభుత్వ ఉద్యోగుల కోసం 2014-19 మధ్య అప్పటి తెదేపా ప్రభుత్వం వీటి నిర్మాణాన్ని మొదలుపెట్టింది. గెజిటెడ్ అధికారుల టైప్-1, 2, నాలుగో తరగతి, నాన్ గెజిటెడ్, గ్రూప్-డి ఉద్యోగుల కోసం నిర్మించిన భవన సముదాయాల్లో మిగిలి ఉన్న బిల్డింగ్ ఎలివేషన్, ప్లంబింగ్, శానిటరీ, విద్యుత్తు, అంతర్గత రోడ్లు, రంగులు, తాగునీరు, ఎస్‌టీపీలు, డ్రైనేజీలు, లిఫ్టులు , డీజిల్ జనరేటర్లు, పచ్చదనం పెంపొందించడం, భద్రతా పరికరాల అమరిక తదితర పనులకు ప్రపంచ బ్యాంకు, ఏడీబీ బ్యాంకు నిధులతో చేపట్టనున్నారు.

వినియోగదారుల హక్కులకు రక్షణ

- విజయవాడలో కొత్త అదనపు వినియోగదారుల ఫోరం బెంచ్ ప్రారంభం : మంత్రి నాదెండ్ల మనోహర్

విజయవాడ, మార్చి 24,ప్రభాత వార్తప్రతినిధి: వినియోగదారుల హక్కులకు రక్షణ, భరోసా కల్పించేందుకు కృషి చేస్తామని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగ దారుల వ్యవహారాల శాఖ ల మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. విజయవాడ సిటీ సివిల్ కోర్టు సెంటర్ లో వినియోగదారుల కమిషన్ రెండో అదనపు బెంచ్ ను సోమవారం బెజవాడ బార్ అసోసియేషన్ భవనం రెండో అంతస్తులో మంత్రి నాదెండ్ల మనోహర్, పౌరసరఫరాల శాఖ కమిషనర్ సౌరవ్ గౌర్, ఫోరం ఛైర్మన్, బెజవాడ బార్ అసోషియేషన్ సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నాణ్యతలేని సరుకులు, కాలం చెల్లిన వస్తువులు అమ్ముతూ వినియోగదారులను మోసం చేసే వారిపై చట్టపరంగా తగిన చర్యలు తీసుకుంటామన్నారు. విజయవాడలో వినియోగదారుల హక్కులకు వేదికగా ఈ అదనపు బెంచ్ పనిచేస్తుందన్నారు. అంతేకాకుండా వినియోగదారులకు తగిన సమాచారం అందించడంతోపాటు రాష్ట్రవ్యాప్తంగా వినియోగదారుల హక్కులపై అవగాహన కల్పిస్తామన్నారు. దేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వినియోగదారుల ఫోరం కేసుల పరిష్కారం మరియు వినియోగదారులకు పరిహారం అందించడంలో చాలా ముందుందన్నారు. రాష్ట్రంలో 1,33,736 కేసులు వినియోగదారుల ఫోరంలో నమోదు చేస్తే చాలా వరకు వాటిని పరష్కరించడం జరిగిందన్నారు. వినియోగదారుల జిల్లా ఫోరం లో రూ. 50 లక్షల విలువ వరకు, రాష్ట్ర ఫోరంలో రూ. 2 కోట్ల విలువ వరకు కేసులు నమోదు చేయవచ్చన్నారు. వినియోగదారుడే రాజు అని, ప్రజలు ఎవర్ని చూసి భయపడాల్సిన అవసరం లేదన్నారు. కొత్త ఆలోచనలతో ముందుకు వెళ్లాలన్నారు. దేశంలో మొదటిసారి రాష్ట్రంలో డిజిటల్ క్యాంపెయిన్ ను స్కూల్స్, కాలేజీల్లో ప్రచారం చేస్తామన్నారు. వినియోగ దారుల హక్కులపై విస్తృతంగా అవగాహన కల్పిస్తామన్నారు. మచిలీపట్నం వెళ్లాలంటే వినియోగ దారులకు గతంలో చాలా ఇబ్బందిగా ఉండేదన్నారు. ఇప్పుడు విజయవాడ లో వినియోగదారుల హక్కుల కోసం అదనపు బెంచ్ ను ప్రారంభించడం చాలా సంతోషం గా ఉందన్నారు. కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ వినియోగదారుల హక్కులను కాపాడటంలో ముందుం టుందన్నారు .కార్యక్రమం లో పౌరసరఫరాల శాఖ కమిషనర్ సౌరవ్ గౌర్, విజయవాడ వినియోగదారుల అదనపు బెంచ్ ఫోరం ఛైర్మన్ సీహెచ్. కిషోర్, సభ్యులు కే.శశికళ, బెజవాడ బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ అరిగల శివ రామ ప్రసాద్, అధ్యక్షులు కె. చంద్రమోళి, ఏపీ బార్ కౌన్సిల్ సభ్యుల సీహెచ్. అజయ్ కుమార్, బెజవాడ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు సోము కృష్ణ మూర్తి, తదితరలు పాల్గొన్నారు.

డేటా అనుసంధాన ప్రక్రియ వేగవంతం చేయండి

- ప్రజలకు మరింత చేరువగా వాట్సాప్ గవర్నెన్స్ తీసుకెళ్లాలి
- ఆర్టీజీఎస్‌పై సమీక్షలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్

విజయవాడ,మార్చి 23, ప్రభాతవార్తప్రతినిధి: ఆర్టీజీఎస్‌లో చేపడుతున్న డేటా అనుసంధాన ప్రక్రియ మరింత వేగవంతం చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ ఆదేశించారు. ఆర్టీజీఎస్ కార్యకలాపాలైన సోమవారం ఆర్టీజీఎస్‌లో ఆయన సమీక్ష నిర్వహించారు. డేటా అనుసంధానంతో ఏర్పాటు చేస్తున్న డేటా లేక్ పనుల ప్రగతి గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డేటా అనుసంధాన ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఇంకా డేటా అందివ్వని శాఖల ఉన్నతాధికారులతో మాట్లాడి వారి నుంచి కూడా సాధ్యమైనంత త్వరగా డేటా తెప్పించి డేటా లేక్ పనులు వేగవంతం చేయాలన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయాలకనుగుణంగా ప్రజలకు మెరుగైన సేవలందించేలా డేటా లేక్ ఏర్పాటు పనులు చేపట్టాలని సూచించారు. వాట్సాప్ గవర్నెన్స్ అమలు ప్రగతిపైన కూడా సీఎస్ సమీక్షించారు. వాట్సాప్ ద్వారా 200కుపైగా సేవలందించడం శుభపరిణామన్నారు. ప్రజలకు మరింత చేరువగా వాట్సాప్ గవర్నెన్స్‌ను తీసుకెళ్లాలని, ప్రజలు సులభంగా ప్రభుత్వం నుంచి అన్ని సేవలను వాట్సాప్ ద్వారా పొందేలా చర్యలు తీసుకోవాలన్నారు. వాట్సాప్ గవర్నెన్స్ వినియోగించుకునేవారి సంఖ్య ఇంకా పెరగాలని, పౌరులందరూ ఈ సేవలు ఉపయోగించుకునేలా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.

ప్రభుత్వ ఉద్యోగులకు తీపి కబురు - జిఎల్ఐ,జిపిఎఫ్ బకాయిలు రూ. 6 వేల 200 కోట్లు

విజయవాడ,మార్చి24,ప్రభాతవార్తప్రతినిధి: ఏపీ కూటమి ప్రభుత్వం ఉద్యోగులకు తీపి కబురు అందించింది. ఉద్యోగుల బకాయిలను వారి ఖాతాల్లో జమ చేస్తోంది. ఎంప్లాయిస్ జీఎల్ఐ,జీపీఎఫ్ బకాయిలను ప్రభుత్వం విడుదల చేసింది. సోమవారం ఉదయం 11.30 గంటల నుంచి ఉద్యోగుల ఖాతాల్లో బకాయిలు పడుతున్నాయి. మొత్తం రూ. 6 వేల 200 కోట్లు విడుదల చేయాలని సీఎం చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు నిధులు విడుదల అవుతున్నాయి. నేరుగా ఉద్యోగుల ఖాతాల్లో నిధులు జమ అవుతున్నాయి మంగళవారం లేదా బుధవారం సాయంత్రానికి పూర్తి స్థాయిలో నిధులు విడుదల అవుతాయని ఆర్థిక శాఖ అధికారులు చెబుతున్నారు. బకాయిలు జమ అవుతున్నాయని ఏపీ ఎన్జీవో అసోసియేషన్ నేతలు ఈ మేరకు ధృవీకరించారు. అధికారులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో ఉద్యోగుల ఖాతాల్లో నిధులు జమ అవుతున్నాయి.ప్రభుత్వం భారీ శుభవార్త చెప్పింది. ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిల విడుదలకు సీఎం నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రహదారులు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన
సుమారు రూ.31.50 లక్షల విలువ గల పనికి నిట్ నెం.170 నుండి 171/ఇ.ఇ/ఆర్ & బి/నరసరావుపేట/2024-25, తేది: 18.03.2025 ద్వారా టెండర్లు ఆహ్వానించబడుచున్నవి. పూర్తి వివరాలను ఇ-మార్కెట్ ప్లేస్ www.apeprocurement.gov.in 25.03.2025 మ.3.00 గంటల నుండి 08.04.2025, మ.3.00 గం.ల వరకు డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును.
సం/- కార్యనిర్వాహక ఇంజనీరు, (ర.భ) డివిజన్, నరసరావుపేట
DIPR.No.15636/CL/Advt/1/1/2022-23, తేది: 24.03.2025

కెనరా బ్యాంక్ Canara Bank
గుంటూరు మెయిన్ బ్రాంచ్
హిందూ హైస్కూల్ క్యాంపస్ మెయిన్‌రోడ్, గుంటూరు-522003, ☎ 0863-2221751
బుణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద
REDEMPTION NOTICE
టు:
(1) మెస్సర్స్. మిట్టపల్లి అగ్రో ఎంటర్‌ప్రైజెస్, ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టనర్లు: 1. శ్రీ. మిట్టపల్లి రమేష్ బాబు, 2. మిట్టపల్లి లక్ష్మి సుమిత, డోర్ నెం. 4-19-94/1, వికాస్ నగర్, 6వ లేను, గుంటూరు-522007, ఆంధ్రప్రదేశ్ (బుణగ్రహీత).
(2) శ్రీ. మిట్టపల్లి రమేష్ బాబు (హామీదారు), తండ్రి: పాండురంగా రావు, డోర్ నెం. 4-19-94/1, వికాస్ నగర్, 6వ లైను, గుంటూరు-522007, ఆంధ్రప్రదేశ్.
(3) మిట్టపల్లి లక్ష్మి సుమిత (హామీదారు), తండ్రి: శ్రీ మిట్టపల్లి రమేష్ బాబు, డోర్ నెం. 4-19-94/1, వికాస్ నగర్, 6వ లైను, గుంటూరు-522007, ఆంధ్రప్రదేశ్.
డియర్ సర్/మేడమ్,
విషయం: సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని 8(6) నిబంధలనలతో చదవబడు నర్సేసి చట్టం, 2002 సెక్షన్ 13(8) క్రింద తిరిగి పొందు హక్కు ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతూ 30 రోజుల ప్రకటన.
తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల గౌరవనీయ హైకోర్టు, హైదరాబాద్ న్యాయవ్యవస్థ నిర్దేశించిన ప్రతిపాదనకు అనుగుణంగా అమ్మకపు నోటీసు ప్రచురణ తేదికి ముందుగా, సెక్యూర్డ్ ఆస్తుల ను విడిపించుకోవడానికి తనఖాదారునికి 30 రోజుల ప్రత్యేక నోటీసు జారీచేయబడుచున్నది.
లోను అకౌంట్ మెస్సర్స్. మిట్టపల్లి అగ్రో ఎంటర్‌ప్రైజెస్ వారిని బకాయి రూ. 15,72,18,465/- (అక్షరాల పదిహేను కోట్ల డబ్బై రెండు లక్షల పద్దెనిమిది వేల నాలుగు వందల అరవై ఐదు రూపాయలు మాత్రమే) మరియు వడ్డీతో కలిపి మొత్తం చెల్లించవలసినదిగా కోరుతూ కెనరా బ్యాంక్, గుంటూరు మెయిన్ బ్రాంచ్ అధీకృత అధికారి తేది 19.12.2024న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.
పైన తెలిపిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో మీరు విఫలమైనందున కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి తేది. 04.03.2025న మీ సెక్యూర్డ్ ఆస్తులను లాంఛనాత్మక/భౌతిక స్వాధీనం తీసుకున్నారు మరియు చట్ట ప్రకారం సదరు స్వాధీనత నోటీసును సాక్షి (తెలుగు) & ది హిందూ (ఇంగ్లీష్) వార్తాపత్రికలలో తేది.06.03.2025 న ప్రచురించడమైనది.
ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా మీరు తేది. 19.12.2024 నాటి డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి రూ. 15,72,18,465/- (అక్షరాల పదిహేను కోట్ల డబ్బై రెండు లక్షల పద్దెనిమిది వేల నాలుగు వందల అరవై ఐదు రూపాయలు మాత్రమే) + వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు కలిపి మొత్తంను చెల్లించి బ్యాంకు వారు స్వాధీనం చేసుకున్న మీ ఆస్తులను విడిపించుకొనుటకు ఆఖరి మరియు చివరి అవకాశం ఇవ్వబడినది. ఒకవేళ మీరు చెల్లించుటలో విఫలమైనట్లయితే, దిగువ వివరించిన ఏదేని విధానాల ద్వారా అమ్మకం జరుపుటకు దినపత్రికలో అమ్మకం ప్రకటన ప్రచురితమవుతుంది. (ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తుల ను కొనుగోలు చేయువారినుండి లేదా సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు ఆసక్తి గల వారినుండి కొటేషన్లు ఆహ్వానించుట లేదా (బి) ప్రజలనుండి టెండరు ఆహ్వానించుట లేదా సి) ఇ-వేలం పద్ధతిలో బహిరంగ వేలంను నిర్వహించుట లేదా (డి) ప్రైవేట్ డ్రీది. దిన పత్రికలలో అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా నర్సేసి చట్టం యొక్క సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనే హక్కు కలిగి ఉంటారు, ఒకవేళ విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం ఆస్తిని విడిపించుకొనే హక్కును కోల్పోవుదురు.
చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా లేకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.
తేది: 13.03.2025, ప్రదేశం: గుంటూరు సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

కెనరా బ్యాంక్ Canara Bank
గుంటూరు మెయిన్ బ్రాంచ్
హిందూ హైస్కూల్ క్యాంపస్ మెయిన్‌రోడ్, గుంటూరు-522003, ☎ 0863-2221751
బుణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద
REDEMPTION NOTICE
టు:
(1) M/s JLDM టెక్స్‌టైల్స్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్, 6-7-39, జిఎస్ఎమ్ కాంప్లెక్స్, ఎన్‌బిహెచ్ ప్రక్కన, 7/1, అరండల్‌పేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522002. (2) శ్రీ జంపని కృష్ణబాబు, తండ్రి: తాతయ్య, ఫ్లాట్ నెం. 105, బృందాన్ రెసిడెన్సీ, 8వ లైన్, చంద్రమౌళీ నగర్, గుంటూరు-522007. (3) శ్రీమతి జంపని జయలక్ష్మి, భర్త: జంపని కృష్ణ బాబు, ఫ్లాట్ నెం. 105, బృందాన్ రెసిడెన్సీ, 8వ లైన్, చంద్రమౌళీ నగర్, గుంటూరు-522007. (4) శ్రీ జంపని అనూష, ఫ్లాట్ నెం. 105, బృందాన్ రెసిడెన్సీ, 8వ లైన్, చంద్రమౌళీ నగర్, గుంటూరు-522007, (5) శ్రీ జంపని అఖిల, ఫ్లాట్ నెం. 105, బృందాన్ రెసిడెన్సీ, 8వ లైన్, చంద్రమౌళీ నగర్, గుంటూరు-522007
డియర్ సర్/మేడమ్,
విషయం: సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని 8(6) నిబంధలనలతో చదవబడు నర్సేసి చట్టం, 2002 సెక్షన్ 13(8) క్రింద తిరిగి పొందు హక్కు ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతూ 30 రోజుల ప్రకటన.
తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల గౌరవనీయ హైకోర్టు, హైదరాబాద్ న్యాయవ్యవస్థ నిర్దేశించిన ప్రతిపాదనకు అనుగుణంగా అమ్మకపు నోటీసు ప్రచురణ తేదికి ముందుగా, సెక్యూర్డ్ ఆస్తుల ను విడిపించుకోవడానికి తనఖాదారునికి 30 రోజుల ప్రత్యేక నోటీసు జారీచేయబడుచున్నది.
లోను అకౌంట్ M/s JLDM టెక్స్‌టైల్స్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ వారిని బకాయి రూ.25,93,36,195.36 (అక్షరాల ఇరవై ఐదు కోట్ల తొంభై మూడు లక్షల ముప్పై ఆరు వేల నూట తొంభై ఐదు రూపాయలు మరియు ముప్పై ఆరు పైసలు) మరియు వడ్డీతో కలిపి మొత్తం చెల్లించవలసినదిగా కోరుతూ కెనరా బ్యాంక్, గుంటూరు మెయిన్ బ్రాంచ్ అధీకృత అధికారి తేది 01.02.2018న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.
పైన తెలిపిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో మీరు విఫలమైనందున కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి తేది. 05.05.2018 న మీ సెక్యూర్డ్ ఆస్తులను లాంఛనాత్మక/భౌతిక స్వాధీనం తీసుకున్నారు మరియు చట్ట ప్రకారం సదరు స్వాధీనత నోటీసును ఈనాడు (తెలుగు) & ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ (ఇంగ్లీష్) వార్తాపత్రికలలో తేది.11.05.2018 న ప్రచురించడమైనది.
ఈ నోటీసు తేది నుండి 30

వార్త

అనేక విత్తనాలను విత్తడం ద్వారా నేల ఏ విధంగా సారవంతమవుతుందో, అలాగే రకరకాల విషయాలను పరిశీలించడం ద్వారా మనసు వికసిస్తుంది.

-జెఫర్‌సన్

ఏదీ దారి?

విత్తు ముందా? చెట్టు ముందా? అనే సంకట స్థితి ఎదురైతే ఎంతటి మేధావులకైనా ఏది ముందో చెప్పలేక జుట్టు పీక్కునే పరిస్థితి ఎదురౌతుంది. ఇప్పుడదే జరిగింది తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ అధ్వర్యంలో చెన్నైలో జరిగిన అఖిల పక్ష సమావేశంలో. కోవిడ్ సమయంలో వాయిదా పడిన డీలిమిటేషన్ ప్రక్రియ మళ్ళీ తెరపైకి వచ్చేసరికి, దానికి సంబంధించిన అనుకూల అంశాలపై దక్షిణాది రాష్ట్రాల మధ్య తర్జనభర్జన జరుగుతోంది. దక్షిణాదిన దాదాపుగా నాలుగు రాష్ట్రాలు కేరళ, కర్ణాటక ,తమిళనాడు, తెలంగాణలలో బీజేపీయేతర ప్రభుత్వాలు పాలన చేస్తున్నాయి. డీలిమిటేషన్ విషయంలో కేంద్రప్రభుత్వం నోటిఫికేషన్ జారీచేయనప్పటికీ దక్షిణాది రాష్ట్రాలు ఆందోళనకు గురయ్యాయి. బాగా కంగారు పడుతున్నాయి.ఒకపక్కఅఖండ భారత్ దేశం నిర్మితమవ్వాలని ఎంతోమంది దేశ భక్తులు ఆకాంక్షిస్తున్న సమయంలో ప్రస్తుతం ఉనికిలో ఉన్న భారతదేశంలో ఉత్తరాది, దక్షిణాది భావనలు తలెత్తే పరిస్థితి ఎదురవుతోంది. ఎవరి ఆలోచనలు ఎలాఉన్నా ఏలిన వారి నుంచి స్పష్టత కొరవడడంతో దక్షిణాది భావనలకు బీజం ఏర్పడుతోంది. ఇది దేశ శ్రేయస్సుకు మంచిది కూడా కాదు. రానురాను ఈ అంశం కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వానికి తలనొప్పిగా పరిణమించే అవకాశం ఉంది. సాధారణంగా డీలిమిటేషన్ ప్రక్రియ పూర్తయితే దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలో లోక్‌సభ అసెంబ్లీ స్థానాలు సీట్లు పెరుగుతాయి. ఇలా స్థానాలు పెరగడాన్ని అన్నిరాజకీయ పార్టీలు స్వాగతిస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో చెన్నై సమావేశంలో విచిత్రంగా కొన్నేళ్ల పాటు డీలిమిటేషన్ ప్రక్రియను పక్కనపెట్టాలనే ధోరణి వ్యక్తమయింది. ఆ మేరకు అఖిల పక్షసమావేశం తీర్మానించింది కూడా. పునర్విభజనలో మేలుపొందాలనుకున్నపార్టీలు, రాజకీయ వేత్తలు ఎందరో ఎదురుచూస్తున్నారు. అయినా కనీసం పాతికేళ్లపాటు పార్లమెంటుసీట్లు పెరగకపోయినా పర్వాలేదన్న రాజీకొచ్చినట్లు అర్థం చేసుకోవాలి.ఇంత కఠినమైన ప్రతిపాదన వెనుక కారణాలు విశ్లేషిస్తే త్రిభాషా అమలు విధానానికి తమిళనాడు విద్యాభివృద్ధి నిధులకూ కేంద్రం లింక్ పెట్టకపోతే, తాజా సమస్య తలెత్తేదే కాదు. గతంలోనూ నియోజకవర్గాల పునర్విభజన సమస్య తలెత్తినప్పుడు ఆనాటి ప్రధాని వాజపేయి చాకచక్యంగా వ్యవహరించారని, ఇప్పుడు ప్రభుత్వం ఆవిధంగా చేస్తే తమకు అభ్యం తరం లేదన్న ఆలోచనను కూడా సభ ముందు పెట్టారు. తీర్మానంలో మాత్రం డీలిమిటేషన్ వాయిదా వైపే మొగ్గు చూపారు.1977 జనాభా లెక్కల ప్రకారం జరిగిన పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజ నలో మరో 25ఏళ్ల పాటు కొనసాగించాలని జేఏసీ కేంద్రానికి విజ్ఞప్తిచేసింది. ఎటువంటి డీలిమిటేషన్ అయినా అన్ని పార్టీల ఏకాభిప్రాయంతో చేయాలనికోరారు. ప్రస్తుత ఆలోచనలతో దక్షిణాదిలో కనీసం 100 సీట్లు కోల్పోతాయని గతంలో ప్రధానిచెప్పిన విషయాన్ని గుర్తు కు తెచ్చారు. అదే జరిగితే రాజకీయ పరంగా ప్రాంతీయ పార్టీలు తమ అస్తిత్వాన్ని కోల్పోతాయి. పునర్విభజనపై తమకున్న సందేహాలను కేంద్రంతీర్చిన తర్వాతనే ముం దడుగు వేయాలని జేఏసీ కోరింది.దక్షిణాది రాష్ట్రాలు జనాభానియంత్రణ పాటిం చకపోతే రాష్ట్రాలలో జనాభా విస్ఫోటనం జరిగి ఉండేది. అభివృద్ధి బాటలు తప్పేది. అలా జరగకుండా చూసినందుకేనా దక్షిణాది రాష్ట్రాలపై పునర్విభజన కత్తిని వెళ్లాడదీస్తున్నారని ఒడిశా మాజీ సిఎం నవీన్ పట్నాయక్ వంటి వారు సైతం సెంటర్‌పై ఆగ్రహం వెలిబుచ్చారు. త్రిభాషా సూత్రం పేరిట బలవం తంగా హిందీ భాషను రుద్దబోతున్నారనేఅభిప్రాయంతో స్టాలిన్ వెంటనే స్పందించారు. ఒకదానికొకటి తోడుగా డీలిమిటేషన్ సమస్యవెలుగులోకి వచ్చింది. దాంతో దక్షిణాదిన అధికారంలోఉన్న 4ప్రధాన రాష్ట్రాలు తీవ్రంగా స్పందించాయి. పార్లమెంట్ సీట్లలో తగ్గినా, అసెంబ్లీ సీట్ల పెరుగుదలపై ప్రభావం కలగని రీతిలో రాష్ట్రాలలో పునర్విభజన జరగాల్సిందేనన్న ఆలోచన కూడా బయటపడింది. ఈ సమస్యల పరిష్కారానికి దేనికీ పొంతన కుదరడం లేదు. చెప్పాలంటే ఒకప్పుడు భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు, ఇటీవల కాలంలో ఆయారాష్ట్రాలలో అధికారం చెలాయిస్తున్న ప్రాంతీయ పార్టీలు, ఆయా ప్రాంతీయవాసుల అభిమతాలు, ఆకాంక్షలతో ముందుకు పోదలుచు కున్నాయి. కాగా త్రిభాషా సూత్రం పేరిట బలవంతంగా హిందీ భాషను రుద్దబోతున్నారని అనుకున్నస్టాలిన్ వెంటనేస్పందించారు. ఒకదానికొకటి తోడుగా డీలిమిటేషన్ సమస్య వెలుగులోకి వచ్చింది. తాజాపరిస్థితుల్లో దక్షిణాదిన అధికారంలోఉన్న 4ప్రధాన రాష్ట్రాలు తీవ్రంగా స్పందించాయి. ఆయా ప్రాంతాలకు చెందిన ముగ్గురు ముఖ్యమంత్రులు, 14పార్టీల నేతలుసమావేశానికి హాజరై రాష్ట్రాల హక్కులకు ఎలాంటి భంగం కలిగించకుండానియో జకవర్గాల పునర్విభజన అందరి సమ్మతితో చేపట్టాలని కోరారు.ఒకవేళ పార్లమెంట్ సీట్లలో తగ్గినా, అసెంబ్లీ సీట్ల పెరుగుదలపై ప్రభావం కలగనిరీతిలో పునర్విభజన జరగాల్సిందేనన్న ఆలోచన ప్రాంతీయ పార్టీలది. ఈ సమస్యల పరిష్కారానికి దేనికీ పొంతన కుదరడంలేదు. ఒకదానికొకటి ముడిపడని అంశాలైనా ప్రాంతీయ పార్టీల కలవరపడుతున్నాయి.కుటుంబ సంక్షేమ పథకాలను నిజాయితీగాపాటించడం తమ తప్పిదమా అనే ఆలోచన కూడా చేస్తున్నారు. పునర్విభజన తప్పనిసరి అయితే దక్షిణాదికి ముప్పైమూడు శాతం పార్లమెంటు స్థానాలివ్వడం న్యాయమనే వాదనలు ఉన్నాయి. ఈ వాదనలన్నింటికి ప్రధాన కారణాలను, పరిష్కారాలను విశ్లేషించి దక్షిణాది, ఉత్తరాది అనే భావన కలగని రీతిలో సమస్యను సానుకూలంగా పరిష్కరించాలి.

ఆకలి రుచి ఎరుగనట్లే, మనకు అత్యవసరమైన దాంట్లో తప్పులు కన్పించవు.

ఆస్కార్‌వైల్డ్

మితభాష, మితభుక్తి, మిత నిద్ర ఇహపరాలను సుఖమయం చేస్తాయి.

ప్లినీ

ప్రజావాక్కు

అధిక యాంటీ బయోటిక్స్ ప్రమాదం

వ్యాధుల పరిరక్షణలో కీలకపాత్ర పోషించేయాంటీ బయోటిక్స్ విచ్చలవిడి వాడకం పై భారతీయ ఆరోగ్య సమాఖ్య ఆందోళన వ్యక్తం చేసింది. అధిక జనాభా, నిరక్షరాస్యత, పేదరికం, అవగాహన లోపం కారణంగా ఏడాదికి ఏడాది వీటివిచ్చలవిడి వినియోగం దేశంలో పెరుగుతూనే ఉంది. గత దశాబ్దకాలంలో 30శాతం వినియోగం పెరిగినట్టు 2021లో విడుదలైన ప్రపంచ యాంటిబయాటిక్స్ నివేదిక నిర్ధారించింది. నిపుణుల అంచనా ప్రకారం యాంటీ మైక్రో బియల్ రెసిస్టెన్స్ కారణంగా 2050 నాటికి ఏటా కోటిమందిమరణిస్తారని అంచనాలు వెలువడ్డాయి. యాంటి బయాటిక్స్‌ను ఎక్కువగా వాడటంవల్ల బ్యాక్టీరియాలు జన్యుపరిణామం చెంది, మందులను తట్టుకునే శక్తిని పొందుతాయి. దీంతో శక్తివంతమైన యాంటిబయాటిక్స్ వాడాల్సి వస్తుంది. చివరకు వాటిలో కొన్ని ఏ మందులకు లొంగకుండామనుషుల్నిచంపే శక్తినికూడా పొందుతాయి.

-సి.హెచ్.ప్రతాప్, కోటి వీధి, శ్రీకాకుళం

టోల్ ఫీజుకు ఇన్సూరెన్స్ ఇవ్వాలి

మనం నిత్యం హైవేలపై ప్రయాణిస్తూ ఉంటాము. రోడ్డు మీదవాహనాలు తిరుగుతే దానికి అనుకూలంగా టోల్ ఫీజు కడుతున్నాం. ఇది ఎంతకాలం అనికట్టాలి. దానికి పరిమితి లేదా? ఎన్ని ఏళ్లు రోడ్ల నిర్మాణ వ్యయం వసూలు చేస్తారు. అసలు అన్ని ఏళ్లు నిర్వహణ కోసం పేద మధ్య తరగతి ప్రజలను బాదడం అవసరమా. పోనీ ఆ టోల్ కట్టిన వారికి ఏదన్నా ఆ రోడ్డు పై ప్రమాదం జరిగితే వారికి ఇన్సూరెన్స్ ఇస్తున్నారా? అలా కాకుండా అనవసరంగా భారీ టోల్ టాక్సులు వసూలు చేయడం వల్ల ప్రజలకు ఏం లాభం.? ఈ విషయంలో కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు తక్షణం స్పందించాలి.

-ఎస్. శేషగిరి, సికింద్రాబాదు

కార్యాచరణకు నోచుకోని ప్రతిపాదనలు

దేశ రాజధాని ఢిల్లీలో వాయుకాలుష్యం పరిస్థితి మరింత దారుణంగామారుతోంది.దానితో ప్రజలు తీవ్ర అనారోగ్యాలకు గురవుతున్నారు. పొలాల్నిశుభ్రం చెయ్యడానికి వారి ముందున్న సులభమైన, చౌకైనమార్గంగడ్డిని తగలబెట్టడమే.గడ్డిని తగలబెట్టకుండా ఆపేందుకు రైతులకు ఆర్థిక పరమైన ప్రోత్సాహకాలు ఇవ్వాలని, యంత్రాలు ఇవ్వాల నిప్రభుత్వాలు రకరకాలప్రతిపాదనలు తెరపైకి తెచ్చాయి.

-సి.సాయిరుత్విక్, నల్గొండ

పన్నుల భారం తగ్గించాలి

రాష్ట్ర పురోభివృద్ధి కోసం రాష్ట్రప్రభుత్వం పలు అభివృద్ధి ప్రణాళికలు రూపొందించడం ఆహ్వానించదగిన పరిణామం. అయితే ఇదే సందర్భంలో మధ్య తరగతి ప్రజలపై మోయలేని భారం మోపడం సరికాదు. గత ప్రభుత్వ తప్పిదాలతో విద్యుత్ చార్జీలు గణనీయంగా పెరిగాయి.ఇప్పుడు సర్దుబాటు పేరుతో మరింత పెంచడం దారుణం. అలాగే తాజాగా పిపిపి మోడల్‌లో రహదారులను అభివృద్ధి పరుస్తామంటున్నారు. ఇందువలన కూడా ప్రజలపై పెనుభారం పడుతుంది. రాజధాని రవాణా అవసరాల కోసం రహదారి ప్రతిపాదన కూడా ప్రైవేటు భాగస్వామ్యంతో ముందుకు తీసుకు వస్తున్నారు. నిజానికి ఈ ప్రతిపాదనలో ఏ మాత్రం హేతుబద్ధత లేదు. ఆయా గ్రామాలను ఇప్పటికే నిర్మితమై ఉన్న జాతీయ రహదారులు,ప్రతిపాదిత బాహ్య వలయ రహదారికి అనుసంధానించి, అందుకు కావలసిన రహదారులు, వంతెనలు నిర్మిస్తే సరిపోతుంది.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణా జిల్లా

బాధ్యతను విస్మరిస్తున్నారు

ప్రతిపక్ష నాయకుడు తప్పనిసరిగా చట్టసభల సమావేశాలకు హాజరై చర్చలోపాల్గొనాలి. ప్రభుత్వవైఫల్యాలను నిలదీయాలి. ప్రజాసమస్యలను సభ దృష్టికి తీసుకురావాలి. సభలో ఎలా నడుచుకోవాలో తమ పార్టీ సభ్యులకే దిశానిర్దేశం చేయాలి. సభ వెలుపల కూడా ప్రజలతో మమేకం అవుతూ వారి సాధకబాధలు తెలుసుకోవాలి. వారికే కష్టం వచ్చినా ఆదుకునేలా ఉండాలి. అంతేకాని అధికారం పోగానే డీలా పడిపోయి శాసనసభ మొహం చూడకుండా ప్రజలను పట్టించుకోకుండా ఒక్క మాట మాట్లాడకుండా మౌనంగాఉండకూడదు.గతంలో ముఖ్యమంత్రులుగా పనిచేసిన వారెవ్వరు ఇలా లేరు.

- ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

ఉక్కుపాదం మోపాలి

యువత గంజాయికి బానిసలవుతున్నారు. దానిలో మునుగుతూ క్షణికావేశంతో అఘాయిత్యాలకు పాల్పడుతున్నారు. పాఠశాల,కళాశాల విద్యార్థులు సైతం మత్తుకు బానిసలవుతున్నారు. గంజాయి చ్లాక్లెట్స్ కూడా విక్రయిస్తున్నారు. గంజాయి కొనుగోలు అనుమానం రాకుండా బస్సులు, లారీలు, వ్యాన్ ట్యాంకర్‌లలో రవాణా చేస్తున్నారు.గంజాయి, డ్రగ్స్ మత్తు పదార్థాలపై పోలీసులు ఇంకా ఎక్కువ నిఘా పెట్టి వీటి అణచివేతకి ఉక్కుపాదం మోపాలి.

-కె.ఆంజనేయులు, హైదరాబాద్

మన ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpagevaartha@gmail.com)

సేంద్రియ సేద్యం భవిష్యత్తు భద్రం

సేంద్రియ ఆహారానికి ప్రపంచవ్యాప్తంగా అధిక డిమాండ్ ఉంది. రైతులకు అంతర్జాతీయంగా మంచి ధర లభించే అవకాశం కూడా వుంది. ప్రజల్లో నానాటికీ సేంద్రియ ఆహారంపై అవగాహన పెరుగుతోంది. ఆరోగ్యంపై శ్రద్ధ పెరగడమే దీనికి కారణం. సేంద్రియ విధానాల్లో కార్బన్ ఉద్గారాలు తక్కువగా ఉంటాయి. గ్రీన్‌హౌస్ ఎఫెక్ట్ తగ్గుతుంది. అలాగే రసాయన ఎరువుల, పురుగుమందుల వాడకం తగ్గడం వలన పర్యావరణ కాలుష్యం కూడా తగ్గుతోంది. పెరుగుతున్న జనాభాకు తగినంత ఆహారం ఉత్పత్తి చేయాలంటే రసాయన వ్యవసాయం వల్లే సాధ్యమవుతుందని చాలా మంది భావిస్తారు. కాని అది భవిషత్తు తరాల ఆరోగ్యాన్ని నాశనం చేస్తుందనే విషయాన్నీ గుర్తించరు. సేంద్రియ వ్యవసాయం ద్వారా మొదట్లో కొంత దిగుబడి తగ్గినా రానురాను దిగుబడి, నాణ్యత పెరుగుతోంది. దీర్ఘకాలంలో జనాభాకు సరిపడా ఆరోగ్యకరమైన ఆహారం ఉత్పత్తి అవుతుంది.

జి. అజయ్ కుమార్

ఆరోగ్యకరమైన జీవన శైలికి సేంద్రియ ఆహారమే జీవనాడి. భారత దేశంలో 4000 సంవత్సరాల క్రితమే సేంద్రియ సాగుకు సంబంధిన ఆధారాలు లభించాయి. బ్రిటిష్ వారి కాలంలో వ్యవసాయ స్వరూపం పూర్తిగా మారి కృత్రిమ ఎరువుల, యంత్రాల వాడకం మొదలైనది.భారతదేశంలో హరిత విప్లవం తరువాత వీటి వాడకం బాగా పెరిగింది. ప్రస్తుతం ప్రపంచ దేశాలన్నీ సంప్రదాయ వ్యవసాయ పద్ధతుల స్థానంలో సేంద్రియ సాగు వైపు మొగ్గు చూపుతున్నాయి. సంప్రదాయ సాగులో రసాయన ఎరువులు, పురుగుమందుల వాడకం ఎక్కువగా వుంటుంది. అదే కాకుండా వ్యవసాయ అవసరాల కోసం ఎక్కువగా బాహ్య వనరులపై ఆధారపడడం, పనిముట్లు, యంత్రాల వినియోగం వల్ల వ్యయం అధికం కావడం వంటివి జరుగుతాయి. ఇంకా పర్యావరణం, జీవ వైవిధ్యం, నేలపై అత్యంత ప్రతికూల ప్రభావం చూపుతుంది.ది వరల్డ్ ఆఫ్ ఆర్గానిక్ అగ్రికల్చర్ 2025వార్షిక నివేదిక ప్రకారం ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా 9.9కోట్లహెక్టార్ల విస్తీర్ణంలో సేంద్రియ సాగు జరుగుతోంది. 43 లక్షలమంది సేంద్రియ రైతులు ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా వున్నారు. అందులో అత్యధికంగా 24లక్షల మంది భారతదేశంలోనే వున్నారు. తరువాతి స్థానాల్లో ఉగాండా (5లక్షలు), ఇథియోపియా (2లక్షలు) వున్నాయి. విస్తీర్ణం పరంగా 5.3 కోట్ల హెక్టార్లతో ఆస్ట్రేలియా మొదటి స్థానంలో, 4.5లక్షల హెక్టార్లతో ఇండియా రెండో స్థానంలో వుంది. సేంద్రియ ఉత్పత్తుల వినియోగంలో అమెరికా, యురోపియన్, కెనడా, బ్రిటన్, స్విట్జర్లాండ్, టర్కీ వంటివి ముందు వరుసలో వున్నాయి. భారతదేశంలో ప్రస్తుతం సేంద్రియ పద్ధతులను అవలభించే సర్టిఫికేషన్ కలిగిన భూమి వైశాల్యం 10.17 మెగా హెక్టార్లుగా వుంది. వీటి నుండి 2.9 మిలియన్ మెట్రిక్ టన్నుల సర్టిఫైడ్ సేంద్రియ ఆహార పదార్థాలను ఉత్పత్తి చేస్తున్నారు. వీటిలో ఎక్కువగా ఆహార ధాన్యాలు, చెరుకు,నూనెగింజలు, పత్తి, సుగంధ ద్రవ్యాలు, ఔషధ మొక్కలు, కాఫీ,టీ,పండ్లు, డ్రై ఫ్రూట్స్ వంటివి వున్నాయి. భారత దేశంలో సేంద్రియ ఉత్పత్తులలో మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్, కర్ణాటక ఒడిస్సా వంటి రాష్ట్రాలు మొదటివరసలో వున్నాయి. సేంద్రియ సాగులో ఈశాన్య రాష్ట్రాలు ముందుంటాయి. 2016లో సిక్కిం ప్రపంచంలోనే తొలి సేంద్రియ రాష్ట్రంగా నిలిచింది. వారి తెగలలో పూర్వ కాలం నుంచే సేంద్రియ సాగుపై మక్కువ ఎక్కువగా ఉంటుంది. సమస్త జీవకోటి మనుగడకి భూమే ఆధారం. అలాంటి భూమిని, పంటలలో అధిక దిగుబడుల కోసం రసాయన ఎరువులు, పురుగుమందులు వాడి విషతుల్యం చేస్తున్నారు. దాని వలనభూసారం తగ్గి, భూమి కలుషితమై, నీటి కాలుష్యం, పర్యావరణ కాలుష్యం జరిగి, ఆరోగ్య సమస్యలు పెరిగాయి. వీటికి ప్రత్యామ్నాయంగా సేంద్రియ వ్యవసాయం (ఆర్గానిక్ ఫార్మింగ్) అనేది ఎంతో ఉపయోగకరంగా మారింది. సేంద్రియ వ్యవసాయం అనేది రసాయనిక ఎరువులు, పురుగుమందులు, ఇతర కృత్రిమ ఉత్పత్తులను ఉపయోగించకుండా, సహజసిద్ధమైన విధానాల్లో పంటలను పెంచే వ్యవసాయ పద్ధతి. ఇదిసహజ ఎరువులు, జీవన ఎరువులు ప్రకృతికి అనుకూలమైన పద్ధతులు ఉపయోగించడం, దీని ద్వారా మట్టిసారాన్ని పెంచి, పర్యావరణాన్ని రక్షి స్తూ ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించడానికి దోహదపడుతుంది. ఈ విధానం ప్రకృతి సమతుల్యతను కాపాడటం, నేల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, దీర్ఘకాలికంగా వ్యవసాయ ఉత్పత్తిని పెంచడం వంటి ప్రయోజనాలను కలిగి ఉంటుంది. సేంద్రి య వ్యవసాయంలో జీవ సమతుల్యం, అధిక దిగుబడుల కోసం సహజ పద్ధతులతో పాటు పోషకాలను కూడా వినియోగిస్తారు. దీనిని ఇంటిగ్రేటెడ్ ఆర్గానిక్

ఫార్మింగ్ అంటారు. అలాకాకుండా పూర్తిగా సహజ పద్ధతులతోనే వ్యవసాయం చేస్తే దానిని ప్యూర్ ఆర్గానిక్ ఫార్మింగ్ అం టారు. రైతులు వారి ప్రాంతాలను, పంటలను బట్టి నచ్చిన విధానాన్ని అనుసరిస్తారు. రసాయన ఎరువుల స్థానంలో సహజఎరువుల వినియోగం, పోస్ట్,వర్మీ కంపోస్ట్, పచ్చి రొట్టె ఎరువులు, గోఆధారిత ఎరువులు మొదలైనవి వాడి మట్టిని సారవంతంగా మార్చడం. వెల్లుల్లి, మిరప, అరిటాకు, నిమ్మ,పచ్చి మిర్చి, వేపాకు, కషాయాలు వంటి స్వాభావిక పద్ధతులు పురుగుల నివారణకు సహాయపడతాయి. రైజోబియం, అజోటోబాక్టర్, పాస్పో బాక్టర్, పొటాష్ మొబైలే ఇజింగ్ బ్యాక్టీరియా వంటి సూక్ష్మజీవులు భూమికి నత్రజని, భాస్వరం, పొటాషియం అందించడంతో పాటు భూసారాన్ని పెంచుతాయి. వీటితో పాటు ఇంకా చాలా జీవన ఎరువులు సేంద్రియ వ్యవసాయంలో సహాయపడతాయి.ఒకే భూమిలో వివిధరకాల పంటలు సాగుచేసి భూసారాన్ని కోల్పోకుండా కాపాడడం, దీర్ఘకాలం పాటు ఒకే రకమైన పంటను సాగు చేయడంవలన భూమిలో సారం క్షీణించి దిగుబడులు తగ్గడం, వ్యాధులు ప్రబలడం వంటివి జరుగుతాయి.సేంద్రియ వ్యవసాయ విధానాల్లో తక్కువనీటి వినియోగం ద్వారా నీటివనరుల సంరక్షణ. రసాయన ఎరువుల వినియోగం లేకపోవడం వల్ల భూమి సహజ జీవచర్య కొనసాగుతుంది. మట్టిలో సారం క్షీణించకుండా తేమను నిల్వ ఉంచుకుని, భూసారం పెరుగుతుంది. సేంద్రియ ఉత్పత్తులకు మార్కెట్ డిమాండ్ ఎక్కువగా ఉండడం వల్ల అధిక ధరలు లభిస్తాయి. వ్యయం తక్కువగా ఉండడం వల్ల రైతులకు పెట్టుబడి తక్కువగా ఉంటుంది. రసాయనాల ప్రభావం లేకుండా స్వచ్ఛమైన, పోషకభరితమైన ఆహారం అందుబాటులోకి వస్తుంది. దీనివలన క్యాన్సర్, హార్మోన్ల అసమతుల్యత, కిడ్నీవ్యాధుల వంటి సమస్యలు తగ్గుముఖం పడతాయి. ప్రజలలో చాలావరకు ఆరోగ్య సమస్యలు కనుమరుగవుతాయి. నీటి కాలుష్యం, గాలి కాలుష్యం, భూసార నాశనం తగ్గిపోతాయి. కార్బన్‌ఉద్గారాలు తగ్గడం వల్ల వాతావరణ మార్పులను ఎదుర్కోవచ్చు.సేంద్రియ ఉత్పత్తులకోసం ప్రత్యేక మార్కెట్లను అభివృద్ధి చేసి ప్రభుత్వాలు ప్రోత్సాహం అందించాలి. అలాగే నేరుగా వినియోగదారులకు విక్రయించే విధానాలను కూడా అభివృద్ధి చేయాలి. అలా రైతే నేరుగా లబ్ధి పొందుతాడు. సేంద్రియ వ్యవసాయం గురించి రైతులకు క్షేత్ర స్థాయిలో శిక్షణా కార్యక్రమాలు, అవగాహన కార్యమాలు నిర్వహించాలి.రైతులకు మద్దతుగా నిధులను, రుణాలను అందించాలి. నకిలీ ఉత్పత్తులను అరికట్టేందుకు ప్రత్యేక ప్రమాణాలను (సర్టిఫికేషన్) ఏర్పాటు చేయాలి. తద్వార నిజమైన సేంద్రియ ఉత్పత్తులు ప్రజలకు చేరువ కావడం జరుగుతుంది, అలాగే నిజమైన సేంద్రియ రైతుకు లబ్ధి చేకూరుతుంది. సేంద్రియ వ్యవసాయంలో పరిశోధనలకు అలాగే సేంద్రియ రైతుల ప్రోత్సాహానికి కేంద్ర ప్రభుత్వం 2005 నేషనల్ పాలసీ ఆన్ ఆర్గానిక్ ఫార్మింగ్ నీ, ఈశాన్య రాష్ట్రాలలో సేంద్రియ సాగుకు సంబంధించి సర్టిఫికేషన్, మార్కెటింగ్ కొరకు మిషన్ ఆన్ ఆర్గానిక్ వేల్యూ చైన్ డెవలప్మెంట్ ఫర్ నార్త్ ఈస్ట్ రీజియన్‌ను ఏర్పాటు చేయటం జరిగింది. వీటితో పాటు పరంపరగత్ కృషి యోజన, ఆత్మ నిర్భన్ భారత్, వన్ డిస్ట్రిక్ వన్‌ప్రొడక్ట్ వంటివి ఏర్పాటు చేసి సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించడం జరుగుతుంది. సేంద్రియ ఆహారానికి ప్రపంచవ్యాప్తంగా అధిక డిమాండ్ ఉంది. రైతులకు అంతర్జాతీయంగా మంచి ధర లభించే అవకాశం కూడా వుంది. ప్రజల్లో నానాటికీ సేంద్రియ ఆహారంపై అవగాహన పెరుగుతోంది. ఆరోగ్యంపై శ్రద్ధ పెరగడమే దీనికి కారణం. సేంద్రియ విధానాల్లో కార్బన్ ఉద్గారాలు తక్కువగా ఉంటాయి. గ్రీన్‌హౌస్ ఎఫెక్ట్ తగ్గుతుంది. అలాగే రసాయన ఎరువుల, పురుగుమందుల వాడకం తగ్గడం వలన పర్యావరణ కాలుష్యం కూడా తగ్గుతోంది. పెరుగుతున్న జనాభాకు తగినంత ఆహారం ఉత్పత్తి చేయాలంటే రసాయన వ్యవసాయం వల్లే సాధ్యమవుతుందని చాలా మంది భావిస్తారు. కాని అది భవిషత్తుతరాల ఆరోగ్యాన్ని నాశనం చేస్తుందనే విషయాన్నీ గుర్తించరు. సేంద్రియ వ్యవసాయం ద్వారా మొదట్లో కొంత దిగుబడి తగ్గినా రాను రాను దిగుబడి, నాణ్యత పెరుగుతోంది. దీర్ఘకాలంలో జనాభాకు సరిపడా ఆరోగ్యకరమైన ఆహారం ఉత్పత్తి అవుతుంది. భూమిని సంరక్షించేందుకు, ఆరోగ్యకరమైన భవిష్యత్తును నిర్మించేందుకు సేంద్రియ సేద్యం అనివార్యంగా మారింది. రైతులు ఈ మార్గాన్ని స్వీకరించి, భూసారాన్ని పునరుద్ధరించి, ప్రకృతిని కాపాడే విధంగా వ్యవసాయం చేయడం ఎంతో అవసరం. ●

కొన్ని రాష్ట్రాలకు కొరుకుడు పడని పునర్విభజన

జోస్యుల వేణుగోపాల్

ఒక దేశానికి సంబంధించిన పాలనా పరమైన, అంతర్గతమైన నిర్ణయ్యాలైనప్పటికీ, అది ప్రపంచంలోని కొన్ని దేశాలపైనా, స్వదేశంపైన, స్వదేశంలోని రాష్ట్రాలపైనా పడే ప్రభావాన్ని పాలకులు గుర్తించాలి. స్వాతంత్ర్యం తర్వాత దేశంలో పునర్విభజన జరిగిన సమయంలో గుత్తాధిపత్యాన్ని చెలాయిస్తున్న కొన్ని సంస్థానాలు విలీనం కావడం, అన్నీ ఒకే గొడుగు కిందకు రావడం జరిగినా కాశ్మీర్ ప్రస్తావనకు వచ్చినపుడు మాత్రం ఏవో రాజకీయాలు చోటు చేసుకున్నాయనే విమర్శలు కాంగ్రెస్ పార్టీ పెద్దలు ఎదురొన్నారు. ఇక అమెరికాలో ట్రంప్ అధికారంలోకి వచ్చిన క్రితం సారికానీ ఈసారి కానీ వలసదారులంటూ తమ దేశంలో ఉన్నవారు అక్రమంగా ఉద్యోగం పేరుతో నివసిస్తున్నారంటూ కఠినమైన నిర్ణయాలు తీసుకుని లక్షలాది మంది అక్కడ నివసిస్తున్న వారిని దేశం నుండి వారి స్వదేశాలకు గెంటేశారు. ఇకరిటన్ సుంకాలంటూ, ప్రత్యేక సుంకాలంటూ, ఆంక్షలంటూ తమకు అనుకూలంగా లేని దేశాలపై ఏదోవివక్ష కారణంగా నిలకడలేని విదేశాంగ విధానంతో అగ్రరాజ్యం అలుసైపోతున్నది. చాలా దేశాలు కూడా మతపరమైన విధానాలను తలకెత్తుకుని తమ దేశంలోని పాలనను పట్టించుకోరు. ఇక మన దేశంలో ప్రస్తుతం ఉన్న పార్లమెంట్ నియోజకవర్గాలు 543 పెరిగిన జనాభా ప్రతిపదికన డీలిమిటేషన్ జరుగుతుందనుకుంటున్న సమయంలో ఈ పునర్విభజన పేరు వింటే జనాభా ప్రాతిపదికలో తక్కువగా ఉన్నరాష్ట్రాలు భయపడుతున్నాయి. రాష్ట్రాల్లో కొలువుంటున్న పార్టీలు తమ అధికార ప్రాభవం కోసం అసెంబ్లీ నియోజకవర్గాలు పెరగాలని కోరుకుంటున్నాయి. ఒక రకంగా జిల్లాలను విభజిస్తూ పెంచుతున్న కారణం కూడా అదేకావచ్చు. కానీ జనన మరణ లెక్కలు చాలాచోట్ల పారదర్శకంగాలేవని ఎన్నికల సమయంలో తమకు అనుకూలంగా లేని ఓటర్ కార్డులనే తొలగిస్తున్నారని కొన్ని పార్టీలు మొత్తుకుంటాయి. ఓటర్ లిస్ట్‌లో చేరని పేర్లు, చేరిన పంథాలో చాలాచోట్ల డెబ్భైశాతమే పోలవుతున్న ఓట్లు, వేసిన ఓట్లన్నీ అవకతవకలు జరిగి ఇ.వి.ఎంలు మింగేశాయనే వివాదాలు, సుమారు 98 కోట్లగా ఉన్న ఓటర్లలో 70కోట్లలోపే ఓటేస్తున్న పరిస్థితిని చక్కదిద్దకుండా గెలుపుకు అనేక మార్గాలు వెతుకుతున్న పార్టీలు, సహేతుకమైన సమాధానాలు చెప్పలేని ఎన్నికల కమీషన్లు, ఇన్ని విఫల వ్యవస్థల మధ్య పునర్విభజన వల్ల జరిగేది మేలో కీడో తెలియదు. మొత్తం 543 పార్లమెంట్ స్థానాలను అలాగే వుంచి జనాభా లెక్కప్రకారం చేస్తే కొన్ని రాష్ట్రాల్లో ఉన్న సీట్లు కోల్పోయి మరికొన్ని రాష్ట్రాలో పెరుగుతాయి. అలా కాకుండా పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో ఉన్న అసెంబ్లీలను జనాభా లెక్కన పెంచితే కొన్ని రాష్ట్రాల్లో ఉన్న సీట్లుకోల్పోక రాష్ట్రాలో నియోజకవర్గాల మార్పులతోపాటు కొన్ని రాష్ట్రాలో బాగా ఎక్కువ సీట్లు పెరుగుతాయి. ఇది కేంద్రంలో ఉన్న పాలక పార్టీ రాజకీయ ఎజెండాగా కొంత మంది ప్రతిపక్షాల నాయకులకు అనుమానం. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా దీనిపై కొంత వివరణ ఇచ్చిన

10పరీక్షలకు 27362మంది విద్యార్థులు హాజరు

గుంటూరు విద్య,మార్చి 24,ప్రభాతవార్త : జిల్లా వ్యాప్తంగా సోమవారం జరిగిన 10వ తరగతి పరీక్షలు 150కేంద్రాల్లో, ఏపిఓఎస్ఎస్ పరీక్షలు 21 కేంద్రాల్లో ప్రశాంతంగా జరిగినట్లు జిల్లా విద్యాశాఖాధికారి సివి రేణుక తెలియజేశారు.జిల్లా వ్యాప్తంగా 10వ తరగతిలో 27527విద్యార్థులకు గాను 27362మంది హాజరైనట్లు, 162మంది గైర్హాజరైనట్లు 404మంది ప్రవేటు అభ్యర్థులకు గాను 312మంది హాజరైనట్లు, ఏపిఓఎస్ఎస్ పరీక్షకు 1024మందికి గాను 815మంది హాజరైనట్లు,జిల్లా విద్యాశాఖాధికారి సివి రేణుక 5పరీక్షా కేంద్రాలను,అసిస్టెంట్ కమీషనర్ ఫర్ గవర్నమెంట్ ఎగ్జామ్స్ 2పరీక్షా కేంద్రాలను,ఫ్లైయింగ్స్క్వాడ్ 65పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసినట్లు డిఈవో సివి రేణుక తెలిపారు.

గుంటూరు వార్త

బాపట్ల జిల్లాలో ఏప్రిల్1న సిఎం పర్యటన ఖరారు

బాపట్ల,మార్చి24,ప్రభాతవార్త: పేదల సేవలో పింఛన్ పంపిణీ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చినగంజాం మండలం చిన్న గొల్లపాలెం గ్రామానికి ఏప్రిల్ ఒకటో తేదీన పర్యటన

ఖరారైందని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి అన్నారు. జిల్లా అధికారులతో సోమవారం స్థానిక పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటన జయప్రదం చేసేలా అధికారులు ప్రణాళికలు రూపొందించాలన్నారు. పర్చూరు నియోజకవర్గం పరిధిలోని చిన్నగంజాం మండలం పెద గంజాం రెవిన్యూ గ్రామం చిన్న గొల్లపాలెం గ్రామాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి సందర్శిస్తాం న్నారు. తొలుత వృద్ధులు, ఒంటరి మహిళ, దివ్యాంగులైన లబ్ధిదారులతో మాట్లాడి, వారికి పింఛన్ పంపిణీ చేస్తారు. 45 నిమిషాల పాటు పింఛన్ లబ్ధిదారులతోనే రాష్ట్ర ముఖ్యమంత్రి గడుపుతారన్నారు.తదుపరి ఏర్పాటు చేసే ప్రజావేదిక ద్వారా ప్రజల నుద్దేశించి సభలో సీఎం ప్రసంగిస్తారన్నారు. సభ పూర్తి కాగానే ఒక గంట పాటు పార్టీ కార్యకర్తలతో సీఎం సమావేశం అవుతారన్నారు. తదుపరి జిల్లా అధికారులతో రాష్ట్ర ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహిస్తారన్నారు. మొత్తంగారాష్ట్ర ముఖ్య మంత్రి పర్యటన చినగంజాం మండ లంలో నాలుగు గంటలపాటు ఉంటుం దని వివరించారు. ఈ నేపథ్యంలో కార్యక్ర మం జయప్రదం అయ్యేలా అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆయన ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటించే చిన్న గొల్లపాలెం గ్రామాన్ని జిల్లా సంయుక్త కలెక్టర్, ఆర్ డి ఓ, డి ఆర్ డి ఏ పిడి, డ్వామా పిడి మరికొంత మంది అధికారులు పరిశీలించా లన్నారు.ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, ఆర్ డి ఓ పి.గ్లోరియా, పాల్గొన్నారు.

నరసరావుపేట కోర్టుకు బోరుగడ్డ అనీల్

నరసరావుపేట క్రైం, మార్చి 24 ప్రభాతవార్త : రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో వివిధ కేసులను ఎదుర్కొంటున్న బోరుగడ్డ అనీల్‌ను పోలీసులు సోమవారం నరసరావుపేట కోర్టుకు తీసుకువచ్చారు. వివిధ కేసులకు సంబంధించి రాజమండ్రి జైల్లో రిమాండ్ ఖైదీగా బోరుగడ్డ అనీల్ ఉన్నారు. ఫిరంగిపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో కేసు నమోదైంది. దీంతో పిటి వారెంట్‌పై ఫిరంగిపురం పోలీసులు నరసరావుపేట కోర్టుకు ఆయనను తీసుకువచ్చారు.

న్యాయమూర్తి ఏప్రిల్ 4 వరకు అనీల్‌కు రిమాండ్ విధించారు. కాగా మీడియాకు పోలీసులు ఫోటోలు తీసుకునేందుకు, మాట్లాడేందుకు అనుమతినివ్వలేదు.

పిటీషన్లను గడువులోగా పరిష్కరించాలి : జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి

గుంటూరు,మార్చి 24,ప్రభాతవార్త : ప్రజా సమస్యల పరిష్కారవేదికలో అందిన ప్రతి పిటిషన్ క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి అధికారులకు సూచించారు.సోమవారం కలెక్టరేట్‌లోని ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార

వేదిక కార్యక్రమంలో కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి,సంయుక్త కలెక్టర్ ఎ.భార్గవతేజ,డిప్యూటీ కలెక్టర్ గంగరాజు,డిఆర్ఓ షేక్ ఖాజావలి,ఆర్డిఓ శ్రీనివాసరావు లు ప్రజలనుండి 231 ఫిర్యాదులను స్వీకరించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ వేదికలో అందిన పిటీషన్లను గడువులోపు నాణ్యతగా పరిష్కరించాలన్నారు.మరో 24గంటల్లో 18పిటీషన్లు గడువు ముగిసి బియాండ్ ఎస్ఎల్ఏ లోకి వెళ్ళే అవకాశం ఉన్నందున సోమవారం సాయంత్రంలోపు పరిష్కరించాలన్నారు.కోర్టు కేసులకు సంబంధించి సమీక్షిస్తూ కోర్టులకు ఎప్పటికప్పుడు కౌంటర్లు దాఖలు పరచాలన్నారు.ఎలాంటి పరిస్థితుల్లో కేసు కంటెమ్ట్ వరకు వెళ్ళకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో జెడ్పి సీఈఓ జ్యోతిబసు,డిఆర్‌డిఏ, డ్వామా హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్లు విజయలక్ష్మి,శంకర్,ప్రసాద్,డిపిఓ బి.వి.నాగ సాయికుమార్,ఎస్.ఈ పంచాయితీరాజ్ బ్రహ్మయ్య,ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ విజయ్ ప్రకాష్,ఎల్‌డిఎం మహిపాలిరెడ్డి తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

సమస్యల శాశ్వత పరిష్కారానికి చర్యలు : కమిషనరు

గుంటూరు కార్పొరేషన్,మార్చి24,ప్రభాతవార్త : గుంటూరు నగరంలో స్థానిక సమస్యల పరిష్కారం కోసం నగరపాలక సంస్థలో చేపట్టే డయల్ యువర్ కమిషనర్, పిజిఆర్ఎస్ లో ప్రజలు ఇస్తున్న ఆర్జీలల్లో మౌలిక వసతులకు సంబందించి తక్షణం శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు ఐఏఎస్ స్పష్టం చేశారు. సోమవారం నగరపాలక సంస్థ కమిషనర్ చాంబర్ లో

డయల్ యువర్ కమిషనర్, కౌన్సిల్ హాల్లో పిజిఆర్ఎస్ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ తొలుత డయల్ యువర్ కమిషనర్ ద్వారా ప్రజల నుండి అందిన 18 ఫిర్యాదులు తీసుకొని, అధికారులతో మాట్లాడుతూ ప్రజల నుండి అందే అర్జీల్లో తక్షణం పరిష్కారం చేయగలిగినవి, కొంత సమయం తర్వాత చేయగలిగినవి వేరువేరుగా లిస్టు తయారు చేయాలన్నారు. డయల్ యువర్ కమిషనర్ కి అందిన ఆర్జీల పరిష్కారానికి విభాగాధిపతులే క్షేత్ర స్థాయి పరిశీలనకు వెళ్లాలన్నారు. అర్జీల పరిష్కార పురోగతిపై కమిషనర్ చాంబర్ కు ఎప్పటికప్పుడు నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. అనంతరం కౌన్సిల్ సమావేశ మందిరంలో పిజిఆర్ఎస్ కార్యక్రమం ద్వారా ప్రజల నుండి అర్జీలు తీసుకొని అధికారులతో మాట్లాడుతూ పిజిఆర్ఎస్ లో ప్రజలు ఇస్తున్న ఆర్జీలను సమగ్రంగా పరిష్కారం చేయాలని, ఆయా ఆర్జీలను ర్యాండమ్ గా క్షేత్ర స్థాయి పరిశీలన చేస్తామన్నారు. అర్జీలు బియండ్ ఎస్ఎల్ఏ లోకి వెళ్లడానికి వీలులేదన్నారు. క్షేత్ర స్థాయి అధికారులు ఆర్జీలను నేరుగా వెళ్లి పరిశీలించి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. పారిశుధ్యం, త్రాగునీటి సరఫరా, రోడ్ల ఆక్రమణ వంటి సమస్యల పరిష్కారం కోసం ప్రజలు జిఎంసి కార్యాలయానికి వస్తున్నారని, అవి స్థానికంగానే పరిష్కారం చేయాలన్నారు. ప్రజల నుండి అందే అర్జీలు, ఫిర్యాదుల నమోదుకి ప్రతి విభాగంలో ప్రత్యేకంగా రిజిస్టర్ ఏర్పాటు చేయాలన్నారు. పరిష్కారం అనంతరం ఫిర్యాదికి సమాచారం తెలియచేయాలన్నారు. సోమవారం నిర్వహించిన పిజిఆర్ఎస్ కు 43 ఫిర్యాదులు అందాయని వాటిలో పట్టణ ప్రణాళిక విభాగం 11, ఇంజినీరింగ్ విభాగం 6, రెవెన్యూ విభాగం 8, ప్రజారోగ్య విభాగం 6, పరిపాలన విభాగం 1, అకౌంట్స్ విభాగానికి సంబందించి 1 ఫిర్యాదు అందాయని, వాటిని నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమం లో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటీ కమిషనర్ డి.శ్రీనివాసరావు, సిహెచ్.శ్రీనివాస్, ఎస్ఈ నాగమల్లేశ్వరరావు, సిపి రాంబాబు, మేనేజర్ బాలాజీ బాష తదితరులు పాల్గొన్నారు.

సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఆన్లైన్ క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడే వారిపై నిఘా : బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి

బాపట్ల,మార్చి24,ప్రభాతవార్త: క్రికెట్ బెట్టింగ్ లకు పాల్పడే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని, వారి పై రౌడీ షీట్స్ తెరవడానికి కూడా వెనుకాడబోమని జిల్లా ఎస్పీ తుషార్ డూడి హెచ్చరించారు.స్థానిక జిల్లా ప్రధానపోలీస్ కార్యాలయంలతో సోమవారం నిర్వహించిన సమావేశంలో జిల్లా ఎస్పీ తుషార్‌డూడి మాట్లాడుతూ బెట్టింగ్ అనేది యువత భవిష్యత్తును ఏ విధంగా ప్రభావితం చేస్తుంది. దాని వలన కలిగే అనర్థాలు, ఎదురయ్యే ఆర్థికపరమైన సమస్యల గురించి విద్యార్థులకు, యువతకు విస్తృత అవగాహన కల్పించవలసిన అవసరం ఉందన్నారు. గతంలో బెట్టింగ్ లకు పాల్పడిన వారిని, పాల్పడడానికి అవకాశం ఉన్నవారిని గుర్తించి వారు మరల బెట్టింగ్ జోలికి వెళ్లకుండా బైండోవర్ చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ఆన్ లైన్ లో రోజుకొక రకమైన బెట్టింగ్ యాప్‌లు అందుబాటులోకి వస్తున్నాయన్నారు. వివిధ ఆఫర్స్ తో బెట్టింగ్ ఫ్రీ అంటూ యువతను ఆకర్షించి వారి జీవితాన్ని నాశనం చేస్తున్నాయన్నారు. ఒకసారి ఆడి చూద్దాం అని సరదాగా మొదలుపెట్టి వీటి బారిన పడిన యువకులు బయటికి రావడమనేది కష్టతరమైన విషయమన్నారు. ఈ బెట్టింగ్స్ కి అలవాటు పడ్డ వాళ్ళు అప్పుల పాలు కావడమే కాకుండా చేసిన అప్పులు తీర్చలేక చివరకు ఆత్మ హత్యలకు పాల్పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఆన్లైన్ బెట్టింగ్ పై నిఘా ఉంచామన్నారు. బెట్టింగ్ ముఠాలు రేపల్లె, చీరాల, అద్దంకి వంటి మరికొన్ని ప్రదేశాలలో వారి కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు సమాచారం ఉందన్నారు. దానికి అనుగుణంగా గతంలో బెట్టింగ్ లు నిర్వహిస్తూ వివిధ పోలీస్ స్టేషన్లలో పట్టుబడిన 39 మంది కదలికలు నిశితంగా గమనిస్తున్నా మన్నారు. చీరాల 1 టౌన్ లో రెండు కేసులలో 11 మంది, రేపల్లె టౌన్ లో ముగ్గురు, వేమూరు పోలీస్ స్టేషన్ పలో 6 గురు, కొల్లూరు పోలీస్ లో ఒకరు, చీరాల టూ టౌన్ లో ఒకరు, వేటపాలెం లో 9 మంది, అద్దంకి లో 8 మందిని గతంలో అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. కొత్తగా ఎవరైనా బెట్టింగ్ లకు పాల్పడే అవకాశం ఉన్న వారి పై నిఘా ఉంచామన్నారు. బెట్టింగ్ కార్యకలాపాలను కట్టడి చేసేందుకు ప్రత్యేక పోలీస్ బృందాలను సిద్ధం చేశామన్నారు. ఐపీఎల్‌లో క్రికెట్ బెట్టింగ్ లు పెట్టడం, చట్ట విరుద్ధమైన ఆటలు ఆడటం నేరమన్నారు. అలాంటి వాటికి పాల్పడిన వాళ్ల, వాటిని నిర్వహిస్తున్న వాళ్లు, చివరకు వాటిని ప్రోత్సహిస్తున్న వాళ్లు సైతం చట్టపరమైన శిక్ష అనుభవించక తప్పదన్నారు. అటువంటి వారి పై రౌడీ షీట్స్ తెరవడానికి కూడా వెనుకాడబోమని ఎస్పీ హెచ్చరించారు. యువత బెట్టింగ్ లకు దూరంగా ఉంటూ తమ ఉజ్వల భవిష్యత్తులో నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకోవాలని ఎస్పీ ఆకాంక్షించారు.క్రికెట్ బెట్టింగ్ లను కట్టడి చేసేందుకు పోలీస్ శాఖ పరంగా చర్యలు తీసుకుంటున్నామని, స్థానిక ప్రజలు కూడా పోలీస్ శాఖకు సహకరించాలని సూచించారు. ఎవరైనా ఆన్లైన్ బెట్టింగ్, క్రికెట్ బెట్టింగ్స్ లకు పాల్పడినా, వాటిని నిర్వహిస్తున్నా వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ కు లేదా టోల్ ఫ్రీ నెంబర్ లు 100,112 లకు కాల్ చేసి సమాచారం అందించాలన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని జిల్లా ఎస్పీ తెలిపారు.

గ్రీవెన్స్‌లో 105 అర్జీలను స్వీకరించిన పల్నాడుజిల్లా కలెక్టర్

నరసరావుపేట, మార్చి 24 ప్రభాతవార్త : ప్రజా సమస్యల పరిష్కారవేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు 105 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చిన అర్జీల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ఒకసారి వచ్చిన అర్జీలు తిరిగి రిపీట్ కాకుండా చూసుకోవాలన్నారు. ప్రతి అర్జీని సమర్పించిన ఫిర్యాదుదారునికి సంతృప్తి పరిచే విధంగా అధికారులు పరిష్కారాన్ని ఇవ్వాలని కలెక్టర్ పి.అరుణ్‌బాబు తెలియజేశారు. అదే విధంగా క్షయరహిత జిల్లాగా మార్చేందుకు ప్రజల సహకారంతో కృషి చేయాలని సూచించారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి అధ్యక్షతన ప్రపంచ టీబీ దినోత్సవ గోడ పత్రికలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సూరజ్‌గనోరే, డిఆర్ఓ మురళీ, ఆర్డీవో మధులత తదితరులు పాల్గొన్నారు.

తూర్పులో రూ.1. 79 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

అన్ని ప్రాంతాల్లో ప్రగతి సాధనే లక్ష్యంగా పనుల నిర్వహణ : ఎమ్మెల్యే నసీర్

గుంటూరు తూర్పు, మార్చి24,ప్రభాతవార్త : గుంటూరు తూర్పు నియోజకవర్గం అభివృద్ధి వికాసం వైపుగా పయనిస్తోందని, ప్రతి ప్రాంతంలో సమాన ప్రగతి సాధించే దిశగా అడుగులు వేస్తున్నామని గుంటూరు తూర్పు

ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అహ్మద్ అన్నారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని శారద కాలనీల 2వ లైన్ నుంచి 20వ లైన్ వరకు సీసీ రోడ్లు, డ్రెయిన్ల అభివృద్ధికి రూ.1.79 కోట్లతో అభివృద్ధి పనులకు సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ గతంలో శారదా కాలనీలో ఎటువైపు చూసిన గుంతల, కదలని మురుగు కాలవలు, చెత్తాచెదారం కనిపించేవని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అన్ని ప్రాంతాలను సమాన స్థాయిలో అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో నివేదికలు సిద్ధం చేశామని తెలిపారు.ఈ మేరకు శారద కాలనీలోని 2వ లైను నుంచి 20వ లైను వరకు శారదా కాలనీ రూపురేఖలు మార్చబోతున్నామని పేర్కొన్నారు. ఇప్పటికే మూడు వంతెనల నిర్మాణం, బొంగరాల బీడు ప్రాంత అభివృద్ధి వంటి పనులు పూర్తి చేశామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ప్రజాప్రయోజకరమైన కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నామని, అన్ని ప్రాంతాల్లో ప్రగతి వెల్లివిరిసేలా ముందుకు వెళుతున్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి మేయర్ సజీల, కార్పొరేటర్ భారతి, మహంకాళి నరసింహారావు, గొల్ల ప్రభాకర్, బాజీ, ఆనంద్, కిషోర్, గౌస్, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

పశ్చిమ నియోజకవర్గంలో తాగునీటి సమస్యకు ప్రత్యేకచర్యలు : ఎమ్మెల్యే మాధవి

గుంటూరు క్రైమ్,మార్చి 24,ప్రభాతవార్త : పశ్చిమ నియోజకవర్గంలో తాగునీటి సమస్య లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోబోతున్నట్లు ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. సోమవారం 21.28వ డివిజన్‌లలో రూ.1.97కోట్లతో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేవారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎండాకాలం,వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని ప్రజలకు ఇబ్బందులు లేకుండా ప్రణాళికలు సిద్ధం చేశామని

ఎమ్మెల్యే తెలిపారు.అదే విధంగా పలు రాజకీయ విమర్శలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవి మాట్లాడుతూ చుట్టు గుంట ఒక బైక్ ఫోరూం వద్ద కల్వర్టు ఏర్పాటుకు గుంతలను గత పాలకులు అష్టవంకరలు తిప్పి పీకలవాగులో కలిపేశారు.దీంతో లోతట్టు ప్రాంతాలు ముంపుకు గురైయ్యాయి.గతంలోనేనే ఈ ప్రాంతంలో పర్యటించినప్పుడు ఈ సమస్యను గుర్తించి పరిష్కార మార్గాలను అన్వేషించగా ఈ లైను పొడిగించడమే పరిష్కారంభావించాను.21వ డివిజన్‌లో దాదాపు రూ.1.26లక్షలతో రెండు కల్వర్టులు,28వ డివిజన్‌లో రూ.71లక్షలతో సిసి రోడ్డు నిర్మించబోతున్నాము.

విడదల రజనికి అన్యాయం జరిగితే న్యాయస్థానానికి వెళ్లాలి : విడదల రజని విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వైసీపీ లేకుండా చేయాలని కూటమి ప్రభుత్వం చూస్తుందని చెప్పడం జరిగింది.దీన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నాము.ఎందుకంటే వైసీపీ లేకుండా చేయాలని ప్రజలు ఏకపక్షంగా నిర్ణయించుకొని 11సీట్లకు పరిమితం చేసిన విషయం విడదల రజిని గుర్తుపెట్టుకుంటే బాగుంటుంది.విడదల రజినీకి అన్యాయం జరిగితే న్యాయస్థానానికి వెళ్లాలి తప్ప,కూటమి ప్రభుత్వం ఎదో అన్యాయం చేసిందని అసత్యప్రచారం చేయడం మానుకోవాలి, నాకు తెలిసి 11సీట్లుకూడా ప్రజా మద్దతుతో గెలవలేదు. దౌర్జన్యాలు చేసి గెలిచినవే,జగన్మోహనరెడ్డి వీధి నాటకాన్ని ప్రజలు గమనిస్తున్నారు.మేము కక్షపూరిత రాజకీయాలకు పాల్పడదలచుకుంటే వైసీపీనేతలు ఎవరు రోడ్లమీద తిరిగేవారు కాదని ఎమ్మెల్యే మాధవి హెచ్చరించారు.కార్యక్రమంలో చిన్నమస్తాన్ వలీ(నన్నే), అప్పారావు యాదవ్,ఎం.ధారా నాయక్,శ్రీకాంత్,మామిడి రామారావు,చెరుకూరి తిరుపతిరావు ,కసుకుర్తి హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

ఒకటిన్నరకేజీ గంజాయి పట్టివేత

పెదకూరపాడు, మార్చి 24 ప్రభాతవార్త : అమరావతి గ్రామంలోని జార్జిబాబు కోళ్ళఫారం సమీపంలో కేజీన్నర గంజాయి పట్టబడింది. ఈ దాడిలో పోలీసులు, తహశీల్దార్ పాల్గొన్నారు. నిందితునిగా ఉన్న తారక నరసింహాచౌదరిని అదుపులోకి తీసుకున్నారు. అతనిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరుస్తున్నట్లు తెలిపారు. ఈ కేసులో మరో నలుగురు పరారీలో ఉన్నారని పోలీస్ అధికారులు తెలియజేశారు. వారి కోసం ప్రత్యేక టీములు గాలిస్తున్నట్లు తెలిపారు.



వాహనం బోల్తాపడి11 మందికి తీవ్ర గాయాలు

సత్తెనపల్లి, మార్చి 24 ప్రభాతవార్త : సత్తెనపల్లి మండలం ధూళిపాళ్ళ లయోలా కళాశాల సమీపంలో సోమవారం రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో 25 మంది ప్రయాణికులు గాయపడ్డారు. వీరిలో 11 మందికి తీవ్ర గాయాలయ్యాయి. నలుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. నాగార్జునసాగర్‌కు వెళ్ళి మొక్కు తీర్చుకొని వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. బాధితులు గుంటూరు సమీపంలోని నల్లపాడు గ్రామానికి చెందినవారుగా పోలీసులు తెలిపారు. ప్రమాదంలో గాయపడిన వారిని సత్తెనపల్లి ఏరియా వైద్యశాలకు తరలించారు. రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

పంజాబ్ నేషనల్ బ్యాంక్
... విశ్వాసానికి మరో పేరు !
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)

CIRCLE SASTRA CENTRE
డి.నెం.9-35, కావూరి టవర్స్, 1వ అంతస్తు, కామయ్య తోపు సెంటర్, కానూరు, విజయవాడ - 520007, ఆంధ్రప్రదేశ్. E Mail: cs8332@pnb.co.in

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తుల కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద **పంజాబ్ నేషనల్ బ్యాంక్, సర్కిల్ శాస్త్ర సెంటర్, విజయవాడ (833200)** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకదారు,సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువుకోవలసిన సెక్షన్ 13 (12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సదరు నోటీసులు అందిన తేది నుండి 60 రోజులలోపు ఆ నోటీసులలో పేర్కొనబడిన మొత్తములను మరియు వాటిపై వడ్డీతో తిరిగి చెల్లించవలసిందిగా క్రింద పేర్కొనబడిన ఋణగ్రహీతలను / హామీదారులను కోరుతూ దిగువ ఉదహరించిన తేదీలలో డిమాండ్ నోటీసులను జారీచేశారు.

ఋణగ్రహీతలు/హామీదారులు సదరు బకాయి సొమ్మును సదరు సమయములోపుగా తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఋణగ్రహీతలకు/హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా ప్రకటించునది ఏమనగా సదరు నిబంధనల ప్రకారం సెక్షన్ 13(4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ సంతకదారు క్రింద సూచించిన తేదీలలో దిగువ వివరించిన **ఆస్తులపై తేది.21-03-2025న స్వాధీనత తీసుకున్నారు.**

ముఖ్యంగా ఋణగ్రహీతలకు/హామీదారులకు/సహకారులకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా హెచ్చరించునదే ఏమనగా సదరు ఆస్తులతో ఏవరు ఎట్టి లావాదేవీలు జరుపరాదు మరియు సదరు ఆస్తులకు సంబంధించిన ఏవిధమైన లావాదేవీలైనా దిగువ పేర్కొనబడిన బాకీల మొత్తములకు మరియు వాటిపై వడ్డీ మరియు ఇతర ఖర్చులకు **పంజాబ్ నేషనల్ బ్యాంక్** వారి ఛార్జీకి లోబడి ఉంటాయి.

SARFAESI చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలకు/హామీదారులకు/తనఖాదారులు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమనకై శ్రద్ధ వహించవలెను.

ఋణ గ్రహీతలు / హామీదార్ల పేర్లు మరియు చిరునామా

1) బ్రాంచ్ పేరు: గుంటూరు-అరండల్‌పేట (111910)
ఎ) ఋణగ్రహీత పేరు మరియు చిరునామా: శ్రీమతి ఐనంపూడి పద్మావతి, భర్త : ఐనంపూడి గణేశ్వరరావు, ఇ.నెం. 8-20-28, 5వ లైన్, సీతా నగర్, కొత్తపేట, గుంటూరు - 522001.చేరిక చిరునామా: శ్రీమతి ఐనంపూడి పద్మావతి, భర్త : ఐనంపూడి గణేశ్వరరావు, ఫ్లాట్ నెం.టి3తో గల ఫ్లాట్, మూడవ అంతస్తు, బ్లాక్ నెం.బి10, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ PMAY (U) - సైనికుల్ జగనన్న నగర్, అడవితెక్కళ్ళపాడు గ్రామం, గుంటూరు - 522018. (A/C No. 111910NT00000234, 0570108600000083)
బి) బకాయిపడిన సొమ్ము : తేది.07-01-2025 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.14,28,448.18 పై (అక్షరాల పద్నాలుగు లక్షల ఇరవై ఎనిమిది వేల నాలుగు వందల నలభై ఎనిమిది రూపాయలు పద్దెనిమిది పైసలు మాత్రమే) + తేది.08.01.2025 నుండి వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి.
సి) డిమాండ్ నోటీసు తేది : 09-01-2025, దినపత్రికలలో ప్రచురించబడిన తేది.17.01.2025
డి) స్థిరాస్తి వివరములు: రిజిస్టర్డు సేల్ డీడ్ నెం.6679/2022, తేది.13.07.2022 మరియు ఎమ్ఓడి నెం.10619/2022, తేది.11.08.2022 ప్రకారం శ్రీమతి ఐనంపూడి పద్మావతి, భర్త : ఐనంపూడి గణేశ్వరరావు గారి పేరున గల ఆస్తి: ఐటమ్ నెం.1: గుంటూరు డిస్ట్రిక్ట్ రిజిస్ట్రేషన్ పరిధిలో, నల్లపాడు సబ్ రిజిస్ట్రేషన్ ఏరియా, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్, సర్వే నెం. 599/1,598/1B,598/2,608/1,609/1B,609/2B,610/2,610/3 and 597/2B, PMAY (U) వై.ఎస్.ఆర్. జగనన్న నగర్, అడవి తెక్కళ్ళపాడు గ్రామం, పెదపలకలూరు హామ్లెట్ లోని మొత్తం ఎ.42.45 సెంట్లు విస్తీర్ణం గల భూమి. హద్దులు : తూర్పు : బ్లాక్ నెం.బి9, ఉత్తరం : 9.00 మీటర్ల రోడ్డు, పడమర : బ్లాక్ నెం.బి11, దక్షిణం : బ్లాక్ నెం.బి7.
ఐటమ్ నెం.2 : గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్, PMAY (U) వై.ఎస్.ఆర్. జగనన్న నగర్, అడవి తెక్కళ్ళపాడు గ్రామం, పెదపలకలూరు హామ్లెట్ వద్ద ఐటమ్ నెం.1 లోని సర్వే నెం. 599/1,598/1B,598/2,608/1,609/1B,609/2B,610/2,610/3 and 597/2B లోని మొత్తం బ్లాక్ ఏరియా 319.61 చదరపు భూమి విస్తీర్ణంలో 19 చదరపు అభివాజ్యపు మరియు అనిర్దేశపు వాటాతో గల బ్లాక్ నెం.బి10 లోని మూడవ అంతస్తు నందు 365 చదరపు (కామన్ ఏరియాలలోని రామాపా వాటాతో సహా) విస్తీర్ణంతో గల నివాస ఫ్లాట్ నె

వివాహిత మృతి

యడ్లపాడు, మార్చి 24, ప్రభాతవార్త : మండల పరిధిలోని బోయపాలెం గ్రామానికి చెందిన వివాహిత వడ్డేపల్లి భార్గవి(25)మృతి చెందిన సంఘటన అదివారం సాయంత్రం చోటుచేసు కుంది. సంఘటనకు సంబంధించి ఎస్సై వి బాలకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం 2018వ సంవత్సరం బోయపాలెం గ్రామానికి చెందిన అశోక్ అనే వ్యక్తితో వివాహం అయిందని, వీరికి ఇరువురు మగ సంతానం ఉన్నారని, మృతురాలు కూలిపనులు, భర్త ట్రాక్టర్ డ్రైవర్గా జీవనం సాగిస్తున్నారని, అయితే మృతురాలు గత కొంత కాలంగా కడుపు నొప్పితో భాధపడుతుందని, విషయాన్ని అమె తల్లి అయిన దుర్గకు తెలిపిన తదుపరి వారి స్వగ్రామం తీసుకోని వెళ్లి అక్కడ అర్ఎంపీ వైద్యుని ద్వారా చికిత్స చేయిస్తుదని, అయితే కడుపు నొప్పి తగ్గకపోవటంతో పలు మార్లు విషయాన్ని తల్లికి ఫోన్ ద్వారా తెలుపుతూ దీనిని తట్టుకోలేకపోతున్నాను నేను చనిపోవాలని ఉందని తెలిపిందన్నారు. చివరికి అదివారం సాయంత్రం సమయంలో ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకొని అత్మహత్యకు పూనుకోవటం జరిగిందన్నారు. సంబంధిత విషయాలన్ని మృతురాలి అడబడుచు భర్త అయిన బాలాజీ మృతురాలి తల్లి దుర్గకు ఫోన్చేసి విషయం తెలపటంతో వెంటనే బంధువులతో కలసి బోయపాలెం గ్రామం విచ్చేసి చూడగా అప్పటికే మృతి చెందినట్లు ఉందన్నారు. మృతురాలి తల్లి ఎరపని దుర్గ ఇచ్చిన ఫిర్యాదు అదారంగా కేసు నమోదుచేయటం జరిగిందన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఆటో డ్రైవర్ మృతి

యడ్లపాడు, మార్చి 24, ప్రభాతవార్త : మండల పరిధిలోని జాతీయ రహదారి బైపాస్ తిమ్మాపురం క్రాసింగ్ వద్ద ప్రమాదంలో అటో డ్రైవర్ బత్తుల వెంగయ్య(23) మృతి చెందిన సంఘటన అదివారం రాత్రి చోటు చేసు కుంది. సంఘటనకు సంబంధించి ఎస్సై వి బాలకృష్ణ వివరిస్తూ గుంటూరు వైపు నుండి ఒంగోలు వైపు వెళుతున్న సమయంలో ముందు వెళుతున్న స్కార్పియో వాహనం వెళుతున్న సమయంలో వెనుక నుండి వెళుతున్న టాటా ఏసీ వాహనం వెనుక నుండి ఢీకొనటం జరిగిందని, అయితే వెనుక వాహనం ఢీకున్న విషయాన్ని తెల్సుకొని స్కార్పియో వాహనం సైడ్ తీసి అపుకొని పరిశీలిస్తున్న తరుణంలో అటోను రోడ్డుపైనే నిలిపి వెంటనే స్కార్పియో వాహనం దారుల వద్దకు వెళ్లిన అటో డ్రైవర్ బత్తుల వెంగయ్య మీరు వాహన స్పీడ్ తగ్గించటం వల్ల వెనుక వాహనం ఢీకున్నదని, వాగ్వాదానికి వెళ్ళి వాగ్వాదం చేస్తూ ఇంతలోనే తన స్వగ్రామం కనిగిరి సమీపంలోని కూచిపూడిపల్లి గ్రామంలోని తన తండ్రికి ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వటం జరిగిందని, అయితే వాగ్వాదం మధ్యలో హడావిడిగా రోడ్డుపైన ఉంచిన తనవాహనం వద్దకు పరుగున వెళుతున్న సమయంలో వెనుకనుండి వచ్చిన గుర్తుతెలియని కారు ఢీకొనటం వల్ల సంఘటనా స్థలంలోనే మృతి చెందటం జరిగిందన్నారు. సమాచారం తెల్సుకొని వెంటనే సంఘటనా స్థలంకు చేరుకొని వివరాలను సేకరించటం జరిగిందన్నారు. సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహించుతున్నామని తెలిపారు. సంబంధిత మృతుడు వెంగయ్య భౌతిక కాయానికి పోస్టుమార్టంకు చిలకలూరిపేట వైద్యశాలకు తరలించి పోస్టుమార్టం నిర్వహించి వారి బందువులకు అప్పగించటం జరిగిందన్నారు. పూర్తిస్థాయిలో విచారణ నిర్వహించుతున్నామని తెలిపారు.

పేకాట స్థావరంపై దాడి

-పోలీసుల అదుపులో 11మంది జూదరులు

యడ్లపాడు, మార్చి 24, ప్రభాతవార్త : మండల పరిధిలోని తుర్లపాడు గ్రామ సమీపంలోని పొలాలలో కోతముక్క అడుతున్న స్థావరంపై సోమవారం సాయంత్రం దాడులు నిర్వహించటం జరిగిందని ఎస్సై బాలకృష్ణ తెలిపారు. ముందస్తు సమాచారంతో సిబ్బందితో కలసి దాడులు నిర్వహించగా ఇందులో 11మందిని అదుపులోకి తీసుకో వటం జరిగిందని, వారి వద్ద నుండి 28200రూపాయలు స్వాదీనం పర్చుకోవటం జరిగిందన్నారు. వీరిపై కేసు నమోదుచేయటం జరుగుతుందన్నారు.

వివాహిత దారుణహత్య

తాడేపల్లి,మార్చి 24,ప్రభాతవార్త : గత రాత్రి కొలనుకొండ వద్ద నిర్మానుష్య ప్రాంతంలో వివాహిత దారుణ హత్యకు గురైంది.మృతురాలు పామర్రుకు చెందిన సజ్జా లక్ష్మీ తిరుపతమ్మగా గుర్తింపు.మృతురాలికి ఇద్దరు పిల్లలు, భర్త మృతి చెందడంతో కుటుంబ పోషణ భారమై క్యాటరింగ్ పనులకు వెళ్తున్న మహిళ, ఆదివారం ఉదయం విజయవాడలో క్యాటరింగ్ పనికి వెళ్తున్నా అని చెప్పి ఇంటినుండి వచ్చిన లక్ష్మీ తిరుపతమ్మ,రాత్రి 8గంటల సమయంలో కొలనుకొండ ముళ్ళపొదల్లో అగంతకుల చేతిలో దారుణహత్యకు గురైన లక్ష్మీ తిరుపతమ్మ.విషయం తెలియడంతో కన్నీరు మున్నీరువుతున్న మహిళ కుటుంబ సభ్యులు,తాడేపల్లి పోలీసుల అదుపులో అనుమానితులు.

భార్యని చంపిన కేసులో భర్తకు జీవిత ఖైదు

బాపట్ల,మార్చి24,ప్రభాతవార్త: మహిళల పై అఘాయిత్యాలకు పాల్పడితే కఠినంగా వ్యవహరిస్తామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి హెచ్చరించారు. చిన్నగంజాం పోలీస్ స్టేషన్ పరిధిలో 2024 జూన్ 6 న జరిగిన హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు, రూ.1600/ నగదు జరిమానా విధిస్తూ ఒంగోలు మూడవ అదనపు జిల్లా సెషన్స్ కోర్టు న్యాయమూర్తి డి.రాములు సోమవారం తీర్పు వెలువరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాపట్ల జిల్లా చిన్నగంజాం గ్రామం మరియు మండలంలోని మహాలక్ష్మీ కాలనీ లో నివాసం ఉండే కత్తి శ్రీను (32 సం) కు తన భార్య అయిన కత్తి దుర్గ (30సం) తో మనస్పర్థలు ఉన్నాయి. అందువలన ఆమె తన భర్తతో విభేదించి తన పుట్టింటింలో తన తల్లి తండ్రులు మల్లవరపు అంజయ్య,రాఘవమ్మలతో కలిసి తన బిడ్డలతో నివసిస్తుంది.ఈ మనస్పర్థలు మనసులో పెట్టుకొని 2024 జూన్ 6 న ఉదయం 11.00 గంటల సమయంలో కత్తి శ్రీను చెట్లు నరికే కత్తితో ఆమె ఉన్న ఇంటిలోకి ప్రవేశించాడు.ఆమెతో గొడవ పెట్టుకొని మేడమీద, భుజాల మీద కత్తితో దాడి చేశాడు. ఆమె తీవ్ర రక్త గాయాలతో అక్కడే చనిపోయినది. ఈ ఘటన పై మృతురాలు దుర్గ తల్లి మల్లవరపు రాఘవమ్మ ఇచ్చిన పిర్యాదు మేరకు చిన్నగంజాం పోలీస్ స్టేషన్ నందు కేసు నెంబర్ 101/2024 యు,ఎస్ 452, 498ఎ, 302 ఐపిఎస్ గా అప్పటి చిన్నగంజాం పోలీస్ స్టేషన్ ఎస్.ఐ ఎమ్. శ్రీనివాస రావు కేసు నమోదు చేశారు.నేరం జరిగిన 9 నెలలోనే అతి తక్కువ కాలంలో నిందితుడికి యావజ్జీవ కఠిన కారాగార శిక్ష పడే విధంగా చర్యలు తీసుకొని, సరైన సాక్ష్యాధారాలు కోర్ట్ లో ప్రవేశపెట్టి సమర్థవంతంగా ట్రయల్ మానిటరింగ్ చేసి నిందితుడు శిక్షించబడటంలో క్రియాశీలక పాత్ర పోషించిన అప్పటి ఇంకొల్లు సీఐ బత్తుల శ్రీనివాస రావు, ప్రస్తుత ఇంకొల్లు సీఐ రమణయ్య, చిన్నగంజాం పోలీస్ స్టేషన్ ఎస్సై ఎస్.రమేష్, కోర్టు కానిస్టేబుల్స్ నాగేశ్వర రావు లను, కోర్ట్ లైజనింగ్ హెడ్ కానిస్టేబుల్ వై. శ్రీనివాసరావు లను బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి ప్రత్యేకంగా అభినందించారు.

కుడి కాలువలో యువకుడి మృతదేహం లభ్యం

మాచర్ల, మార్చి 24 ప్రభాతవార్త: మాచర్ల మండలం జమ్ములమడక సమీపంలోని బొంబాయి కంపెనీ నాగార్జునసాగర్ కుడి కాలువలో ఆదివారం యువకుడు గల్లంతైన సంఘటన స్థానికంగా కలకలం రేపింది. వివరాల్లోకి వెళితే రెంటచింతల మండలం పాలువాయి గ్రామానికి చెందిన తురక కోటేశ్వరరావు తాగునీటి కోసం కుడి కాలువ వద్దకు వెళ్లి కాలు జారడంతో నీటి ఉధృతికి కొట్టుకుపోయాడు. గల్లంతైన కోటేశ్వరరావు కోసం గాలింపు చర్యలు చేపట్టారు. సోమవారం మంచికల్లు సమీపంలోని బుగ్గవాగు వద్ద మృతదేహం లభ్యమైంది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ధ్యాన ఆత్మజ్ఞాన శిక్షణా శిబిరం

సత్తెనపల్లి, మార్చి 24 ప్రభాతవార్త : పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీ మూమెంట్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి కళ్యాణ మండపంలో మొదటి రోజు శిక్షణ జరిగింది. ధ్యానం చేయడంలో మెళకువలను తెలియజేశారు. ప్రతి రోజూ 15 నిమిషాలు ధ్యానం చేస్తే అద్భుతంగా ఉంటుందని శిక్షకులు తటవర్తి రాజ్యలక్ష్మి తెలియజేశారు. కార్యక్రమంలో సభ్యులు పాల్గొన్నారు.

విధుల్లో నిరక్ష్యంగా ఉండే వారిపై కఠిన చర్యలు : నగర కమిషనర్

గుంటూరు కార్పొరేషన్,మార్చి24,ప్రభాతవార్త : గుంటూరు నగరపాలక సంస్థ పరధిలో పారిశుధ్య మెరుగు కోసం ప్రత్యేక దృష్టి సారించామని, అధికారులు, కార్యదర్శులు పనితీరు మార్చుకొని ఎక్కడా ఫిర్యాదులు లేని విధంగా కృషి చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఐఏఎస్ స్పష్టం చేశారు. సోమవారం కమిషనర్ యాదవుల బజార్, ఆనందపేట, అలీ నగర్, సూర్య నగర్, కబాడీ గూడెం, ఎల్ఆర్ కాలనీ తదితర ప్రాంతాల్లో పర్యటించి, అభివృద్ధి, పారిశుధ్య పనులను పరిశీలించి సంబందిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ప్రజారోగ్య విభాగం కీలకమని, విభాగ పటిష్టత కోసం ప్రత్యేక దృష్టి సారించామన్నారు. ఇప్పటికే కార్మికుల రేషనైజేషన్, అవసరమైన సామాగ్రి, వాహనాలు కేటాయించామన్నారు.అయినప్పటికీ కొందరు అధికారులు, కార్యదర్శులు నిరక్ష్యంగా ఉన్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. విధుల్లో నిరక్ష్యంగా ఉండేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆనందపేట రోడ్ లోని క్రిస్టియన్ బరియల్ గ్రౌండ్ వద్ద చెత్త కుప్పలు ఉండడం గమనించి, సంబందిత శానిటరీ ఇన్స్పెక్టర్, కార్యదర్శులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. చెత్త కుప్పలను వెంటనే తొలగించి, చెత్త వేయకూడదని బోర్డ్ ఏర్పాటు చేయాలని, చుట్టు పక్కల ప్రాంతాల్లో నూరు శాతం ఇంటింటి చెత్త సేకరణ చేయాలన్నారు. సదరు ప్రాంతంలో బిటి రోడ్ నిర్మాణంకు చర్యలు తీసుకోవాలని డిఈఈని ఆదేశించారు. అలీ నగర్ స్థానికుల ఫిర్యాదు మేరకు డ్రైన్ల పరిశీలించి సచివాలయ కార్యదర్శుల పర్యవేక్షణ లోపంపై అసహనం వ్యక్తం చేశారు. కార్మికులు ఉదయం ఇంటింటి చెత్త సేకరణ, మధ్యాహ్నం డ్రైన్లు శుభ్రం చేస్తే సమస్యలు ఉండవన్నారు. కార్మికులు, కార్యదర్శులు నిర్దేశిత సమయంలో విధుల్లో ఉండాలన్నారు. యాదవ బజార్ లోని మున్సిపల్ శ్రీ కృష్ణ కళ్యాణ మండపాన్ని పరిశీలించి, గత 3 ఏళ్ల ఆదాయ వివరాల రిపోర్ట్ ఇవ్వాలని డిసిని, మండపం అవుట్ సైడ్ ఫ్లోర్ ఏర్పాటు చేయాలని డిఈఈని, పారిశుధ్య పనులు చేపట్టాలని శానిటరీ ఇన్స్పెక్టర్ని ఆదేశించారు. అనంతరం అలీ నగర్ లోని ఆంజనేయ ప్రసాద్ నివాసంలో కిచెన్ గార్డెన్ ని పరిశీలించి, ప్రతి ఒక్కరూ తమ ఇంటికి అవసరమైన కూరగాయలు, ఆకుకూరలను ఇంటిలోనే పండించుకుంటే ఆరోగ్యంగా ఉంటారన్నారు. ప్రసాద్ ఇంటి ఆవరణ మొక్కలతో నిండి ఎంతో ఆహ్లాదంగా ఉందన్నారు. పర్యటనలో కార్పొరేటర్లు ఆబీద్ బాష, మీరావలి, డిఈఈ నాగ భూషణం, ఎస్ఎస్ రాంబాబు, టిపిఎస్ లక్ష్మణ స్వామి, ఏఈ రవి కిరణ్, పి.వెంకటేశ్వరరావు, శానిటరీ ఇన్స్పెక్టర్ భాస్కర్, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

అట్టడుగు వర్గాల ఆర్థిక పరిపుష్టి కోసమే పి-4 : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

చిలకలూరిపేట,మార్చి24,ప్రభాతవార్త: కూటమి ప్రభుత్వం ఉగాదినాడు ప్రారంభించబోయే పి4 విధానంతో పేదల జీవితాలు ఆర్థికంగా బాగుపడతాయని, అట్టడుగు వర్గాల ఆర్థిక పరిపుష్టికోసమే దేశంలో ఏక్కడా లేని నూతన విదానాన్ని రాష్ట్రంలో ప్రారంభించబోతున్నారని మాజీమంత్రి, స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. సోమవారం పట్టణంలోని 36,37 వార్డులలో అధికారులు, కౌన్సిలర్లతో కలసి పి4 విధివాధానాలకు సంబందించిన వార్డు సభలలో ముఖ్యఅతిధిగా ప్రత్తిపాటి పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా పి4 లబ్దిదారుల కుటంబాల ఎంపికను ఆయన స్వయంగా పరిశీలించారు. పూర్టు రిచ్ విధానం అంటే పేదలను ధనికులను చేయటమేనని, దానికోసం ఆర్థికంగా స్థితిమంతులైన వారు పేదవర్గాలకు అవసరమైన విద్య, వైద్యం, ఉపాధి కల్పనకు తమవంతు సహాయసహకారాలు అందించాలని ప్రత్తిపాటి కోరారు. ప్రతి కౌన్సిలర్ తమ తమ వార్డులలోని పేద కుటుంబాల పూర్తి సమాచారం సేకరించాలని అన్నారు. అదే వార్డులో ఉండే ధనికులు, పారిశ్రామికవేత్తలు, సామాజిక భాద్యత ఉన్నవారికి తెలియచేసి వారి సహాయసహకారాలు పేద కుటుంబాలకు అందేలా చూడాలని ప్రత్తిపాటి సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ పి శ్రీహరిబాబు, మున్సిపల్ వైస్ చైర్మన్ కొలిశెట్టి శ్రీనివాసరావు, టిడిపి నాయకులు షేక్ కరిముల్లా, పఠాన్ సమద్ఖాన్, మద్దుమాల రవి, మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

బేస్‌బాల్ యూనివర్శిటీ పోటీలకు ఎంపికైన ఎంఏఎం పిజీ కళాశాల విద్యార్థులు

నరసరావుపేట, మార్చి 24 ప్రభాతవార్త : బేస్‌బాల్ జాతీయస్థాయి యూనివర్శిటీ పోటీలకు ఎంఏఎం పిజీ కళాశాల విద్యార్థులు ఎంపికయ్యారు. ఆచార్య నాగార్జున యూనివర్శిటీ ఇంటర్ కళాశాల టోర్నమెంట్ ఆర్‌విఆర్ జెసి కళాశాలలో ఈ నెల 21,22 తేదీలలో జరిగిందని ఛైర్మన్ ఎం.ఆర్.శేషగిరిరావు తెలియజేశారు. ఆ పోటీలలో తమ విద్యార్థులు మూడవ స్థానంలో నిలిచారని కళాశాల డైరెక్టర్ దరువూరి శ్రావ్య తెలిపారు. పిజి విద్యార్థులు చదువుతో పాటు ఆటల్లో రాణిస్తున్నారని తెలియజేశారు. సంజయ్, సాగర్ అనే తమ విద్యార్థులు పంజాబ్‌లో జరిగే యూనివర్శిటీ పోటీలకు ప్రాతినిధ్యం వహిస్తారని డైరెక్టర్ దరువూరి శ్రావ్య తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రామారావు, నవీన్, సితార పాల్గొన్నారు.

ఎన్ఇసిలో సినీనటుల సందడి

నరసరావుపేట టౌన్, మార్చి 24 ప్రభాతవార్త : నరసరావుపేట ఇంజనీరింగ్ కళాశాలలో సినీనటులు సోమవారం సందడి చేశారు. లవ్ యువర్ ఫాదర్ పేరుతో చేసిన సినిమా ప్రమోషన్‌లో భాగంగా చిత్ర బృందం సభ్యులు విద్యార్థులను కలిశారు. హీరో హీరోయిన్స్ శ్రీహర్ష, కషిక కపూర్, ప్రముఖ గాయకుడు ఎస్పీ చరణ్ ఈ సినిమాలో ముఖ్య పాత్రలో నటిస్తున్నారని తెలిపారు. ఏప్రిల్ 4వ తేదీన సినిమా విడుదల అవుతుందని హీరో శ్రీహర్ష తెలిపారు. తండ్రి కొడుకుల మధ్య ఉండే అనుబంధంపై ఈ సినిమా రూపొందించామన్నారు. ప్రతి ఒక్కరూ సినిమాను చూసి విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నటులు బంటి, శ్రీకర్ పాల్గొన్నారు. కళాశాల సెక్రటరీ మిట్టపల్లి రమేష్ చిత్ర బృందాన్ని అభినందించారు.

ఒయాసిస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

చిలకలూరిపేట,మార్చి24,ప్రభాతవార్త: ప్రముఖ స్వచ్ఛందసేవా సంస్థ ఒయాసిస్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని కెజె ఆసుపత్రినందు సోమవారం ఉచిత రక్తహీనత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శిబిరంలో పాల్గొన్న వారందిరకి రక్త పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఒయాసిస్ సంస్థ అధ్యక్షురాలు, చిలకలూరిపేట నియోజకవర్గ మాజీ శాసన సభ్యురాలు డాక్టర్ కందిమళ్ల జయమ్మ మాట్లాడుతూ ఈ మద్యకాలంలో ప్రతి ఒక్కరూ, ముఖ్యంగా యువత ఫాస్ట్‌ఫుడ్‌కు అలవాటుపడి, మంచి పౌష్టిక విలువలు కలిగిన ఆహారం తీసుకోవడంలేదని అన్నారు. ఈ కారణంగావారు రక్తహీనతకు గురవుతున్నా రని, రక్తహీనత ఉంటే శరీరంలో మార్పులు ఎలా ఉంటాయో, రక్తహీనత లక్షణాలు, బాధలు గురించి, ఏ ఆహారంలో ఐరన్ ఉంటుంది అనే విషయాలను ఆమె వివరించారు. ఈ శిబిరంలో ఒయాసిస్ సంస్థ ప్రధాన కార్యదర్శి కరణం విజయలక్ష్మీ, షేక్ అదిర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శుల ఎంపిక

నరసరావుపేట, మార్చి 24 ప్రభాతవార్త : నరసరావుపేట డి స్ట్రిబ్యూటర్స్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులుగా తాళ్ళ వెంకట కోటిరెడ్డి, చేగు వెంకటేశ్వరరావులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసోసియేషన్ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. సభ్యుల సమస్యల పరిష్కారానికి తమవంతు ప్రయత్నం చేస్తామన్నారు. అదే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా మెడికల్ డిస్ట్రిబ్యూటర్స్ ఎదుర్కొనే సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి చేయూతనిస్తామని తెలిపారు. కార్యక్రమంలో తమను ఏకగ్రీవంగా ఎన్నుకున్న సభ్యులకు అధ్యక్ష, కార్యదర్శులు తాళ్ళ వెంకట కోటిరెడ్డి, చేగు వెంకటేశ్వరరావులు కృతజ్ఞతలు తెలిపారు.

ఎడ్లబల ప్రదర్శన పోటీల ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్సీ

తెనాలి, మార్చి 24 (ప్రభాతవార్త) : స్థానిక మార్కెట్ యార్డులో జరగబోయే ఎడ్లబల ప్రదర్శన ఏర్పాట్లను మాజీ మంత్రి, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్, తెలుగుదేశం పార్టీ నాయకులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలపాటి శివరామకృష్ణయ్య మెమోరియల్ ట్రస్టు పేరున మార్కెట్ యార్డులో ఈనెల 29నుంచి ఏప్రియల్ 4వరకు ఎడ్లబల ప్రదర్శన జరిగే ప్రారంభ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ అయ్యన్న పాత్రుడు వస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. 2011నుంచి దిగ్విజయంగా ఎడ్లబల ప్రదర్శన, పాల ప్రదర్శన మాజీ మంత్రి కృష్ణ, గుంటూరు ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ తెలియజేశారు. అదే విధంగా కూటమి ప్రభుత్వం ఏర్పాటు అవ్వటం ప్రజలు సంతోషంగా ఉన్న పరిస్థితుల్లో ఎడ్లబల ప్రదర్శన పండుగ వాతావరణంలో జరుగుతాయని, వ్యవసాయం, సాంకేతిక పనిముట్లు, హార్టికల్చర్ షాప్‌లు, మెడిసిన్ మొక్కలు, పశు ప్రదర్శన, ఎగ్జిబిషన్ జరుగుతుందని, ఈ ఎడ్లబల ప్రదర్శనకి అధిక సంఖ్యలో రాష్ట్రం నలుమూల నుండి ఈ ప్రదర్శనలో ఎడ్ల పాల్గొనటం జరుగుతుందని రైతులకు ఈ బల ప్రదర్శన ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆయన తెలిపారు. అదే విధంగా ఎడ్లబల ప్రదర్శన పెద్ద పండుగ వాతావరణంలో కార్యక్రమం జరుగుతుందని ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు అవ్వాలని, ఎడ్లబల ప్రదర్శనకి ఎంపీలు, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ ఛైర్మన్‌లు ప్రముఖులు కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొంటారని ఆయన తెలిపారు. మాజీ మంత్రి కృష్ణా, గుంటూరు జిల్లాల ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ వెంట టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

భగత్‌సింగ్ ఆశయ సాధనకు నేటి యువత కృషి చేయాలి

వినుకొండ,మార్చి24,ప్రభాతవార్త: దేశం కోసం 23 ఏళ్ల వయస్సులోనే ప్రాణాలు కోల్పోయిన భగత్‌సింగ్ నేటి యువతకు ఆదర్శనీయులని సిపిఐ జిల్లా కార్యదర్శి మారుతీ వరప్రసాద్ అన్నారు. భగత్‌సింగ్,రాజ్‌గురు,సుఖదేవ్ త్యాగాలను గుర్తు చేసుకుంటూ స్థానిక శివయ్య స్తూపం సెంటర్ నందు వర్ధంతి సభ సోమవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మారుతీ వరప్రసాద్, బూదాల శ్రీనివాసరావు తదితర నాయకులు మాట్లాడారు. దేశం కోసం భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌లు చేసిన త్యాగాలు మరువలేనివని నేటి యువత వాటిని స్ఫూర్తిగా తీసుకొని పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు సీపీఐ నిరంతరం పోరాడుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు, యువజన సంఘం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఏఎన్‌యు జట్టుకు ప్రభుత్వ డిగ్రీ కాలేజి విద్యార్థి ఎంపిక

వినుకొండ,మార్చి24,ప్రభాతవార్త: స్థానిక గంగినేని ప్రభుత్వ డిగ్రీ కాలేజి విద్యార్థి బోధనం శ్రీను ఆచార్య నాగార్జున యూనివర్శిటి బేస్‌బాల్ జట్టుకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ కె. శ్రీనివాసరావు ఒక పత్రికా ప్రకటన ద్వారా సోమవారం తెలియజేశారు. ఈ నెల 20,21 తేదిల్లో చోడవరం ఆర్‌విఆర్‌జెసి ఇంజనీరింగ్ కాలేజి నందు జరిగిన అంతర్ కళాశాలల బేస్‌బాల్ పోటీల్లో పాల్గొని సత్తా చాటి ఎంపికైనట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కాలేజి అధ్యాపకబృందం విద్యార్థి శ్రీను అభినందించి క్రీడల్లో మరింత రాణించాలని ఆకాంక్షించారు.

క్షయ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

వినుకొండ,మార్చి24,ప్రభాతవార్త: ప్రపంచ టిబి దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ వైద్యశాల ఆవరణ నందు మానవహారం, ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. పిపి యూనిట్ ఎంఓటిసి డాక్టర్ సౌమ్య మాట్లాడుతూ ప్రజలు క్షయ వ్యాది పట్ల అప్రమత్తంగా వ్యవహించాలన్నారు. దగ్గు, జ్వరం, బరువు తగ్గడం లక్షణాలు ఉన్నవారు కళ్ళె పరీక్షలు చేయించుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌పి యుపిహెచ్‌సి ఆశాలు, ఏఎన్ఎంలు, డాక్టర్స్ హనుమాన్‌నగర్ యూపిహెచ్‌సి సిబ్బంది, వినుకొండ సిహెచ్‌సి డాక్టర్స్, ఏఎన్ఎంలు, వినుకొండ సిహెచ్‌సి సూపరింటెండెంట్, అబ్దుల్ రజాక్, సౌమ్య సుధా, స్రవంతి, ఎస్కే సుభాని ఎన్. రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. తదితరులు పాల్గొన్నారు.

రేషన్ దారుల ఇకెవైసీ గడువు 31తో ముగియనున్నది : తహశీల్దార్

యడ్లపాడు, మార్చి 24, ప్రభాతవార్త : మండల పరిధిలోని అన్ని గ్రామాలలోని రేషన్ కార్డు లబ్దిదారులు తమ కార్డు పరిధిలో ఉన్న సభ్యులకు సంబంధించి ఇకెవైసీ తప్పని సరిగా నమోదు చేసుకోవాలని, ఇప్పటికే నమోదు అయిన వారు కాకుండా ఇంకా మిగిలిన వారి వివరాలు తెల్సుకొని తప్పనిసరిగా ఈ నెల 31వ తేది లోపు నమోదు చేయించుకోవాలని, అలా నమోదు కాని వారికి తదుపరి మాసంలో రేషన్ అందదని తహశీల్దార్ విజయశ్రీ తెలిపారు. ఈ సందర్భంగా కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో వివరిస్తూ మండల పరిధిలోని మొత్తం 49157మంది రేషన్ కార్డులలోని సభ్యులు ఉన్నారని, ఇందులో ఇప్పటి వరకు 43853మందికి ఇకెవైసీ నమోదు అయ్యిందని, మిగిలిన 5344మంది ఉన్నారని, ఇందులో సుమారు 800మంది వరకు నమోదు చేయటం జరిగిందని, మిగిలిన వారి వివరాలు స్థానిక విఆర్‌వోలు, సంబంధిత రేషన్ డీలర్ల వద్ద పేర్లు ఉన్నాయని, అధార్ అప్‌డేట్ అయి ఉంటే స్థానిక డీలర్ వద్ద ఇకెవైసీ చేయించుకోవచ్చునని, లేని వారు వెంటనే ఎంపీడివో కార్యాలయంలో ఏర్పాటుచేస్తున్న అధార్ సెంటరులో అధార్ అప్‌డేట్ చేయించుకొని తదుపరి ఇకెవైసీ చేయించుకోవాలని, ఇందుకు సంబంధించి గ్రామాలలో వివిధ రకాలుగా ప్రచారం నిర్వహించటం జరిగిందన్నారు. ఈ అవకాశాన్ని జారవిడుచుకుంటే తదుపరి రేషన్ అందదని, అంతేకాకుండా ప్రభుత్వం ప్రవేశ పెట్టే వివిధ పథకాలకు అర్హత కోల్పోతారని కావున ఈ అవకాశాన్ని సద్వినియోగ పర్చుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడివో హేమలతాదేవి పాల్గొన్నారు.

మహిళా పారిశ్రామిక వ

అవినీతి చేయనపుడు రాయభారాలు ఎందుకు

మాజీమంత్రి రజినినీ ప్రశ్నించిన ప్రత్తిపాట

చిలకలూరిపేట,మార్చి24,ప్రభాతవార్త: తప్పు చేయనపుడు, అవినీతికి పాల్పడనప్పుడు ఎందుకు ఉలికిపడుతున్నారో, రజిని అవినీతిపై హైకోర్టుకు వెళ్లినవారికి డబ్బులు ఎందుకు వెనకకు

ఇచ్చారో, స్వంతపార్టీవారే ఎందుకు హైకోర్టుకు వెళ్లారనే ఆలోచనకూడా లేకుండా మీడియా ముందుకు వచ్చి ఏదేదో మాట్లాడితే సరిపోతుందా అని మాజీమంత్రి రజినిని ప్రత్తిపాటి ప్రశ్నించారు. సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చిలకలూరిపేట నియోజకవర్గంనుంచి సోమేపల్లి సాంబయ్య ఆరుసార్లు, తాను ఆరుసార్లు పోటీ చేశామని, ఎవరైనా,ఎప్పుడైనా సరే, స్వంతపార్టీవారు మాపై హైకోర్టును ఆశ్రయించారా అని ప్రత్తిపాటి ప్రశ్నించారు. అవినీతి మంత్రిగా ముద్రపడిన వ్యక్తిపై రాష్ట్రంలో ఎవరిపై లేనన్ని ఆరోపణలు ఎందుకు వచ్చాయో ఆమె ఆలోచించుకోవాలని ప్రత్తిపాటి అన్నారు. అవినీతి ఆరోపణలు రాబట్టే స్వంతపార్టీవారే గత ఎన్నికలలో ఆమెను గుంటూరు పంపించారని, ఇక్కడ ప్రజలు మర్చిపోయారని మరలా తిరుగుటపా చేశారని ప్రత్తిపాటి తెలిపారు.

నిజాయితీపరుడైన యంపిపై పిచ్చిప్రేలాపనలు పేలితే సరిపోతుందా : చేయాల్సిందంతా చేసి ఇప్పుడు మైకులముందుకు వచ్చి యంపి కృష్ణదేవరాయలపై పిచ్చి ప్రేలాపనలు పేలుతున్నారని, పూనకం వచ్చినట్లు మాట్లాడితే ప్రజలు నమ్మరని ప్రత్తిపాటి తేల్చిచెప్పారు. చేసిన తప్పులు కడుక్కోవడానికి జీవితం సరిపోదని, ఆమెచేసిన తప్పులపై ఇంకా స్వంతపార్టీవారే తేల్చుకోవడానకి క్యూలో ఉన్నారని ప్రత్తిపాటి స్పష్టం చేశారు. వారిని, వారి కుటుంబాన్ని, సిబ్బందిని ఎవరిని వదిలిపెట్టటానికి సిద్ధంగా లేరని అన్నారు. గతంలో చంద్రబాబును ఉద్దేశించి మాట్లాడిన మాటలు ప్రజలు ఇంకా మర్చిపోలేదని అన్నారు. అధికార గర్వంతో చేసిన అరాచకాలు, దుర్మార్గాలకు ఇంకా సానుభూతి వస్తుందనుకుంటే కుదరదని, మాజీమంత్రిని ఎప్పుడెప్పుడు అరెస్ట్‌చేస్తారా అని రాష్ట్ర ప్రజలంతా ఎదురుచూస్తున్నారని ప్రత్తిపాటి తేల్చిచెప్పారు. తప్పు చేయకుంటే అవినీతి లేకుంటే డబ్బులు ఎందుకు తిరిగి ఇస్తున్నారో, రాయభారాలు ఎందుకు చేస్తున్నారని ప్రత్తిపాటి ఆమెను ప్రశ్నించారు. నియోజకవర్గంలో వైసిపి సోషల్‌మీడియా ముసుగులో అసభ్య ప్రచారానికి తెరలేపి, విషప్రచార సంస్కృతి తీసుకువచ్చింది మీరుకాదా? చేసిన దుష్ప్రచారాన్ని ఇప్పటికి ప్రజలు మర్చిపోలేదని అన్నారు. వారు చేసిన అవినీతిని రూపాయితో సహ కక్కించేవరకు కూటమి ప్రభుత్వం వదిలిపెట్టదని అన్నారు. ఐటిడిపి కో ఆర్డినేటర్ పిల్లి కోటి వ్యవహారంలో చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని చంద్రబాబు ఏనాడో చెప్పారని ప్రత్తిపాటి ఈ సందర్భంగా వివరించారు. తప్పు చేయకపోతే, అవినీతికి పాల్పడకపోతే దోచుకున్న డబ్బులు ఎందుకు వెనక్కి ఇచ్చారో తేల్చిచెప్పాలని అన్నారు. క్రషర్ వారితో రాయబారాలు ఎందుకు చేశారో కూడా ప్రజలకు తెలియచేయాలని అన్నారు. తన వద్దకే మనుషులను పంపారని,స్వయంగా యంపి లావు చెప్పిన సంగతి ఈ సందర్భంగా ప్రత్తిపాటి చెప్పారు.చేసిన తప్పులకు ఎంతటివారైనా మూల్యం చెల్లించుకోవలసినదేనని, చట్ట ప్రకారం శిక్ష అనుభవించవలసినదేనని ప్రత్తిపాటి తేల్చిచెప్పారు.

ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించిన పల్నాడుజిల్లా ఎస్పీ

నరసరావుపేట క్రైం, మార్చి 24 ప్రభాతవార్త : పల్నాడు జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం వివిధ మండలాల నుండి వచ్చిన ప్రజల నుండి ఎస్పీ కె.శ్రీనివాసరావు ప్రజా సమస్యల పరిష్కారవేదిక కార్యక్రమంలో అర్జీలు స్వీకరించారు. కుటుంబ, ఆర్థిక సమస్యలకు సంబంధించి 80 ఫిర్యాదులు

అందాయి. రావిపాడు గ్రామానికి చెందిన దిలీప్‌కుమార్‌కు కెమేరా అద్దెకు ఇస్తానని చెప్పి సాగర్‌బాబు అనే వ్యక్తి ఆన్‌లైన్‌లో పరిచయమై అతని వద్ద నుండి రూ.33 లక్షలను ఆన్‌లైన్‌లో తీసుకొని మోసం చేశారు. కారుమంచి గ్రామానికి చెందిన వీరబ్రహ్మం ఫిర్యాదుదారుని నుండి బంగారం తీసుకొని ఇవ్వడం లేదు. అల్లూరివారి పాలెం గ్రామానికి చెందిన వెంకటేశ్వరరావు తన ఫిర్యాదులో తాను క్రెడిట్‌కార్డు పేరుతో మోసపోయినట్లు తెలిపారు. దాచేపల్లి మండలానికి చెందిన అంజలి తాను తీసుకున్న అప్పుకు ఎక్కువ వడ్డీ కట్టమని వేధిస్తున్నారని ఫిర్యాదు చేశారు. ఆయా ఫిర్యాదులపై పోలీసులు తగిన విధంగా స్పందించి పరిష్కారం చేయాలని ఎస్పీ కె.శ్రీనివాసరావు ఆదేశాలిచ్చారు.

నేషనల్ హైవేను రైతులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేయాలి : ఎమ్మెల్యే చదలవాడ

నరసరావుపేట టౌన్, మార్చి 24 ప్రభాతవార్త : నేషనల్ హైవే ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు సోమవారం జాయింట్ కలెక్టర్ సూరజ్‌గనోరేకు వినతిపత్రాన్ని అందజేశారు. రైతుల

సమస్యలను తెలియజేశారు. అమరావతి - అనంతపురం నేషనల్ హైవే ప్రాజెక్ట్‌కు సంబంధించి నాలుగు లైన్ల రోడ్డు విస్తరణలో భాగంగా సేకరించే భూమి ఒక వైపున మాత్రమే తీసుకోవడం వలన సమస్యలు ఉన్నాయన్నారు. బలహీన వర్గాలకు చెందిన నివాస గృహాలు పోతాయన్నారు. మంచినీటి చెరువులు, పురాతన దేవాలయాలు, పంట పొలాలు, అనాథ పిల్లల హాస్టల్, ఎస్సీ, ఎస్టీ, బిసి స్మశానవాటికలు కోల్పోతున్నారని వివరించారు. డివైడర్ లేనందువలన రెండు వైపులా సమానంగా భూమి తీసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు కోరారు.

పట్టణంలో స్వచ్ఛఆంధ్రాలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ...

పట్టణంలోని ఎన్జీవో కాలనీలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి స్వచ్ఛఆంధ్రా కార్యక్రమాన్ని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యక్రమం ఎంతో ఉన్నతమైందని తెలిపారు. 25వ వార్డు పరిధిలో చేసే కార్యక్రమాలకు స్థానికులతో పాటు విద్యార్థులు తమవంతు సహకారం అందించి స్వచ్ఛ ఆంధ్రాను విజయవంతం చేశారన్నారు. విద్యార్థులు చిన్నతనం నుండే ఇటువంటి కార్యక్రమాల్లో పాల్గొని సమాజ సేవలో భాగస్వాములుగా ఉండాలన్నారు.

సబ్సిడీ రుణాలు పంపిణీ

కర్లపాలెం,మార్చి24,ప్రభాతవార్త: ప్రతి మహిళా లక్షాధికారిని చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ అన్నారు.సోమవారం కర్లపాలెం మండలం స్థానిక పంచాయతీ ఆఫీస్ నందు జరిగిన గ్రామసభలో స్థానిక బాపట్ల శాసనసభ్యులు వేగేశ న నరేంద్ర వర్మ చేతుల మీదుగా (పీఎం అజయ్,) ప్రధానమంత్రి అనుచిత జాతి అభ్యుదయ యోజన పథకం తాలూకు 5 లక్షల రూపాయల జీవనోపాది సబ్సిడీ రుణాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం గురించి వారు మాట్లాడుతూ ఏపీ షెడ్యూల్ కాస్ట్ కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్, ప్రధానమంత్రి అనుచిత జాతి అభ్యుదయ యోజన పథకం ప్రభుత్వ అమలు చేస్తున్న 100 రోజుల ప్రణాళికలో భాగంగా వెనుకబడిన మహిళా సంఘాల్లోని ఎస్సీ కుటుంబాలకు జీవనోపాధిని మెరుగుపరిచి కుటుంబ ఆదాయం నెలకు రు.10,000 మించే విధంగా ప్రోత్సహించి ప్రతి మహిళా లక్షాధికారిని చేయడమే ప్రధాన లక్ష్యంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రధాన ధ్యేయమని ఈ పథకం 50 సబ్సిడీ ద్వారా చిల్లర కొట్టు నిమిత్తం లక్ష రూపాయలు ఇవ్వడం జరుగుతుంది ఇందులో రు.50000 ఎస్సీ కార్పొరేషన్ సబ్సిడీ రు.40,000 రాష్ట్రీయ పేదరిక నిర్మూలన సంస్థ నుండి ఉన్నతి నుండి రుణం గాను రు.10000 లబ్దిదారిని మార్జిన్ మనీ ద్వారా ఈ పథకాన్ని అమలు చేయడం జరుగుతుంది వివరించారు వీరిని రుణంతో సరిపెట్టుకోకుండా వీరు తయారు చేసిన వస్తువులను ఓఎన్డిసి యాప్ ద్వారా ప్రపంచ వ్యాప్తంగా అమ్ముకునే విధంగా ప్రభుత్వం మల్టీ మిలియన్ కంపెనీలతో మహిళా దినోత్సవం రోజు అగ్రిమెంట్ చేసుకుందని ప్రతి మహిళను

పారిశ్రామికముగా వ్యాపార రంగాల్లో ముందుండే విధంగా చూడటమే లక్ష్యంగా అనేక శిక్షణలు రుణ వసతులు కల్పిస్తుందని ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాల నుండి పుచ్చుకొని లక్షాధికారికావాలనే ప్రభుత్వకల నిజం చేయాలని వివరించారు ఈ కార్యక్రమంలో. జడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్ రెడ్డి, గ్రామ సర్పంచ్ నక్కా లలితకుమారి,ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాష,ఏపూరి భూపతిరావు, పార్లమెంటు బూత్ నెంబర్ నక్కల వెంకటస్వామి రామరాజు, చిలక సురేంద్ర గ్రామ పార్టీ అధ్యక్షుడు షేక్ బాజీ ఏ .పి.ఎం శ్రీనివాసరెడ్డి సీసీలు శివ కోటేశ్వరావు రాఘవ వివో ఎల్ శాలిని శ్రీలక్ష్మి మేరికముల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

జెఎన్‌టియు కళాశాలను డీమ్డ్ యూనివర్శిటీగా మారుస్తాం : ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ

నరసరావుపేట, మార్చి 24 ప్రభాతవార్త : జెఎన్‌టియు ఇంజనీరింగ్ కళాశాలను డీమ్డ్ యూనివర్శిటీగా మారుస్తామని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. పార్టీ సీనియర్ నాయకులు కొల్లి బ్రహ్మయ్య, కళాశాల ప్రిన్సిపాల్ తదితరులతో కలిసి జెఎన్‌టియులో జరుగుతున్న పనులను పరిశీలించారు. వచ్చే విద్యా సంవత్సరం నాటికి తరగతి గదులు పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకు రావాలన్నారు. హాస్టల్స్, క్రీడా మైదానం పనులను వేగంగా పూర్తి చేయాలన్నారు. నాణ్యతా ప్రమాణాలను పాటించాలన్నారు. సిఎం నారా చంద్రబాబునాయుడు కళాశాలకు శంఖుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు. అన్ని జిల్లాలకు అందుబాటులో ఉన్న కళాశాలను యూనివర్శిటీగా మార్చేందుకు ప్రభుత్వం సుముఖంగా ఉందన్నారు. మంత్రులు నారా లోకేష్, పవన్‌కళ్యాణ్ త్వరలోనే కళాశాలకు వస్తారని తెలిపారు. మంచి విద్యాబోధన, అత్యుత్తమమైనటువంటి ఉపాధి అవకాశాలను కళాశాల విద్యార్థులు పొందడం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలియజేశారు.

బొందిలిపాలెం అమ్మవారి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి

చిలకలూరిపేటటౌన్,మార్చి24,ప్రభాతవార్త: పట్టణంలోని బొందిలిపాలెంలో వేంచేసియున్న శ్రీ మహాగణపతి, శ్రీ మహాసరస్వతి సహిత చందలూరు శ్రీ మహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానంనందు సోమవారం నిర్వహించిన 23వ వార్షిక వసంతోత్సవంలో మాజీమంత్రి, స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయకమిటి సభ్యులు, తెలుగుదేశం పార్టీ నాయకులు షేక్ కరిముల్లా, జనసేన నియోజకవర్గ కన్వీనర్ తోట రాజారమేష్, టిడిపి వార్డు నాయకులు పాల్గొన్నారు.

వేలూరు గ్రామంలో ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి

చిలకలూరిపేటరూరల్,మార్చి24,ప్రభాతవార్త: మండలంలోని వేలూరు గ్రామానికి చెందిన షేక్ ఖాదర్‌వలి ఆధ్వర్యంలో పవిత్ర రంజాన్‌మాసం సందర్భంగా ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ఆదివారం రాత్రి మాజీమంత్రి, స్థానిక శాసనసభ్యులు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపవాసదీక్ష చేస్తున్న ముస్లిం సోదరులకు స్వయంగా ప్రత్తిపాటి వడ్డించారు. విందు అనంతరం ముస్లిం మతపెద్దలు చేసిన ప్రత్యేక ప్రార్థనలలో ప్రత్తిపాటి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మతపెద్దలు, గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

మన వార్డు మన ఎమ్మెల్యే నూతన కార్యక్రమానికి శ్రీకారం

బాపట్ల,మార్చి24,ప్రభాతవార్త: వార్డుల లోని సమస్యలను తెలుసుకుంటు వారి సమస్యలను సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం కోసం మన వార్డు మన ఎమ్మెల్యే నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు అన్నారు.బాపట్ల పట్టణం రైలుపేట 5వ వార్డులోమన వార్డు మన ఎమ్మెల్యే కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు.

ఈ సందర్భంగా వార్డులో ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటూ ఎమ్మెల్యే పర్యటించారు.ఈ సందర్భంగా వార్డు ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి వివిధ సమస్యలు తెలియజేశారు.సమస్యలను విన్న ఎమ్మెల్యే తక్షణమే సమస్యల పరిష్కారమే ధ్యేయంగా తాను పని చేస్తున్నాని ఏ సమస్య ఉన్న తన వద్ద తీసుకురావలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో బాపట్ల పట్టణ మున్సిపల్ కమిషనర్ రఘునాథ రెడ్డి, పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, మందపాటి ఆంజనేయులు, గిరిజా రాణి మరియు వివిధ అధికారులు, తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలకు తదితరులు పాల్గొన్నారు.

కమ్మర అన్నదానంలో నూతన భవన నిర్మాణానికై సమావేశం

నరసరావుపేట టౌన్, మార్చి 24 ప్రభాతవార్త : కోటప్పకొండలోని శ్రీ త్రికోటేశ్వరస్వామి సన్నిధిలో కమ్మర అన్నదాన సత్రం నూతన భవనం నిర్మించేందుకు సోమవారం సమావేశం నిర్వహించారు. జేఏసి ఛైర్మన్ కంద్రాతి వెంకటసుబ్బారావు కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. భవన నిర్మాణానికి తాత్కాలికంగా కమిటీ ఏర్పాటు చేశారు. కమిటీలో ఏవైనా మార్పులు ఉంటే చర్చించుకోవడం జరుగుతుందన్నారు. సత్రం కమిటీ అధ్యక్షులు కంద్రాతి సాంబయ్య, ఉమ్మడి జిల్లా ప్రెసిడెంట్ కంద్రాతి సుబ్బారావు, కుల పెద్దలు నాగేశ్వరరావు, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, రామస్వామి, చెంచారావు, అంజయ్య, పెద్ద శ్రీను తదితరులు పాల్గొన్నారు.

హోంమంత్రి అనిత జన్మదిన వేడుకలు

నరసరావుపేట టౌన్, మార్చి 24 ప్రభాతవార్త : పల్నాడు జిల్లా దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ జిల్లా కమిటీ కార్యాలయంలో సోమవారం రాష్ట్ర హోంశాఖామంత్రి వంగలపూడి అనిత జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అధ్యక్షులు కాసా రామలక్ష్మినాయుడు మాట్లాడుతూ జాతీయ అధ్యక్షులు బి.వి.రాజు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం జరిగిందన్నారు. మహిళా హోం మినిస్టర్‌గా అనిత రాష్ట్రంలోని ఆడ బిడ్డలకు అండగా నిలిచిందన్నారు. వారు భవిష్యత్తులో రాజకీయంగా మరింత ఎత్తుకు ఎదగాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ షేక్.జాన్‌బి, ఝాన్సీ పాల్గొన్నారు.

రుణ మేళాను విజయవంతంగా నిర్వహించాలి

పిట్టలవానిపాలెం,మార్చి24,ప్రభాతవార్త: 2024 -25 సంవత్సరపు బీసీ,ఈబీసీ, కాపు మరియు జనరిక్ ఫార్మసీ రుణ అర్హత మేళాను ఈనెల 26వ తేదీన 10:30 గంటలకు మండల ప్రజాపరిషత్ కార్యాలయము నందు నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో సత్యనా రాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులను సెలక్షన్ కమిటీ ద్వారా ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అందరూ బ్యాంక్ అధికారులు సెలక్షన్ కమిటీ సభ్యులు పాల్గొని లబ్ధిదారులను ఎంపిక చేయడంలో తమ సహకారాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంబంధించిన సమాచారంను అన్ని పంచాయతీ కార్యదర్శులు ద్వారా లేదా మైకు ద్వారా ప్రచారం నిర్వహించి లబ్ధిదారులకు తెలియజేసి 26వ తేదీన పిట్టలవానిపాలెం మండల ప్రజాపరిషత్ కార్యాలయం నందు జరుగు క్రెడిట్ క్యాంపు లకు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ క్రెడిట్ క్యాంపనకు అందరు పంచాయతీ కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్లు సంబంధిత దరఖాస్తులు మరియు కేటగిరి వారీగా దాఖలు చేయబడిన దరఖాస్తులు వివరాలు తో హాజరు కావలసిందిగా ఎంపీడీవో ఐ సత్యనారాయణ ఆదేశించారు.

ప్రకృతి వ్యవసాయంతో భూమి సారవంతం

కర్లపాలెం,మార్చి24,ప్రభాతవార్త: ప్రకృతి వ్యవసాయం చేయడం చేయడం వల్ల భూమి సారవంతం అవ్వడంతో పాటు వాతావరణంలో కూడా మార్పులు వస్తాయని ప్రకృతి వ్యవసాయం బుద్దాం యూనిట్ ఇంచార్జి ఎం.సత్యనారాయణ అన్నారు.కర్లపాలెం రెవెన్యూ కార్యాలయం వద్ద ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు అమ్మకాలను చేపట్టారు.ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ రసాయన ఎరువులు, పురుగు మందులు వాడకుండా పండించిన పంటలను తినడం వల్ల మంచి ఆరోగ్యవంతులు అవుతారని చెప్పారు. ఈ కార్యక్రమంలో రవి శంకర్ రెడ్డి, శామియేలు,భారతి,నందిని,భులక్ష్మి తదితరులు పాల్గొన్నారు

కార్యకర్తలే అధినేతలు కార్యక్రమానికి త్వరలో శ్రీకారం

పెదకూరపాడు, మార్చి 24 ప్రభాతవార్త : కార్యకర్తే అధినేత నినాదంతో తెలుగుదేశంపార్టీ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. సిఎం నారా చంద్రబాబునాయుడు ఆదేశాలతో ఈ కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి బుధవారం ఉదయం నియోజకవర్గ ప్రజలు, కార్యకర్తలతో సమావేశమై సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని శ్రీధర్ కోరారు. ఉత్తమ పనితీరును కనబరిచిన కార్యకర్తలకు అభినందనల కార్యక్రమం ఉంటుందని శ్రీధర్ తెలియజేశారు.

అదనపు ఆర్థిక సహాయాన్ని గృహ నిర్మాణదారులు వినియోగించుకోవాలి

పెదకూరపాడు, మార్చి 24 ప్రభాతవార్త : మండలంలో గృహ నిర్మాణాలు చేపట్టే లబ్దిదారులకు ప్రభుత్వం ప్రకటించిన అదనపు ఆర్థిక సహాయాన్ని పొందాలని హౌసింగ్ ఏఈ చంద్రశేఖర్ తెలిపారు. ఎస్సీలకు రూ.50 వేలు, బిసిలకు రూ.50 వేలు, ఎస్టీలకు రూ.75 వేలు, పివిటిసిలకు రూ.లక్ష అదనపు ఆర్థిక సహాయం ప్రభుత్వం అందిస్తుందన్నారు. నాలుగు విడతలుగా ప్రభుత్వం ప్రకటించిన అదనపు సహాయం లబ్దిదారుని ఎకౌంట్లో ఎఫ్‌టిఓ రూపంలో పడుతుందన్నారు. గృహ నిర్మాణదారుడు ప్రభుత్వం అందిస్తున్న అదనపు ఆర్థిక సహాయాన్ని వినియోగించుకొని గృహ నిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేయాలని ఆయన కోరారు. బిఎల్ లెవల్ నిర్మించుకున్న ఎస్సీ, బిసీలకు రూ.15 వేలు, ఆర ఎల్ లెవెల్ నిర్మించుకున్న వారికి రూ.15 వేలు, ఆర్‌సి లెవెల్‌లో రూ.10 వేలు, కంప్లీట్ చేసుకున్న వారికి మరో రూ.10 వేలు నాలుగు విడతలుగా రూ.50 వేలు ఎస్సీ, బీసీలకు పడుతుందని హౌసింగ్ ఏఈ చంద్రశేఖర్ తెలిపారు. ఎస్టీలకు రూ.75 వేలు నాలుగు విడతల్లో పడుతుందన్నారు. పివిసి లకు రూ.లక్ష నాలుగు విడతల్లో ఎఫ్టీఓ రూపంలో పడతాయని ఈ అవకాశాన్ని మండలంలో గృహాలు నిర్మించుకునే ఎస్సి, ఎస్టీ, బిసి, పివిటిసిలు ఉపయోగించుకోవాలని హౌసింగ్ ఏఈ చంద్రశేఖర్ కోరారు.

ప్రతి ఒక్క రైతు ప్రకృతి వ్యవసాయ విధానంలో పంటలను సాగు చేయాలి

- తెదేపా మండల కన్వీనర్ పలపాటి పెద్దిరాజు

రాజుపాలెం, మార్చి 24 ప్రభాతవార్త : గ్రామంలోని ప్రతి రైతు సోదరులందరూ రసాయనాలు వీడి ప్రకృతి వ్యవసాయ విధానంలో పంటలను సాగు చేయాలని రాజుపాలెం తెలుగుదేశంపార్టీ మండల కన్వీనర్ పెద్దిరాజు అన్నారు. సోమవారం రాజుపాలెం మండలంలోని బలిజపల్లి గ్రామంలో సచివాలయం వద్ద ప్రకృతి వ్యవసాయ విభాగంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా 2025 - 26వ

సంవత్సరంలో ప్రతి ఒక్క రైతు భూమి, విస్తీర్ణం, పంటలు, పాడి పశువుల వివరాలను సిబ్బందికి తెలియజేయాలని గ్రామస్తులకు తెలియజేశారు. క్రోసూరు డివిజన్ ఎంపీ జయలక్ష్మి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ విధానంలో భాగంగా ప్రజల భాగస్వామ్యంతో, అనుబంధశాఖలతో కలిసి ప్రకృతి వ్యవసాయం ముందుకు తీసుకెళ్ళేందుకు సిబ్బంది గ్రామాల్లో రైతులకు అవగాహన కల్పిస్తున్నారని, అదే విధంగా ప్రతి ఒక్క రైతు వారికి భూమిలో మొత్తం విస్తీర్ణంలో (పీఎండిఎస్) భూమిలో సాగు చేయాలన్నారు. మిరప, వరి, పత్తి ప్రధాన పంటలకు ముందుగాను ఒక ఎకరాకు 500 కేజీల ఘన జీవామృతం చల్లి ప్రధాన పంటతో పాటు పలు అంతర్ పంటలు వేయడం ద్వారా రైతులకు అదనపు ఆదాయం లభిస్తుందన్నారు. అనంతరం గ్రామంలోని విద్యార్థినీ విద్యార్థుల చేత ప్రకృతి వ్యవసాయ ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ర్యాలీలో ప్రకృతి వ్యవసాయ నినాదాలు పాటిస్తూ, అజోలా ఉండగా - యూరియా దండగా, ప్రకృతి వ్యవసాయం చేద్దాం - భూమి ఆరోగ్యాన్ని కాపాడుదాం, 365 రోజులు భూమిని పచ్చగా ఉంచుదాం అంటూ గ్రామాల్లో పురవీధుల్లో తిరుగుతూ విద్యార్థినీ విద్యార్థులు, రైతులతో ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ సెక్రటరీ మంకాలమ్మ, గ్రామ నాయకులు కొలికొండ సీతారామయ్య, ఇఏఏ తిరుమల, విఓఏ మల్లేశ్వరి, ఫీల్డ్ అసిస్టెంట్ రాజు, ఎంపిటిసి వరలక్ష్మి, యూనిట్ ఇన్‌చార్జిలు టి.శ్రీనివాస్‌రెడ్డి, కె.జ్యోతి, ఐసిఆర్‌పి కె. సునీత, రాజుపాలెం మండల ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

నిజాం ఆధ్వర్యంలో పేదలకు రంజాన్ తోఫా పంపిణీ

పిట్టలవానిపాలెం,మార్చి24,ప్రభాతవార్త: పిట్టలవానిపాలెం మండలం చందోలు గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు నిజాం ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి ఇఫ్తార్ విందు ఏర్పాటుచేశారు.

కార్యక్రమంలో చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య తో కలిసి బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయిన మాట్లాడుతూ నిజాం పార్టీ కి అంకిత భావంతో పనిచేస్తారని అన్నారు. నిజాం మండలంలో చేస్తున్నటువంటి అనేక సేవా కార్యక్రమాలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు అధ్యక్షులు మారెడ్డి శ్రీనివాసరావు,బాపట్ల నియోజకవర్గ పరిశీలకులు బొంతు శివసాంబిరెడ్డి, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ,రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తాతా జయప్రకాష్ నారాయణ, బాపట్ల పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, కర్లపాలెం మండల పార్టీ అధ్యక్షులు ఏపూరి భూపతి రావు, మాజీ బాపట్ల పట్టణ అధ్యక్షులు వడ్లమూడి వెంకటేశ్వర్లు మరియు తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

క్షయవ్యాధిపై అవగాహన

రాజుపాలెం, మార్చి 24 ప్రభాతవార్త : రాజుపాలెం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం నందు ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవం సందర్భంగా ఆరోగ్య సిబ్బందికి క్షయవ్యాధిపై అవగాహన సమావేశం నిర్వహించారు. సమావేశంలో డాక్టర్ రవితేజ నాయక్ మాట్లాడుతూ గ్రామాలను క్షయరహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలని, క్షయలేని ఊరు - క్షేమమైన ఊరుగా ఉండాలని, క్షయవ్యాధి పట్ల ప్రజలకు పూర్తి అవగాహన కల్పించే బాధ్యత ఆరోగ్య సిబ్బందిపై ఉందని డాక్టర్ రవితేజ నాయక్ తెలియజేశారు. అనంతరం సిబ్బంది, గ్రామ ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకులు ఉషారాణి, స్టాఫ్ నర్సు సౌజన్య, హెల్త్ అసిస్టెంట్ కోటేశ్వరరావు, ల్యాబ్ టెక్నీషియన్ రమాదేవి, గ్రామ ప్రజలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

కందిమ

ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కార మార్గం చూపాలి : బాపట్లజిల్లా కలెక్టరు

బాపట్ల,మార్చి24,ప్రభాతవార్త: పీజీఆర్ఎస్ లో నమోదైన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కార మార్గం చూపాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. పి జి ఆర్ ఎస్ కార్యక్రమం సోమవారం స్థానిక కలెక్టరేట్లో నిర్వహించారు. ప్రజల నుంచి 170 అర్జీలు రాగా తన పరిధిలోని వాటికి ఆయన తక్షణమే పరిష్కార మార్గం చూపాలన్నారు. కొన్నిటిని పరిశీలన, మరికొన్నిటిని విచారణకు ఆదేశించారు. తన పరిధిలో లేని వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తామని హామీ ఇచ్చారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధిత ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

అర్జీలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలి

బాపట్ల,మార్చి24,ప్రభాతవార్త:అర్జీలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి పోలీస్ అధికారులను ఆదేశించారు.

సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ నిర్వహించారు. తమ సమస్యలను వెల్లబుచ్చుకోవడానికి జిల్లా పోలీస్ కార్యాలయానికి వచ్చిన అర్జీదారుల సమస్యలను ఎస్పీ స్వయంగా విని, వారు ఇచ్చిన అర్జీలను పరిశీలించారు. సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్లో మాట్లాడి అర్జీదారుల సమస్యలను చట్ట పరిధిలో విచారించి నిర్ణిత గడువులోగా పరిష్కారం చూపాలన్నారు. వివిధ సమస్యలతో పోలీస్ కార్యాలయాలకు వచ్చే బాధితులకు భరోసాగా పోలీస్ శాఖ ఉండాలన్నారు. వారి సమస్యలను చట్ట పరిధిలో విచారించి పరిష్కారం చూపాలన్నారు. అర్జీలు మరల మరల పునరావృతం కాకుండా పూర్తి స్థాయిలో విచారించి శాశ్వతంగా పరిష్కారం చూపాలని ఎస్పీ పోలీస్ అధికారులను ఆదేశించారు. ఈరోజు నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, ఆస్థి తగాదాలు, భూ వివాదాలు, ఆర్థిక లావాదేవీ మోసాలు, ఇతర పలు సమస్యలతో మొత్తం 48 మంది అర్జీలను అందజేశారన్నారు. ఈ కార్యక్రమంలో సీసీఎస్ డిఎస్పీ జగదీష్ నాయక్, పి.జి.ఆర్.ఎస్ సెల్ ఎస్.ఐ శ్రీనివాసరావు ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

చిన్న బిడ్డలకు ఫీడింగ్ రూమ్‌ను ప్రారంభించిన కలెక్టరు

బాపట్ల,మార్చి24,ప్రభాతవార్త: కలెక్టరేట్ కు వచ్చే మహిళలకు ఫీడింగ్ రూమ్ ఎంతో సౌకర్యంగా ఉంటుందని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి అన్నారు.స్థానిక జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన చిన్న బిడ్డలకు తల్లులు పాలిచ్చు గదిని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏదైనా పనుల నిమిత్తం కలెక్టరేట్ కు వచ్చే మహిళలకు ఇది ఎంతో సౌకర్యంగా ఉంటుందని చెప్పారు. మహిళలు పని ప్రదేశాలలో చిన్న బిడ్డలకు తల్లులు పాలిచ్చు గది తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చిందన్నారు. మహిళలు, చిన్నారుల సంక్షేమం, హక్కుల పరిరక్షణకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు రంగాలు, ఇతర పని ప్రాంతాలలోనూ ఇలాంటి గదులు ఏర్పాటు చేసుకోవాలని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమశాఖ పీడీ డి.రాధా మాధవి, వ్యవసాయ శాఖ అధికారి రామకృష్ణ, సిడిపివోలు, డి సి పి ఓ పురుషోత్తం, అంగనవాడి కార్యకర్తలు, పాల్గొన్నారు.

ఎమ్మెల్యేగా, మంత్రిగా నియోజకవర్గాన్ని దోచేసిన మాజీమంత్రి రజిని

-విలేకరుల సమావేశంలో తెదేపా నాయకులు

చిలకలూరిపేట,మార్చి24,ప్రభాతవార్త: నమ్మి గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు చేసిన అన్యాయం, పాపాలై నేడు మాజీమంత్రి రజినికి శాపాలుగా మారాయని టిడిపి నాయకులు తెలిపారు. సోమవారం టిడిపి కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ స్వంతపార్టీవారమని చూడకుండా రజిని మమ్మల్ని నమ్మించి మోసగించిందని, అవినీతిని ప్రశ్నించామన్న అక్కసుతో తప్పుడు కేసులు పెట్టి వేదింపులకు గురిచేసిందని ఆ పార్టీ నుండి టిడిపిలోకి వచ్చిన పార్టీ నాయకులు మల్లెల రాజేష్ నాయుడు, మున్సిపల్ వైస్ చైర్మన్ కొలిశెట్టి శ్రీనివాసరావు, జాలాది సుబ్బారావు,మున్నంగి వెంకటరత్నారెడ్డి, బేరింగ్ మౌలాలి, చెవిటిగంటి శివపార్వతి, గడిపూడి ధశరధరామయ్య, వెంగళరాయుడు, టిడిపి నాయకులు కామినేని సాయిబాబు, పిల్లి కోటి, వలేటి హిమవంతరావు తదితరులు ఈ సమావేశంలో రజినిపై ధ్వజమెత్తారు. పదవులు, కాంట్రాక్ట్‌లు ఆశ చూపి ఎన్నికల సమయంలో డబ్బులు తీసుకొని మమ్మల్ని మోసగించిందని, డబ్బులు అడిగితే తప్పుడు కేసులతో భయపెట్టించిందని వారు వివరించారు. గుంటూరు ప్రజలతో ఛీ కొట్టించుకున్న రజిని చిలకలూరిపేట వచ్చి చిలకపలుకులు పలికితే ఆమె చేసిన తప్పులు ఎక్కడకి పోతాయని వారు అన్నారు. మీడియా సమావేశంలో తమకు మాజీమంత్రి రజిని చేసిన అన్యాయం, మోసం గురించి తమ గోడు వెళ్లబోసుకున్నారు. మల్లెల రాజేష్‌నాయుడు మాట్లాడుతూ తాను వైసిపిలో ఉన్నప్పుడు మాజీమంత్రి రజిని తన దగ్గర 3సార్లుగా రూ6.50 కోట్లు తీసుకున్నారన్నారు. ఆ డబ్బు రాబట్టుకోవడానికి ఎంతో ప్రయత్నం చేశానని అన్నారు. చివరకు విధిలేక పోలీస్‌కేసు పెట్టి న్యాయస్థానాన్ని కూడా ఆశయించానని తెలిపారు. విడదల రజిని నా వద్ద డబ్బులు తీసుకున్నది నిజం. ఎవరు అడిగినా నేను ఆమెకు డబ్బిచ్చిన విషయం ఆధారాలతో సహ రుజువు చేస్తాను. తీసుకోలేదని ఆమె రుజువు చేయగలరా, ఆమెనుంచి డబ్బులు రాబట్టుకోవడానికి ఎంతదూరమైనా వెళతాను. ఆమె కేవలం రాజకీయ లబ్దికోసం, తన ఉనికిని కాపాడుకోవడం కోసం ప్రెస్‌మీట్లు పెట్టి యంపి లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే ప్రత్తిపాటిపై అనవసర ఆరోపణలు చేయడాన్ని ఆయన ఖండించారు. వాటివల్ల ఆమె సాధించేది ఏమీలేదని, చివరకు ఆమె జైలుకు వెళ్లడం ఖాయమని రాజేష్‌నాయుడు తేల్చి చెప్పారు. మున్సిపల్ వైస్ చైర్మన్ కొలిశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ మాజీమంత్రి రజిని ఆమె పిఎలు పదవి ఆశచూసి నా వద్దనుంచి రూ7కోట్లు కాజేశారని ఆరోపించారు. డబ్బులు అడిగానని రజిని అనుచరుడు నాపై దాడిచేశారని ఈ సందర్భంగా వివరించారు. నన్ను మోసగించిన రజిని, ఆమె పిఎలపై, నాపై దాడికి యత్నించిన ఆమె అనుచరులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చిలకలూరిపేట బైపాస్ నిర్మాణ జాప్యానికి, ప్రజల ప్రాణాలు పోవడానికి రజిని అవినీతే కారణమని గణపవరం గ్రామ మాజీ సర్పంచ్ వలేటి హిమవంతరావు తెలిపారు. కోడిగుడ్లు సరఫరా కాంట్రాక్ట్ ఇప్పిస్తానని చెప్పి రజిని పిఎ శ్రీకాంత్‌రెడ్డి రూ 25 లక్షలు తీసుకొని తనను మోసగించారని ఇటీవల వైసిపినుండి టిడిపిలోకి చేరిన మున్నంగి రత్నారెడ్డి ఆరోపించారు. మాజీమంత్రి రజిని ఎమ్మెల్యేగా పోటీ చేసినప్పుడు ఒక కులమని చెప్పి మంత్రి అయ్యాక మరొక కులమని చెప్పి అన్నికులాల వారిని మోసం చేసిందని కౌన్సిలర్ బేరింగ్ మౌలిలి అన్నారు. బిసి మహిళ అనటం తప్ప ఆమె బీసిలకు చెసింది ఏమీలేదని ఆమెను నమ్మితే ఏవరైనా నాశనం కావలసిందేనని అన్నారు. టిడిపి రాష్ట్ర మహిళా నాయకురాలు మిరియాల రత్నకుమారి మాట్లాడుతూ బిసి మహిళనని చెప్పుకునే మాజీమంత్రి రజిని ఎస్‌టి మహిళనైన ధనలక్ష్మిపై దుష్ప్రచారం చేయటమే కాకుండా ఆమెను సస్పెండ్ చేయించి అనేక విధాలుగా ఇబ్బందులు పెట్టి వారి కుటుంబాన్ని చిన్నాభిన్నం చేసిందన్నారు. డాక్టర్ భవానిపై తప్పుడు కేసులు పెట్టించి సస్పెండ్ చేయించింది రజిని కాదా అని ఆమె ప్రశ్నించారు.

గంగాయ కుంటను చెరువుగా మార్చి ప్రజల దాహార్తిని తీర్చండి

మాచర్లటౌన్, మార్చి 24 ప్రభాతవార్త: మాచర్ల పట్టణంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా పట్టణవాసుల దాహార్తిని తీర్చేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని పట్టణానికి చెందిన విద్యావేత్త ఏవీ వీరాంజనేయులు సోమవారం తహశీల్దారు బి.కిరణ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. వీరాంజనేయులు మాట్లాడుతూ బుగ్గవాగు నుంచి మాచర్లకు మంచినీటి పైపులైన్ పథకం 30 ఏళ్లుగా పురప్రజలకు కలగా మిగిలిందన్నారు. పట్టణంలో 31 వార్డులు ఉన్నాయని, వాటిలో 20 వార్డుల వరకే మున్సిపల్ అధికారులు నీటిని అందించడం జరుగుతుందన్నారు. మిగిలిన వార్డుల ప్రజలు ఎన్నో సంవత్సరాలఉగా వేసవికాలంలో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. పుర ప్రజల మంచినీటి కష్టాలను అధిగమించాలంటే నాగార్జునసాగర్ కుడి కాలువకు సమీపంలో ఉన్న గంగాయ కుంటను మంచినీటి చెరువుగా మార్చాలన్నారు. తద్వారా పలు వార్డులకు మంచినీటిని అందించడం సులభతరం అవుతుందన్నారు. నెహ్రూనగర్ 2వ లైన్ ప్రాంతంలో కావలసినంత మున్సిపల్ స్థలంతోపాటు ఫైర్ స్టేషన్ పక్కన వాటర్ బిడ్ఏర్పాటు, పీడబ్ల్యూడీ కాలనీలో వాటర్ ఓవర్ హెడ్ ట్యాంకు ఏర్పాటు చేసి ఉండటంతో కొద్దిపాటి వ్యయంతో మంచినీటి సమస్యను అధిగమించవచ్చని, గంగయ్యకుంట చెరువు అభివృద్ధి ద్వారా పట్టణానికి 2వ మంచినీటిని అందించే నీటి నిల్వ ప్రాంతమవుతుందని ఆయన సూచించారు. ఈ విషయంపై ఉన్నతాధికారులు దృష్టి సారించాలని ఆయన కోరారు.

నంది గామ ఎల్‌టిసిలో ఆరు రోజులు శిక్షణ

సత్తెనపల్లి, మార్చి 24 ప్రభాతవార్త : సత్తెనపల్లి మండలం నందిగామ గ్రామంలో లోకల్ ట్రైనింగ్ సెంటర్‌లో నాలుగు మండలాల్లోని గ్రామ పంచాయితీల కార్యదర్శులు పాల్గొన్నారు. శానిటేషన్, వేస్ట్ మేనేజ్‌మెంట్ అంశాలపై శిక్షణా కార్యక్రమం ప్రారంభమైంది. ఎంపిడిఓ బండి శ్రీనివాసరెడ్డి స్వచ్ఛత కార్యక్రమాల ప్రాధాన్యతను వివరించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేస్తున్న కృషిని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలను చేరేందుకు అందరూ భాగస్వాములు కావాలన్నారు. తడిచెత్త, పొడి చెత్త సేకరణ వేరు చేయడం ప్రధానమని తెలియజేశారు. ప్రతి ఒక్కరూ వర్మీకంపోస్ట్ తయారీ విధానం గురించి తెలుసుకోవాలని వివరించారు.

పార్టీ బలోపేతం దిశగా ప్రతి ఒక్కరూ పని చేయాలి : ఎమ్మెల్యే కన్నా

సత్తెనపల్లి, మార్చి 24 ప్రభాతవార్త : తెలుగుదేశంపార్టీ సభ్యత్వ నమోదును ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ సోమవారం ప్రజావేదిక నందు నిర్వహించారు. పట్టణ, రూరల్ మండల

బూత్ ఇన్‌చార్జిలు, నాయకులు, కార్యకర్తలకు సభ్యత్వ నమోదును నిర్వహించారు. కుటుంబ సాధికార సారధులను ఏర్పాటు చేసి పార్టీ బలోపేతం దిశగా ప్రతి ఒక్కరూ పని చేయాలని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. ప్రతి 60 మంది ఓటర్లకు ఒక సారధి ఉంటారన్నారు. వారికి ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను తెలియజేయాలన్నారు. కార్యక్ర మంలో వివిధ హోదాలలో ఉన్న రాష్ట్ర, నియోజకవర్గ, వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యను పరిష్కరించిన కూటమి ప్రభుత్వం : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

చిలకలూరిపేట,మార్చి24,ప్రభాతవార్త: వైసిపి ప్రభుత్వంలో అమృతపథకం క్రింద పట్టణంలో ఆర్భాటంగా ప్రారంభించిన తాగునీటి పైప్‌లైన్ల పనులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయని, కూటమి ప్రభుత్వం వచ్చాక, అసంపూర్తి పనులన్నీ పూర్తిచేసి, ప్రతి ఇంటికి రక్షిత సాగునీరు అందేలా చర్యలు చేపట్టామని మాజీమంత్రి, స్థానిక శాసన సభ్యులు ప్రత్తిపాటి తెలిపారు. చిలకలూరిపేట ప్రజల తాగునీటి అవసరాలు తీర్చే మంచినీటి చెరువులను, ఆ చెరువులకు వస్తున్న సాగర్‌జ లాలను సోమవారం ప్రత్తిపాటి పరిశీలించారు. నీటి సరఫరా కోసం రూ 40లక్షలతో కొత్తగా కొనుగోలు చేసిన రెండు మోటార్లను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా చూడటమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, రోడ్లు డ్రైనేజీల నిర్మాణ పనులు కూడా చాలా వరకు పూర్తయ్యాయని ప్రత్తిపాటి తెలిపారు. మున్సిపల్ కమీషనర్, అధికారుల సమిష్టి కృషితోనే అనుకున్న విధంగా పనులు పూర్తిచేయడం జరుగుతుందన్నారు. పట్టణాభివృద్ధి కోసం మున్సిపల్ శాఖా మంత్రి నారాయణ చొరవతో రూ 4 కోట్లు నిధులు మంజూరయ్యాయని, కూటమి ప్రభుత్వం అభివృది, సంక్షేమానికి ఇచ్చే ప్రాధాన్యతకు ఇదే నిదర్శనమని ప్రత్తిపాటి తెలిపారు. పనిచేసే ప్రభుత్వం ఉంటే ప్రజలు ఎంతో సంతోషంగా ఉంటారని అన్నారు. మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్ల అభిప్రాయం ప్రకారం త్వరలోనే పట్టణంలో ప్రజలు కోరిన విధంగా వివిధ అభివృద్ధి పనులను ప్రారంభిస్తామని ప్రత్తిపాటి తెలిపారు. రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం, తాగునీటి సౌకర్యం, వీధి దీపాల ఏర్పాటు వంటి ప్రాథమిక అవసరాలపై ప్రజలలో అసంతృప్తికి చోటు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. చిలకలూరిపేట సమ్మర్‌స్టోరేజ్ వాటర్‌ట్యాంక్‌లో ప్రస్తుతానికి తాగునీరు సమృద్ధిగా ఉందని, ఈ వేసవిలో మంచినీటి కొరత లేకుండా కూటమి ప్రభుత్వం ముందు జాగ్రత్తగా చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు. తాగునీటి సరఫరా కోసం రూ40లక్షల విలువైన 100హెచ్‌పి సామర్థ్యం కల రెండు మోటార్లను కొత్తగా

ప్రత్తిపాటి ప్రారంభిం చారు. పట్టణ ప్రజలకు ఎక్కడా తాగునీటి సమస్య లేకుండా యాక్షన్‌ప్లాన్‌తో పనిచేస్తున్నామని అన్నారు. తాగునీటి సరఫరాను బట్టే గత ప్రభుత్వానికి, ఈ ప్రభుత్వానికి ఉన్న వ్యత్యాసం ప్రజలకు అర్థమవుతుందని అన్నారు. పట్టణ వాసులకు నిత్యం తాగునీరు అందించే పనులు రెండు సంవత్సరాలలో పూర్తయ్యేలా అధికారులు పనిచేస్తున్నారని ప్రత్తిపాటి తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ పి శ్రీహరిబాబు, మున్సిపల్ డిఈ షేక్ అబ్దుల్ రహీం, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త తోట రాజారమేష్, వైస్ చైర్మన్ కొలిశెట్టి శ్రీనివాసరావు, టిడిపి నాయకులు షేక్ కరిముల్లా, పఠాన్ సమద్‌ఖాన్, మద్దుమాల రవి, టిడిపి కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

నిరాధారమైన ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోం : జూలకంటి అక్కిరెడ్డి

మాచర్ల, మార్చి 24 ప్రభాతవార్త: తనపై నిరాధారమైన ఆరోణలు చేస్తూ.. నీలి పత్రిక సాక్షిలో విష ప్రచారం చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని తెదేపా యువ నాయకులు జూల కంటి అక్కిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ జగన్మోహనరెడ్డి విష పత్రిక సాక్షిలో తాను గ్రానైట్ లారీలను తరలిస్తున్నట్లు నిరాధార వార్తలు రాయడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని ఆయన ఖండించారు. మాచర్ల నియోజకవర్గానికి సంబంధం లేని ఎక్కడోతీసిన ఫొటోలను మాచర్లలో జరుగుతున్నట్లు చూపిస్తూ, తప్పుడు కథనాలు రాస్తే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఆ విషపత్రికపై పరువు నష్టం దావా వేసి, న్యాయపోరాటం చేస్తానన్నారు. గత ప్రభుత్వంలో పిన్నెల్లి బ్రదర్స్ ఆధ్వర్యంలో గ్రానైట్ లారీల దందాలో వందల కోట్లు కొల్లగొట్టిన ఉదంతాలను నియోజకవర్గ ప్రజలు ఇప్పటికీ మరువలేదని గుర్తు చేశారు. వారు చేసిన దందాలపై రేపోమాపో కూటమి ప్రభుత్వం సీఐడీ విచారణకు ఆదేశిస్తున్న క్రమంలో.. ఆ అవినీతి మరకలను తమపై రుద్దాలని చూస్తున్నారని మండిపడ్డారు. మాచర్ల నియోజకవర్గంలో ఇటీవల వైకాపా నాయకుల అక్రమాలు, అరాచకాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తుండటంతో డైవర్షన్ రాజకీయాలకు పిన్నెల్లి సోదరులు తెరతీశారని అక్కిరెడ్డి ఆరోపించారు. ఇప్పటికే చేసిన దందాలు, దౌర్జన్యాలకు అజ్ఞాతంలోకి వెళ్లిన పిన్నెల్లి సోదరులను ఆ పార్టీ నాయకులతోపాటు ప్రజలు సైతం చీదరించుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ప్రజల దృష్టిని మరల్చడానికి తమపై ఇటువంటి తప్పుడు వార్తలు రాయిస్తే తాట తీస్తామని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైకాపా నాయకులు తమ ఉనికి కోసం ప్రశాంతంగా ఉన్న నియోజకవర్గంలో కుట్రలు, అలజడులు సృష్టించాలని చూస్తున్నారని, ఇటువంటి నీచ రాజకీయాలు చేస్తే, తరిమికొడతామని అక్కిరెడ్డి హెచ్చరించారు.

మహిళా ప్రాంగణాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే మాధవి

గుంటూరు క్రైమ్,మార్చి 24,ప్రభాతవార్త : స్థానిక నగరంపాలెంలోని మహిళా ప్రాంగణాన్ని పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆకస్మికంగా తనికీ చేసి,వివిధ విభాగాలను పరిశీలించి నిర్వహణ గురించి వాకబుచేసి,సంతృప్తి వ్యక్తం చేశారు.అనంతరం మీడియాతోమాట్లాడుతూ ఈ మహిళా ప్రాంగణంలో శిశువికాసం,వనితా నివాస్,వన్‌స్టాప్ సెంటర్, డొమెస్టిక్ వయెలెన్స్ సెంటర్ వర్కింగ్ ఉమెన్ హాస్టల్,సఖీ నివాస్‌లుమహిళా సాదికారత కోసం కృషిచేస్తున్నాయి.ప్రాంగణంలో కాంపౌండ్ వాల్స్ లేకపోవడం గుర్తించాము,.స్వాధార్ హోంకి కాంపౌండ్ వాల్ లేదు.మహిళా సాధికారతకోసం ప్రభుత్వం పెద్దఎత్తున నిధులు కేటాయిస్తుంది,దీన్ని సద్వినియోగం చేసుకొని అధికారులు సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని కోరుతున్నామన్నారు.నిస్సహాయతకు గురైన మహిళలకు ప్రజాప్రతినిధిగా మా సహాయ సహకారాలు ఎప్పుడు ఉంటాయని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.

నాయిబ్రాహ్మణుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి

-ఏపినాయిబ్రాహ్మణుల కార్పొరేషన్ ఛైర్మన్ రుద్రకొటి సదాశివ

పెదకాకాని,మార్చి24,ప్రభాతవార్త: మండల కేంద్రమైన పెదకాకానిగ్రామంలోని తెలుగుదేశం పార్టీ కార్యలయం నందు జిల్లా మరియు మండల నాయిబ్రాహ్మణుల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడునాయిబ్రాహ్మణులకు ఏర్పాటు చేసిన పథకాల గురించి సోమవారం

ఉదయం విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈసమావేశంలో ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణుల కార్పొరేషన్ ఛైర్మన్ రుద్రకోటి సదాశివ,కార్పొరేషన్‌డైరెక్టర్ మున్నంగి శివశేషయ్య పాల్గొన్నారు. ఈసందర్భంగా నాయిబ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ రుద్రకోటి సదాశివ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత బీసీ డీక్లరేషన్‌లో బీసీలకు ఇచ్చిన హమీలను కూటమి ప్రభుత్వం త్వరగా అమలు చేస్తుందని. ఆంధ్రప్రదేశ్‌లోని నాయి బ్రాహ్మణుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని తెలిపారు.నాయిబ్రాహ్మణులు ఏర్పాటు చేసుకున్న సెలూన్ షాపులకు 200 యూనిట్ల కరెంటును ఉచితంటా అందజేస్తుందని.బీసీల అభివృద్ధికి బడ్జెట్లో 45వేలకోట్లు మంజూరు చేయడం జరిగిందని.అలానే నాయి బ్రాహ్మణులకు కార్పొరేషన్ ద్వారా సెలూన్ షాపులు,బ్యూటీపార్లర్లు,లేడీస్‌కి టైర్లింగ్ ఫ్యాషన్ డిజైన్లు ద్వారా నాయిబ్రాహ్మణుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం సహాయ సహకారాలను అందజేస్తుందని అన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు ఒకపక్క సంక్షేమానికి,మరోపక్క బీసీల అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు.అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటానికిపాలభిషేకాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు నాదెల వెంకటేశ్వర్లు,కొమ్మూరి మల్లిఖార్జునరావు,నాదస్వర బృందం మున్నంగి బాజీరావు,మండలనాయకులు కాకాని సుబ్బారావు,కాకాని చిన్ని,అద్దంకి రవి,కాకాని సదాశివరావు,జనసేన నాయకుడు జిడుగు శేఖర్, కొమ్మూరి వెంకట్రావు,తదితరులు పాల్గొన్నారు.

అడిగొప్పల నిదానంపాటి అమ్మవారి హుండీ ఆదాయం రూ.38.62 లక్షలు

మాచర్ల, మార్చి 24 ప్రభాతవార్త: అడిగొప్పల శ్రీనిదానంపాటి అమ్మవారి వార్షిక తిరునాళ్ల ఆదివారం ఘనంగా జరిగింది. వచ్చిన భక్తులకు అసౌకర్యం కలగకుండా విస్తృత ఏర్పాట్లు ఆలయ కమిటీ చేసింది. సోమవారం అమ్మవారి హుండీ లెక్కింపు చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త యాగంటి వెంకటేశ్వర్లు, సహాయ కమిషర్, కార్యనిర్వహణాధికారి పి.సైదమ్మబాయి మాట్లాడారు. ఆలయానికి వివిధ రకాల సేవల ద్వారా రూ.11,34,439, ఆలయ హుండీని లెక్కించగా రూ.27,27,901 వచ్చిందన్నారరు. మొత్తం రూ.38,62,430 ఆదాయం సమకూరినట్లు వారు పేర్కొన్నారు. గతేడాది కంటే ఈ సంవత్సరం రూ.9,05,532 ఎక్కువ మొత్తం ఆదాయం దేవాలయానికి సమకూరిందని పేర్కొన్నారు.

ఆర్‌విఆర్ జేసి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు

గుంటూరు విద్య,మార్చి 24,ప్రభాతవార్త : నైపుణ్యాలే ఉద్యోగ అవకాశాలు ప్రధాన మార్గమని,వివిధ కంపెనీల ప్రాంగణ నియామకాల్లో తమ కళాశాల విద్యార్థులు వారి ప్రతిభతో ఈ ఏడాది 2024-25విద్యా సంవత్సరానికి గాను ఇప్పటి వరకు 753మంది విద్యార్థులు ఉద్యోగాలు పొందడం గర్వకారణమని ఆర్‌విఆర్ జేసి ఇంజనీరింగ్ కళాశాల అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్,డాక్టర్ జగదీష్ కె.మద్దినేని తెలిపారు.ఇటీవల బెంగళూరుకు చెందిన ఇన్గటీ సాఫ్ట్ వేర్ కంపెనీ,చెన్నైకి చెందిన జిజిఎస్ ఇంజనీరింగ్ సర్వీసెస్ ఇండియా ప్రైవేట్ ఇండియా కంపెనీ తెలంగాణలోని ఉప్లె ఫోర్జ్ కంపెనీలు నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో ఉద్యోగాలు సాధించిన 8మంది విద్యార్థులను సోమవారం కళాశాల సిబ్బంది అభినందించారు.ఈ సందర్భంగా కళాశాల అకడమిక్ అండ్ ఆర్ అండ్ డి డైరెక్టర్ డాక్టర్ కె.రవీంద్ర,కళాశాల డైరెక్టర్ ఫైనాన్స్ అడ్మినిస్ట్రేషన్ డాక్టర్ ఎన్.వి.శ్రీనివాసరావు,వివిధ శాఖల విభాగాధిపతులు,ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ అధికారులు సిహెచ్ శ్రీనివాసరావు,డాక్టర్ కె.సురేష్ బాబు తదితరులు ఉద్యోగాలు సాదించిన విద్యార్థులను అభినందించారు.

ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే ధూళిపాళ్ళ

పెదకాకాని,మార్చి24,ప్రభాతవార్త: మండల పరిధిలోని ఉప్పలపాడు గ్రామంలో గల మసీద్ నందు రంజాన్ పండుగను పురస్కరించుకొని పొన్నూరు నియోజకవర్గ మైనార్టీ సెల్ కార్యదర్శి షేక్ పెద్దజానీ ఆధ్వర్యంలో మండలంలో ముస్లిం సోదరులకు సోమవారం సాయంత్రం ఇఫ్తార్ విందును ఏర్పాటు చేయడం జరిగింది.ఈ ఇఫ్తార్‌విందును ప్రారంభించటానికి ముఖ్యఅతిథిగా శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ హజరైనారు.ముందుగా ముస్లింసోదరులతో ప్రత్యేక పార్థనలు నిర్వహించి. ముస్లిం సోదరులకు ఇఫ్తిర్ విందును స్వయంగా వడ్డించి ప్రారంభించారు.అనంతరము పెదకాకాని దర్గా హజరత్ సయ్యద్ బాజీ షాహీద్ అవులియా బాబా వారి537వ ఉరుసు మహోత్సవం గోడపత్రికను ఆవిష్కరించటం జరిగింది.ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు,ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

అలరించిన సంగీత విభావరి

గుంటూరు కల్చరల్,మార్చి 24,ప్రభాతవార్త : స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణం అన్నమయ్య కళావేదికపై మహతీ స్వరసుధ ఆధ్వర్యంలో రజతోత్సవాల సందర్భంగా జరిగిన సినీసంగీత విభావరి

25-3Pg5.qxd:25-3Pg5.qxd 01/01/01 7:35 AM Page 1

డికె వ్యాఖ్యలపై ఉభయసభల్లో రగడ

రాజ్యాంగాన్ని మార్చే లక్ష్యంతో కాంగ్రెస్: బిజెపి, అలా అని ఎప్పుడూ శివకుమార్ చెప్పలేదే: ఖర్గే

న్యూఢిల్లీ, మార్చి 24: రిజర్వేషన్లపై కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్‌చేసిన వ్యాఖ్యలు సోమవారం పార్లమెంటు ఉభయసభలను కుదిపేసాయి. డికె ఎస్ వ్యాఖ్యలతో రాజ్యాంగన్నే మార్చేయాలన్న కాంగ్రెస్ మనస్తత్వం బయట పడిందని బిజెపి విమర్శించగా ప్రతిపక్ష కాంగ్రెస్ గట్టి కౌంటరే ఇచ్చింది. ఈ క్రమంలోనే రాజ్యసభ రెండుగంటలవరకూ కార్యకలాపాలకు దూరంగా ఉంటే లోక్‌సభ పదేపదే వాయిదా పడుతూ వచ్చింది. కర్ణాటక ప్రభుత్వం మైనార్టీ కోటాకింద కాంట్రాక్టుల్లో నాలుగుశాతం ముస్లింలకు కేటాయించడంపై బిజెపికాంగ్రెస్‌లు విమర్శలతో పార్లమెంట్‌ను వేడెక్కించాయి. ప్రత్యేకించి ఆరాష్ట్ర డిప్యూటి సిఎం శివకుమార్ చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. ఇది రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నమని బిజెపి జాతీయ అధ్యక్షుడు రాజ్యసభ సభ్యుడు జెపి నడ్డా అన్నారు. మతంపేరుతో రిజర్వేషన్లను రాజ్యాంగం అనుమతించలేదు. మైనార్టీలను కాంగ్రెస్ మభ్యపెడుతోంది. ఇలాంటి చట్టాలను విధానాలను ఉపసంహరించుకోవాలి. బిఆర్ అంబేద్కర్ మార్గదర్శకత్వంలో రూపొందించిన రాజ్యాంగాన్ని ఎవరూ మార్చలేరు. అయితే నడ్డా వ్యాఖ్యలకు ఎఐసిసి చీఫ్ మల్లిఖార్జున ఖర్గే కౌంటర్ ఇచ్చారు. రాజ్యాంగాన్ని మారుస్తానని డికెశివ కుమార్ అనలేదని ఆమాటకి వస్తే బిజెపినేతలే రాజ్యాంగంపై ఇష్టానుసారం వ్యాఖ్యలు చేసారన్నారు. గతంలో ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ రాజ్యాంగాన్ని మారుస్తానని బహిరంగంగా వ్యాఖ్యానించారని గుర్తుచేసారు. ఇటు లోక్‌సభలో కూడా దుమారం రేగింది. సభ పదేపదే వాయిదాపడుతూ వచ్చింది. పార్లమెంటరీ వ్యవహారాలమంత్రి కిరెన్ రిజిజు డికె ఎస్ వ్యాఖ్యలపై మండిపడ్డారు. రాజ్యాంగంపై జరుగుతున్న దాడిగా ఆయన వర్ణించారు. ఈక్రమంలో కాంగ్రెస్ ఎంపిలు కౌంటర్లతో సభ హీటెక్కింది. మతపరమైన రిజర్వేషన్లు ప్రత్యేకించి ముస్లింల కోసం రాజ్యాంగానికి కొన్ని మార్పులు అవసరం అని శివకుమార్ అన్నట్లు ప్రచారంలో వచ్చింది. తాను అలా అనలేదని తాజాగా నడ్డా విమర్శల క్రమంలో శివకుమార్ స్పందించారు. బిజెపి తప్పుడు వార్తలను ప్రచారం చేస్తోంది. జెపి నడ్డా కంటే ఎక్కువ సెన్సిబుల్ సీనియర్ పొలిటీషియన్‌ని అని అన్నారు. 36ఏళ్లుగా అసెంబ్లీలో ఉన్నానని నాకు ప్రాథమిక ఇంగిత జ్ఞానం ఉందని అన్నారు. వివిధ నిర్ణయాల తర్వాత మార్పులు ఉంటాయని క్యాజువల్‌గా చెప్పానన్నారు. రాజ్యాంగాన్ని మార్చబోతున్నామని తాను ఎప్పుడూ చెప్పలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ పార్టీ అని మా పార్టీ ఈ దేశానికి రాజ్యాంగాన్ని తీసుకువచ్చిందని అన్నారు.

ఓట్ల కోసం లక్షల కోట్ల ఎన్నికల వ్యయం అవసరమా?

ఓట్ల కొనుగోలు కోసమా? పార్టీల ఆర్భాటాల కోసమా?, విరాళాల రూపేణా కూడా కోట్ల కొద్దీ గుంజుతున్న పార్టీలు

బెంగళూరు, మార్చి 24: పార్లమెంటుకు గత ఏడాది జరిగిన ఎన్నికల్లోనే 1.35 లక్షలకోట్ల వ్యయం జరిగిందని సర్వేలు చెపుతుంటే ఇవికాకుండా అసెంబ్లీల ఎన్నికలకు చేసిన వ్యయం వేరుగా ఉంది. అయితే ఎన్నికల కమిషన్‌కు పార్టీలు నివేదించిన సొమ్ముల నివేదికలతో ఇవి సరిపోతున్నాయా, ఈ సొమ్ము ఓట్లు గెలుచుకునేందుకే వ్యయం చేస్తున్నారా? ఎన్నికల సంఘానికి ఇచ్చిన అఫిడవిట్లపై ఎంతవరకూ వాస్తవాలున్నాయని అన్నది తేలాల్సి ఉంది. ఎన్నికల సంగం కూడా మొత్తం ఎన్నికల వ్యయాలను బహిరంగపరచాలని, అంతా పారదర్శకమని చెపుతున్న ఎన్నికల సంఘం ప్రభుత్వ నిధుల వ్యయంపైనా ఒక నివేదిక వెల్లడి కావాలన్న డిమాండ్ కూడా ఉంది. కామన్వెల్త్ హ్యూమన్‌రైట్స్ ఇనిషియేటివ్ ఈమేరకు కొన్ని సూచనలు కూడా చేసింది. అధికారిక గణాంకాలను పరిశీలిస్తే 22 రాజకీయ పార్టీలు ఎన్నికల్లో 18,743.31 కోట్లు వ్యయంచేసినట్లు చెపుతున్నాయి. బిజెపి అత్యంత ఎక్కువగా 1737.68కోట్లు ఖర్చుచేసింది. మొత్తం వ్యయంలో 45శాతం బిజెపిదే వాటా. ఇక విరాళాల పరంగాచూస్తే 7416.31 కోట్లరూపాయలు వచ్చాయి. బిజెపికే ఎక్కువగా 84.5 శాతం విరాళాలు అందాయి. ఎన్నికల్లో మనీ పవర్ అత్యధికంగా కనిపిస్తోందని సిహెచ్ఆర్ఐ వెంకటేష్ నాయక్ తెలిపారు. ఇక మీడియాకు 992.48 కోట్ల విలువైన మీడియా ప్రకటనలు ప్రింట్, టివి, డిజిటల్ వేదికల్లో ఇచ్చారు. 196.23కోట్లు సోషల్‌మీడియా, వర్చువల్ ప్రచారాలకు ఖర్చు చేసారు. ఏడు రాకీయ పార్టీలు 830.15 కోట్లరూపాయలు వెచ్చించినట్లు చెప్పాయి. స్టార్ క్యాంపెయినర్లకు హెలికాప్టర్లు, ప్రత్యేకవిమానసర్వీసులు వంటివి వినియోగించేందుకు ఖర్చుచేసారు. అలాగే మరో 398.49కోట్లు భారీ ఎత్తున బ్యానర్లు, పోస్టర్లు, హోర్డింగ్‌లు ప్రమోషనల్ సామగ్రికోసం ఖర్చు చేసినట్లు సర్వేల్లో తేలింది.

ఇంతభారీ మొత్తం ఖర్చుచేసినా రాజ కీయ పార్టీలవద్ద 14,848.46 కోట్లు మూలుగుతోంది. ఈమిగులు మొత్తంఎక్కడికి వెళుతుందన్నదే ప్రశ్న. ఆరు రాజకీయ పార్టీలు బిజెపితో సహా మిగులు సొమ్ములున్నట్లు తేలింది. ఇక సిపిఐ, జెఎంఎం, శివసేన, శిరోమని అకాలిదళ్ వంటివి ఇప్పటికీ వాటి ఎన్నికల వ్యయాలు అందచేయలేదు. మొత్తంగాచూస్తుంటే లక్షలకోట్లు ఖర్చుచేస్తున్న ఈ ఎన్నికల వ్యయం ప్రజల్లోకి వెళ్లడంకంటేపార్టీల ఆర్భాటాలకే ఎక్కువ ఖర్చవుతోంది. ప్రజోపయోగ పనులకు ఈ మొత్తంకానీ ఖర్చుచేస్తే సమగ్రఅభివృద్ధికి దోహదం చేసినట్లవుతుందన్నది రాజ్యాంగ నిపుణుల వాదనగా ఉంది.

జస్టిస్ యశ్వంత్ వర్మ తిరిగి అలహాబాద్ హైకోర్టుకు..

సుప్రీంకోర్టు కొలీజియం సిఫారసు

న్యాయ విధులకు దూరంగా ఉంచుతూ నిర్ణయం

న్యూఢిల్లీ, మార్చి 24: ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిసన యశ్వంత్‌వర్మ నివాసంలో భారీ ఎత్తున నోట్లకట్టలు బయటపడిన వ్యవహారంలో సుప్రీంకోర్టు కొలీజియం సోమవారం కీలక నిర్ణయం తీసుకుంది. జస్టిస్ యశ్వంత్‌వర్మను తిరిగి అలహాబాద్ హైకోర్టుకు పంపాలని అధికారికంగా సిఫారసు చేసింది. ఈ మేరకు సిజెఐ సంజయ్ ఖన్నా, న్యాయమూర్తులు బిఆర్ గవాయ్, సూర్యకాంత్, ఒసి ఓకాతో కూడిన కొలీజియం అధికారిక ప్రకటన జారీ చేసింది. 'మార్చి 20, 24 తేదీల్లో సమావేశమైన కొలీజియం హైకోర్టు న్యాయమూర్తి యశ్వంత్‌వర్మను అలహాబాద్ హైకోర్టు జ్యురిస్‌డిక్షన్‌కు పంపాలని సిఫారసు చేస్తోంది' అని ఆ అధికారిక ప్రకటన పేర్కొంది. దీనికి ముందు, జస్టిస్ యశ్వంత్‌వర్మను న్యాయపరమైన విధులకు దూరంగా ఉంచుతూ ఢిల్లీ హైకోర్టు రిజిస్ట్రీ సోమవారం ఉదయం నిర్ణయం తీసుకుంది. తదుపరి ఉత్తర్వులు వచ్చేంత వరకూ ఈ నిర్ణయం అమలులో ఉంటుందని తెలిపింది. ఈ నెల 14న తుగ్లక్ రోడ్డులోని జస్టిస్ వర్మ అధికారిక నివాసంలో అగ్నిప్రమాదం చెలరేగడంతో పెద్దఎత్తున నోట్ల కట్టలు బయటపడటం సంచలనమైంది. అగ్నిప్రమాదం జరిగిన సమయంలో వర్మ, ఆయన భార్య భోపాల్‌లో ఉన్నారు. అగ్నిప్రమాదం సందర్భంగా స్టోర్‌రూమ్ లో కాలిన నోట్లకట్టలు కనిపించిన విడియోను ఢిల్లీ పోలీసు కమిషనర్ ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దేవేంద్రకుమార్ ఉపాధ్యాయకు సమర్పించారు. ఆయన ఈ విడి యోతో సహా నివేదికను సిజెఐ సంజీవ్‌ఖన్నాకు అందజేశారు. సుప్రీంకోర్టు తన వెబ్‌సైట్‌లో ఈ సమాచారం ఉంచింది. ఈ మొత్తం వ్యవహారంపై విచారణకు మూడు రాష్ట్రాల న్యాయమూర్తులతో కమిటీని సిజెఐ నియమించారు. కాగా, తనకు కానీ, తన కుటుంబసభ్యులకు కానీ ఈ నోట్లకట్టలతో ఎలాంటి సంబంధం లేదని, తన ప్రతి ష్ఠను దెబ్బతీసేందుకు జరిగిన కుట్ర ఇదని జస్టిస్ వర్మ హైకోర్టు చీఫ్ జస్టిస్‌కు రాసినలేఖలో పేర్కొన్నారు. తన ఆర్థిక లావాదేవీలన్నీ బ్యాంకులు, యుపిఐ, కార్డులతోనే జరిపానని, తన స్టోర్‌రూమ్‌ను కేవలం చెత్తను ఉంచేందుకే వాడతామని తెలిపారు.

ఏక్‌నాథ్‌షిండేపై కమెడియన్ కమ్రా వ్యాఖ్యల రగడ

క్షమాపణలు చెప్పాలని శివసేన డిమాండ్

కమ్రాపై పోలీసులు కేసు నమోదు

ముంబయి, మార్చి 24: మహారాష్ట్ర డిప్యూటి సిఎం ఏక్‌నాథ్‌షిండేపై స్టాండప్ కమెడియన్ కునాల్ కమ్రాచేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. ఒక కార్యక్రమంలో పాల్గొన్న కమ్రా షిండేను ఉద్దేశించి వ్యాఖ్యలుచేసారు. ఆయనను ద్రోహిగా పేర్కొన్నారు. దీనితో ఆయనపై పోలీసులు కేసు నమోదుచేసారు. ఖార్‌ప్రాంతంలోని ది యూనికాంటినెంటల్ హోటల్‌లోని హాబిటాట్ కామెడి క్లబ్‌లోకునాల్‌కమ్రా షో జరిగింది. అందులో కమ్రా డిప్యూటిసిఎంనుద్దేశించి ఒక జోక్‌చేసారు. శివసేననుంచి శివసేన బయటికి వచ్చింది. ఎన్సీపీనుంచి ఎన్సీపీ విడిపోయింది. అంతా గందరగోళంగా ఉందంటూ మహారాష్ట్ర రాజకీయాలపై మాట్లాడిన కమెడియన్ ఏక్‌నాథ్‌షిండేను ద్రోహిగా అభివర్ణించారు. ఈ సందర్భంగా దిల్‌తో పాగల్‌హై అనే హిందీపాటలోని చరణాలను రాజకీయాలకు అనుగుణంగా మార్చి అవమానకర రీతిలోపాడారు. ఈ విడియోను శివసేన యుబిటి ఎంపి సంజయ్‌రౌత్ ఎక్స్‌లో పోస్టుచేస్తూ కునాల్ కాకమాల్ అంటూ ఎద్దేవా చేసారు. దీనితో మరింత వివాదాస్పదం అయింది. కమెడియన్ వ్యాఖ్యలపై ఆగ్రహం చెందిన శివసేన కేడర్ ఆదివారం రాత్రిషో జరిగిన హోటల్‌పై దాడిచేసారు. పోలిసులు రంగంలోకి దిగి కొందరిని అదుపులోకి తీసుకున్నారు. దీనితో తమ క్లబ్‌ను మూసేస్తున్నట్లు హాబిటాట్ స్టుడియో ప్రకటించింది. కమెడియన్ కమ్రాపై శివసేన పోలీసులకు ఫిర్యాదుచేసింది. దీనితో కేసునమోదయింది. హోటల్‌పై దాడిని శివసేన యుబిటినేత ఆదిత్య థాకరే ఖండించారు. కమెడియన్ పాట నూరుశాతం వాస్తవమన్నారు. దాడి ఘటన మాత్రం కుట్రపూరితమైనదని ఆరోపించారు. **సీఎం ఫడ్నవిస్ సీరియస్:** కాగా కునాల్‌కమ్రా ఏక్‌నాథ్‌షిండేపై చేసిన వ్యాఖ్యలకు క్షమాపణలు చెప్పాలని సీఎం దేవేంద్రఫడ్నవిస్ హెచ్చరించారు. నేను హాస్యానికి వ్యతిరేకం కాదని, అయితే ఆపేరుతో ఇతరులను అగౌరవపరిచే హక్కు ఎవరిచ్చారన్నారు. దిగజారుడు హాస్యం, డిప్యూటిసిఎంను కించపరచడం సరికాదని అన్నారు. ఈ వ్యాఖ్యలపై క్షమాపణలు చెప్పాలని లేనిపక్షంలో ఆతడిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అజిత్ పవార్‌కూడా స్పందిస్తూ ఎవరూ చట్టపరిధిని దాటి వ్యవహరించకూడదన్నారు. ఎవరైనా హద్దుల్లోనే ఉండాలని అన్నారు. వారి వ్యాఖ్య లతో పోలీసు జోక్యంచేసుకునే పరిస్థితి రాకూడదు.

తీరప్రాంత రక్షణే ధ్యేయంగా సిఐఎస్ఎఫ్ కోస్టల్ సైక్లోథాన్

శ్రీహరికోట సమీపంలో సిఐఎస్ఎఫ్ దళాలకు అభినందన సభ, ఆంధ్రా నుంచి తమిళనాడుకు చేరుకున్న బృందం

తడ మండలం అక్కంపేట జైన్ టెంపుల్‌లో కార్యక్రమం ప్రారంభించిన సిఐఎస్ఎఫ్ దళాలు, కోస్తా తీరప్రాంతంలో సైకిల్‌యాత్ర చేసిన బృందానికి స్వాగతం పలికిన షార్ డైరెక్టర్ రాజరాజన్ తదితరులు, అక్కంపేట జైన్ మందిరం వద్ద సిఐఎస్ఎఫ్ దళాల సందడి

శ్రీహరికోట (తడ), మార్చి 24 ప్రభాతవార్త: మన దేశ తీరప్రాంతాన్ని రక్షించుకోవడమే ధ్యేయంగా కేంద్రప్రభుత్వం సిఐఎస్ఎఫ్ కోస్టల్ సైక్లోథాన్ చేపట్టింది. దేశంలోని ముఖ్య ప్రాంతాల రక్షణ కోసం ఏర్పడిన సిఐఎస్ఎఫ్ కేంద్ర పారిశ్రామిక భద్రతా దళాలను ఏర్పాటు చేసి 56వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా తూర్పుతీర ప్రాంతాల్లో ఈ యాత్ర మొదలుపెట్టారు. కోల్‌కతా నుంచి కన్యాకుమారి దాకా 6,553 కిలోమీటర్ల దూరం 125 మంది సిఐఎస్ఎఫ్ పోలీసులు సైకిళ్లలో ఈ యాత్ర మొదలుపెట్టారు. ప్రతిచోట వీరికి ఘనస్వాగతాలు లభించడం, వసతి, ఇతర ఏర్పాట్లు కల్పించడం గత కొన్నిరోజులుగా జరుగుతోంది. ఈ నెల 7న కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ప్రారంభించిన ఈ యాత్ర ఆంధ్రప్రదేశ్‌లో తూర్పు తీరప్రాంతంలో వివిధ గ్రామాలు, పట్టణాలను దాటుకొని సోమవారం తమిళనాడుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆంధ్రా సరిహద్దుల్లోని తిరుపతి జిల్లా తడ మండలం అక్కంపేట వద్ద ఉన్న జైన్ మందిరంలో వీరికి శ్రీహరికోట సిఐఎస్ఎఫ్, షార్ అధికారులు, పోలీసులు, రెవెన్యూ అధికారులు స్వాగతం పలికారు. జైన్ మందిరంలోనే అభినందన సభ ఏర్పాటు చేశారు. శ్రీహరికోట స్పేస్ సెంట్రల్ స్కూలు నుంచి వచ్చిన విద్యార్థులు వీరికి స్వాగతం పలకడంతో పాటు పూలమాలలతో సత్కరించారు. 125 మందికి పైగా ఉన్న ఈ బృందం తమకు లభించిన సాదర స్వాగతానికి పులకించిపోయారు. అనంతరం తమ యాత్ర ఉద్దేశం, ఇప్పటిదాకా తూర్పు తీరప్రాంతంలో ఎదురైన అనుభవాల గురించి మాట్లాడారు. సముద్రతీర ప్రాంతాల నుంచి ఇతర దేశస్తులు, ఉగ్రవాదులు దేశంలోకి చొరబడకుండా తీరప్రాంత ప్రజలను అప్రమత్తం చేయడానికి ఈ యాత్ర ప్రారంభించామని వారు పేర్కొన్నారు. సిఐఎస్ఎఫ్ ఉన్నతాధికారులు ఐసి శరవణన్, డిఐజి అపరాజిత మహాపాత్ర, సీనియర్ కమాండెంట్లు సంజీత్‌కుమార్ కార్తికేయన్ తదితరులు మాట్లాడుతూ తమకు ఈ యాత్రలో సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. శ్రీహరికోట సీనియర్ కమాండెంట్ సంజీత్ కుమార్ ఆధ్వర్యంలో అక్కడికి సమీపంలోని జైన్ మందిరం వద్ద కార్యక్రమాలు నిర్వహించారు. షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్, కంట్రోలర్ శ్రీనివాసరెడ్డి, డిప్యూటీ డైరెక్టర్లు రమేష్‌బాబు, గోపీకృష్ణ, నాయుడుపేట డిఎస్పీ చెంచుబాబు, సూళ్లూరుపేట సిఐ మురళీకృష్ణ, తడ ఎస్ఐ కొండప్పనాయుడు తదితరులు పాల్గొన్నారు.

విభిన్న సంప్రదాయాలు, భాషలు దాటుకొని: తొమ్మిది రాష్ట్రాలకు చెందిన విభిన్న సంప్రదాయాలు, భిన్నమైన భాషలను దాటుకొని సోమవారం సిఐఎస్ఎఫ్ దళాల తీరప్రాంత సైకిల్ యాత్ర ఆంధ్రా ప్రాంతం నుంచి తమిళనాడుకు బయలుదేరిందని షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్ తెలిపారు. 25 రోజుల తర్వాత ఈ యాత్ర తమిళనాడులోని కన్యాకుమారితో ముగుస్తుందని ఆయన చెప్పారు. ఇటువంటి భారీ యాత్రకు ప్రతిచోటా ఆదరణ లభించిందని, శ్రీహరికోటలోని సిఐఎస్ఎఫ్ దళాలు కూడా ఈ యాత్రలో భాగం పంచుకున్నందుకు సంతోషంగా ఉందన్నారు. భారత అంతరిక్ష ప్రయోగ కేంద్రం శ్రీహరికోటతో పాటు ఇతర ఇస్రో కేంద్రాలను కూడా ఈ సిఐఎస్ఎఫ్ దళాలు కంటికి రెప్పలా కాపాడుకుంటున్నాయని గుర్తు చేశారు. ప్రజల మధ్య దేశరక్షణ కోసం అవగాహన కల్పించ డానికి ఇటువంటి యాత్ర ధైర్యసాహసాలతో చేస్తున్న వారిని ఆయన అభినందించారు.

సూపర్‌స్టార్ రజనీకాంత్ ఆహ్వానం: తమిళనాడులోకి ప్రవేశించిన సిఐఎస్ఎఫ్ కోస్తా సైకిల్‌యాత్రను తమిళ సూపర్‌స్టార్ రజనీకాంత్ ఘనంగా ఘనంగా స్వాగతించారు. ఆయన ఒక ప్రకటన చేస్తూ మన దేశ రక్షణ కోసం కష్టపడుతున్న సిఐఎస్ఎఫ్ సైనికుల పనితీరును అభినందించారు. గతంలో 26/11 దాడిలో ఉగ్రవాదులు సముద్రం గుండా వచ్చి దాడి చేసిన ఘటనను ఆయన గుర్తు చేశారు. సముద్ర తీరప్రాంతాల్లో నివసించే ప్రజలు కొత్త వ్యక్తుల కదలికలపై అప్రమత్తంగా ఉండాలని రజనీకాంత్ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

విద్యార్థి వీసాలకు యుఎస్‌లో కోత..

41 శాతం దరఖాస్తుల తిరస్కరణ

వాషింగ్టన్, మార్చి 24: విదేశాల్లో పైచదువులు చదవాలన్నది చాలామంది కల. అందులోనూ అమెరికాలో ఉన్నత విద్యఅభ్యసించేందుకు మరింత అధికంగా మక్కువ చూపుతుంటారు. అలా చాలా దేశాల నుంచి యేటా ఎంతో మంది విద్యార్థులు అగ్రరాజ్యానికి వెళ్తుంటారు. అయితే, గత కొంతకాలంగా ఈ విద్యార్థి వీసాల సంఖ్యకు అమెరికా సర్కారు భారీగా కత్తెర వేస్తోంది. గత ఆర్థిక సంవత్సరంలో ఏకంగా 41 శాతం వీసా దరఖాస్తులను తిరస్కరించింది. దశాబ్దం క్రితంతో పోలిస్తే ఎఫ్-1 వీసాల తిరస్కరణ దాదాపు రెట్టింపు కావడం గమనార్హం.

అమెరికా విదేశాంగ శాఖ గణాంకాల ప్రకారం 2023-24ఆర్థిక సంవత్సరంలో ఎఫ్-1 వీసాల కోసం 6.79 లక్షల దరఖాస్తులు రాగా ఇందులో 2.79లక్షల (దాదాపు 41 శాతం) దరఖాస్తులను అధికారులు తిరస్కరించారు. అంతకుముందు 2022-23 ఆర్థిక సంవత్సరంలో 6.99 లక్షల దరఖాస్తుల్లో 2.53 లక్షల (36 శాతం) అప్లికేషన్లకు అధికారులు ఆమోదం తెలపలేదు. 2013-14ఆర్థిక సంవత్సరంలో 7.69 లక్షల మంది విద్యార్థి వీసాల కోసం దరఖాస్తు చేసుకోగా.. 1.73 లక్షల (23 శాతం) అప్లికేషన్లు తిరస్కరణకు గురయ్యాయి. నాటితో పోలిస్తే గతేడాది సంఖ్య దాదాపు రెట్టింపుగా ఉంది. అయితే, దేశాల వారీగా తిరస్కరణకు గురైన వారి సంఖ్యను అమెరికా వెల్లడించలేదు. కానీ, గతేడాది డిసెంబరు 9 నాటి వరకు ఉన్న గణాంకాల ప్రకారం 2024 సంవత్సరం తొలి 9 నెలల్లో భారతీయ విద్యార్థులకు ఎఫ్-1 వీసాలు 38 శాతం తగ్గినట్లు తెలిసింది. కొవిడ్ తర్వాత భారతీయ విద్యార్థులకు వీసాలు ఈ స్థాయిలో తగ్గడం ఇదే తొలిసారి. బ్యూరో ఆఫ్ కాన్సులర్ అఫైర్స్ నెలవారీ నివేదికల డేటా ప్రకారం 2024 జనవరి నుంచి సెప్టెంబరు మధ్య 64 వేల మంది భారతీయ విద్యార్థులకు ఎఫ్-1 వీసాలను జారీ చేశారు. అంతకుముందు 2023 ఇదే సమయంలో ఈ సంఖ్య 1.03 లక్షలుగా ఉండటం గమనార్హం. **ఏమిటి ఎఫ్-1 వీసా?:** ఎఫ్-1 వీసా అనేది నాన్-ఇమిగ్రెంట్ వీసా. ప్రపంచవ్యాప్తంగా ఉన్న విద్యార్థులు అమెరికాలో ఫుల్‌టైమ్ విద్యను అభ్యసించేందుకు ఈ వీసా అనుమతినిస్తుంది. ఆగస్టు-డిసెంబరు సెమిస్టర్ సమయంలోనే మన విద్యార్థులు అధికంగా వెళ్తుంటారు.

అమెరికాది దుందుడుకు చర్య

సెకండ్ లేడీ ఉషావాన్స్ పర్యటనపై గ్రీన్‌ల్యాండ్ పిఎం

నుక్, మార్చి 24: అమెరికా అధ్యక్ష కార్యవర్గంలోని కీలక అధికారులు, సెకండ్ లేడీ ఉషా వాన్స్ తమ దేశంలో అనధికారిక పర్యటనకు రానుండటాన్ని గ్రీన్‌ల్యాండ్ తప్పుపట్టింది. దానిని ఓ దుందుడుకు చర్యగా అభివర్ణించింది. ఈ మేరకు ప్రధాని మూట్ బి ఎగీడ్ ఓ ఇంటర్వ్యూలో కీలక వ్యాఖ్యలు చేశారు. ఇక అమెరికా జాతీయ భద్రతా సలహాదారు వాల్జ్ పర్యటనపై కూడా ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. 'అమెరికా భద్రతా సలహాదారు గ్రీన్‌ల్యాండ్‌లో ఏం చేస్తున్నారు. మాపై శక్తి ప్రదర్శనకే ఆయన వస్తున్నారు. ఆ పర్యటనతో ట్రంప్ ప్రణాళికలపై అమెరికన్లకు నమ్మకం పెరుగుతుంది' అని వ్యాఖ్యానించారు. మరోవైపు ఇటీవల ఎన్నికల్లో విజయం సాధించిన నేత ఫ్రెడ్రిక్ నీల్సన్ మాట్లాడుతూ తమ దేశమంటే చిన్నచూపును అమెరికన్ల పర్యటన తెలియజేస్తోందన్నారు. ఇక డెన్మార్క్ ప్రధాని ఫ్రెడ్రిక్సన్ ఓ వార్తా సంస్థకు తన స్పందన తెలియజేశారు. అమెరికా ప్రతినిధి బృందం పర్యటనను కొంత తీవ్రంగానే తీసుకోవాల్సి ఉంటుందన్నారు. గ్రీన్‌ల్యాండ్‌లో జరిగే సంప్రదాయ డాగ్‌స్లెడ్ రేస్‌ను వీక్షించేందుకు ఉషావాన్స్ పర్యటించనున్నట్లు శ్వేతసౌధం వెల్లడించింది. అంతేకాదు ఉషతోపాటు ఆమె కుమారుడు, అమెరికా ప్రతినిధుల బృందం ఉంటుందని పేర్కొంది. గ్రీన్‌ల్యాండ్ సంప్రదాయాలను ఆమె తెలుసుకొంటారని వెల్లడించింది. 1953 వరకు డెన్మార్క్ గ్రీన్‌ల్యాండ్ కాలనీగానే కొనసాగింది. ఆ తర్వాత దానికి స్వయం పాలనకు సంబంధించిన అవకాశాలు వచ్చాయి. 2009లో తమ భూభాగంపై ఖనిజాలు, శాంతి భద్రతలు, కోర్టులు-చట్టాలపై అధికారాలు సంక్ర మించాయి. ఇప్పటికే డెన్మార్క్ చేతిలో భద్రత, విదేశాంగ విధానం, ద్రవ్య పరపతి విధానం ఉన్నాయి.

సిమ్లా ఎయిర్ పోర్టులో రన్‌వే నుంచి దూసుకెళ్లిన విమానం

తీవ్ర భయాందోళనలకు గురైన ప్రయాణికులు

సిమ్లా, మార్చి 24: సిమ్లా ఎయిర్‌పోర్టులో ఓ భారీ విమాన ప్రమాదం తృటిలో తప్పింది. అలయన్స్ ఎయిర్ ఫ్లయిట్ నేడు రన్‌వే నుంచి అదుపు తప్పి దూసుకెళ్లింది. ఈ విమానంలో హిమాచల్ ప్రదేశ్ డిప్యూటీ సిఎం ముఖేశ్ అగ్నిహోత్రి, రాష్ట్ర డిజిపి అతుల్ వర్మ సహా 44 మంది ప్రయాణికులు ఉన్నారు. ఢిల్లీ నుంచి బయల్దేరి సిమ్లాలో ల్యాండింగ్ చేసే సమ యంలో విమానం బ్రేకులు ఫెయిల్ అయ్యాయి. దీంతో పైలట్ విషయాన్ని ప్రయాణికులకు తెలియజేసి, ఎమర్జెన్సీ బ్రేకులు వేసేందుకు తీవ్రంగా ప్రయత్నించారు. ప్రయాణికులు ఒక్క సారిగా తీవ్ర భయాందోళనలకు లోనయ్యారు. ఈ ప్రమాదంపై ఆలయన్స్ ఎయిర్ ఇప్పటి వరకు స్పందించలేదు. ఈ విమానం ఢిల్లీ, సిమ్లా, ధర్మశాల, ఢిల్లీ మధ్య ప్రయాణిస్తుంది. ఈ ఉదయం మేము విమానంలో సిమ్లా చేరు కొన్నాం. ల్యాండింగ్ సమయంలో కొన్ని సమ స్యలు ఎదురయ్యాయి. సాంకేతిక అంశాలు నాకు తెలియదు. కానీ, విమానం ఎక్కడ దిగాలో అక్కడ ల్యాండ్ కాలేదు. ఆగాల్సిన చోట ఆగలేదు. రన్‌వే చివరికి దూసుకెళ్లి ఆగింది. వేగాన్ని తగ్గించేందుకు శక్తిమంతమైన బ్రేకులు వేయాల్సి వచ్చింది. ఆ తర్వాత మరో 25 నిమిషాలపాటు విమానంలోనే ఉండిపోవాల్సి వచ్చింది అని హిమాచల్ ప్రదేశ్ డిప్యూటీ సిఎం అగ్నిహోత్రి తెలిపారు.

అమెరికా వాణిజ్య ప్రతినిధి భారత్‌లో పర్యటన



న్యూఢిల్లీ, మార్చి 24: అమెరికా వాణిజ్య ప్రతినిధి బ్రెండన్ లించ్ మార్చి 25 నుంచి 29వ తేదీ వరకు భారత్‌లో పర్యటించన్నుట్లు అధికారులు పేర్కొన్నారు. భారత్ అధిక సుంకాలు విధిస్తోందని ఏప్రిల్ 2 నుంచి ప్రతీకార సుంకాలు తప్పవంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరిస్తున్న విషయం తెలిసిందే. ఇతర దేశాలతో ట్రంప్ వాణిజ్య యుద్ధాలను కొనసాగిస్తున్న వేళ ఆ దేశానికి చెందిన వాణిజ్య ప్రతినిధి భారత్‌లో పర్యటిం చడం ప్రాధాన్యం సంతరించుకుంది. దక్షిణ, మధ్య ఆసియాకు అమెరికా సహాయ వాణిజ్య ప్రతినిధిగా ఉన్న బ్రెండన్ లించ్, యూఎస్ అధికారుల బృందంతో కలిసి వచ్చే నెలలో భారత్ రానున్నారని, అయిదు రోజుల పర్యటనలో భాగంగా ఇరు దేశాల మధ్య వాణిజ్యం, సుంకాల అమలు మొదలైన విషయా లగురించి వాణిజ్య మంత్రి పియూష్ గోయల్ సహా ఇతర భారత అధికారులతో చర్చలు జరపనున్నారని అధికారిక వర్గాలు పేర్కొంటున్నాయి. లెవీలు, మార్కెట్ యాక్సెస్‌కు సంబంధించిన సమస్యలను పరిష్కరించే పలు ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాల గురించి కూడా మాట్లాడుకోనున్నట్లు వెల్లడించాయి. భారతదేశంతో పెట్టుబడి, వాణిజ్య సంబంధాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడానికి నిబద్ధతతో ఉన్నామని, త్వరలో భారత అధికారులతో చర్చలు జరపడానికి ఎదురు చూస్తున్నామని బ్రెండన్ లించ్ పేర్కొ న్నట్లు అంతర్జాతీయ మీడియా వర్గాలు వెల్లడిం చాయి. ట్రంప్ సు

25-3Pg6exHMNWJQE.qxd:25-3Pg6exHMNWJQE.qxd 01/01/01 10:21 AM Page 1

దుర్గమ్మ వారి అలంకారానికి నూతన బంగారునగలు

ఇంద్రకీలాద్రి, మార్చి 24, ప్రభాత'వార్త' : దుర్గమ్మ వారి అలంకార నిమిత్తం 16 గ్రాముల బంగారు సత్తు, బులాకీలను హైదరాబాద్‌కు చెందిన టి శ్రీకాంత్ దంపతులు సోమవారం ఆలయ డిప్యూటి ఇఒ ఎం రత్నరాజుకు అందించారు. దాతలకు దుర్గమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసిన అనంతరం వారికి దుర్గమ్మవారి ప్రసాదాలు, శేషవస్త్రం, మెమంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

బిసిలకు 52శాతం రిజర్వేషన్లివ్వాలి

విజయవాడ, మార్చి 24, ప్రభాతవార్త : బిసిలకు అన్నింటా 52% రిజర్వేష్లన్వివ్వా ల్సిందేనని మాజీ డిజిపి, బిఎస్‌పి ఏపి సమన్వయకర్త డా పూర్ణచంద్రరావు డిమాండ్ చేశారు. విజయవాడలో ఆయన మీడియాతో మాట్లాడుతూ బీహార్‌లో జరిగిన జనగణనలో 65% బిసిలుండడంతో వారికి 65%రిజర్వేషన్లిస్తున్నట్లు బీహార్ సిఎం నితీష్‌కుమార్ ప్రకటించారని, కానీ అదేసమయంలో ఏపిలో జరిగిన బిసి కులగణన లో మాత్రం గత జగన్ ప్రభుత్వం, ప్రస్తుత కూటమి ప్రభుత్వాలు బిసిల జనగణన వివరాలు చెప్పకుండా దాటవేస్తున్నారని ఆరోపించారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం వద్ద వున్న లెక్కల ప్రకారం 51.69% బిసిలున్నారన్నారు. టిడిపి అంటే బిసిల పార్టీ అని చెప్పే చంద్రబాబు నాయుడు తమ ప్రభుత్వం వద్ద వున్న అసలైన జనగణన లో బిసిల లెక్కలు వెల్లడించాలని డిమాండ్ చేశారు. బిసిలకు విద్య, ఉద్యోగం, స్థానిక సంస్థల్లో పదవులు అన్నింటా 52శాతం రిజర్వేషన్లివ్వాలని డిమాండ్ చేవారు. మా కులాల జనాభాకు తగినంత రిజర్వేషన్లివ్వకుంటే మిమ్ములను మేమెందుకు ఎన్నుకోవాలని సూటిగా ప్రశ్నించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ బి పరంజ్యోతి, పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బి గౌతమ్ కుమార్ పాల్గొన్నారు.

మెడికల్ కౌన్సిల్ సభ్యుడిగా డాక్టర్ సూర్యదేవర కేశవరావుబాబు

విజయవాడ, మార్చి 24, ప్రభాతవార్త ప్రతినిధి: వైద్య రంగంలో విశేష సేవలందించిన డాక్టర్ సూర్యదేవర కేశవరావు బాబు ప్రతిష్టాత్మకమైన పదవికి ఎంపికయ్యారు. ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ సభ్యుడిగా ఆయనను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆంధ్ర విశ్వ విద్యాలయం నుంచి ఎంబీబీఎస్ పూర్తి చేసిన డాక్టర్ కేశవరావుబాబు.. మధుమేహ చికిత్సా నిపుణులుగా విశిష్ట ఖ్యాతి గడించారు. మధుమేహం, రక్తపోటుకు సంబంధించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు తెలుగు భాషలో పలు రచనలు చేసి, వైద్య పరిశోధనల్లోనూ తనదైన ముద్ర వేసుకున్నారు. విజయవాడ నగరపాలక సంస్థ ఓడీఏ ప్రాజెక్టు వైద్యాధికారిగా, వీఎంసీ అర్బన్ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసరుగా, వీఎంసీ స్కూల్ హెల్త్ ప్రాజెక్ట్ హెల్త్ ఆఫీసరుగా సేవలందించారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ విజయవాడ అధ్యక్షుడిగా సమర్థవంతంగా సేవలందించిన డాక్టర్ కేశవరావుబాబు.. ప్రస్తుతం ఐఎంఏ స్టేట్ వర్కింగ్ కౌన్సిల్ మెంబరుగా వ్యవహరిస్తున్నారు. అంతేకాకుండా, హాస్పిటల్ బోర్డ్ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ నిర్వహించిన పలు కార్యక్రమాలకు పరిశీలకుడిగా వ్యవహరించారు.

రాజమహేంద్రవరంలో జంట హత్యలు

ప్రియుడే కాల యముడు - ప్రియురాలితో పాటు ఆమె తల్లి హత్య

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మార్చి 24(ప్రభాతవార్త): ప్రియుడే కాలయయుడు గా మారి ప్రియురాలితోపాటు ఆమె తల్లిని హత్య చేసి పరారైన సంఘటన రాజమహేంద్రవరం రూరల్ హుకుంపేట లో చోటుచేసుకుంది. బొమ్మూరు సీఐ కాశీ విశ్వనాథం తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఏలూరు ఏఎస్ఆర్ స్టేడియం కూడలి వెనక మసీదు వీధికి చెందిన అబ్దుల్ మజీదుకు ఇద్దరు భార్యలు. మజీద్, రెండో భార్య ఎండీ సాల్మ(38) దంపతులకు సామ్య అలియాస్ సన(16) కుమార్తెకలదు. మజీద్ మొదటి భార్యకు ముగ్గురు కుమారులున్నారు. వారు రాజమహేంద్రవరంలో స్థిరపడ్డారు. మూడేళ్ల కిందట మజీద్ అనారోగ్యంతో మృతి చెందారు. నాటి నుంచి రెండవ భార్య కుమార్తె సన పలు ఈవెంట్స్ లో వ్యాఖ్యాతగా చేస్తూ తల్లితో జీవిస్తోంది శ్రీకాకుళం జిల్లా నందిగాం మండలం కొత్తవీధికి చెందిన పిల్లా శివకుమార్ ప్రస్తుతం హైదరాబాద్ లో ఉంటూ సినిమాల్లో లైట్ బాయ్గా చేస్తుంటాడు.

జగ్గయ్యపేట మున్సిపాలిటీ నుండి చరిత్రాత్మక బడ్జెట్

- అభినందించిన ఎమ్మెల్యే రాజగోపాల్ - మద్దతు పలికిన జనసేన

- అభివృద్ధి లేదంటూ నిరసన వ్యక్తంచేసిన వైఎస్సార్సీ

జగ్గయ్యపేట, మార్చి 24, ప్రభాతవార్త : ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మున్సిపాల్టీ చారిత్రాత్మక బడ్జెట్ (2025-26)ను ప్రవేశపెట్టిందని తెలుగుదేశం పార్టీ జాతీయ కోశాధికారి, ఎంఎల్ఏ, మున్సిపల్ ఎక్స-అఫీసియో సభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అభినందించారు. సోమవారం కౌన్సిల్ సమావేశ మందిరంలో జరిగిన 2025-26 బడ్జెట్ సాధారణ సమావేశానికి చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర అధ్యక్షత వహించారు. జగ్గయ్యపేట చరిత్రలో ఏనాడూ లేని విధంగా అభివృద్ధికి పెద్దపీట వేస్తూ దాదాపు రూ.30 కోట్ల వార్షిక బడ్జెట్‌ను సభలో ఆమోదించారు. అయితే కూటమిలోని జనసేన పార్టీ కౌన్సిలర్లు బడ్జెట్‌కు మద్దుతు పలుకగా ప్రతిపక్ష వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు ముగ్గురు వట్టెం మనోహర్, వైస్‌చైర్‌పర్సన్ హఫీజున్నీసా ఫిరోజ్‌ఖాన్, కో-ఆప్షన్ సభ్యురాలు బషీరున్నీస మున్సిపాల్టీలో అవినీతి జరుగుతుందని, దాదాపు రూ.20 కోట్ల అక్రమ లేఅవుట్ల వలన మున్సిపాల్టీ నష్టపోతోందని, ఇందులో కమిషనర్, చైర్మన్, టౌన్‌ప్లానింగ్ అధికారుల వాటా ఎంత అంటూ పోడియం ముందు బైఠాయించి నిరసన వ్యక్తంచేశారు. సభ్యులు కుర్చీల్లో కూర్చోవాలని ఎన్నిసార్లు చైర్మన్ సూచించినా వినకపోవటంతో చైర్మన్ రాఘవేంద్ర, వైఎస్ఆర్‌సిపి కౌన్సిలర్, పట్టణపార్టీ అధ్యక్షులు వట్టెం మనోహర్‌ను సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. కొద్దిసేపటి అనంతరం సస్పెన్షన్‌ను రద్దు చేస్తున్నట్లు ఎంఎల్ఏ రాజగోపాల్ ప్రకటించారు. పలు గ్రాంట్ల ద్వారా రూ.9.85 కోట్లతో పలు అభివృద్ధి పనులకు సభలో ఆమోదం తెలిపారు. ఎంఎల్ఏ కృషితో డిఎంఎఫ్‌టి గ్రాంటు ద్వారా దాదాపు రూ.7కోట్లకు పైగా, 15 ఆర్థిక సంఘం నిధులతో రూ.1.50 కోట్లతో పలు వార్డుల్లో మౌళిక సదుపాయాలు కల్పించే అంశాలను ఆమోదించారు. ఇంత వరకు ఎన్నడూ రూ.9.50 కోట్లకు పైగా నిధులు అభివృద్ధి పనులకు సంబంధించిన అంశాలను కౌన్సిల్‌లో పొందుపర్చలేదని ఇది చారిత్రాత్మక బడ్జెట్ అని చైర్మన్ రాఘవేంద్ర అన్నారు. అక్రమ లే-అవుట్లపై కఠిన చర్యలు తీసుకోవాలని, స్పష్టమైన హామీ ఇవ్వాలని కౌన్సిలర్ మనోహర్ చైర్మన్‌తో వాగ్వాదానికి దిగటంతో సభలో కొద్దిసేపు గంద్రగోళ పరిస్థితి నెలకుంది. జనసేన నేత, వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకర్ మాట్లాడుతూ మున్సిపల్ అధికారగణం తీరు బాగుగా లేదని, ఇంగిత జ్ఞానం కూడా లేదని, పలు అంశాలపై ఆరోపణలు చేస్తూ మండిపడ్డారు. సమావేశంలో జనసేన యువనేత సామినేని వెంకట కృష్ణప్రసాద్‌తోపాటు, అధికార టిడిపి కౌన్సిలర్లు, ఎస్ఐ రాజు పలు విభాగాల సిబ్బంది కూడా పాల్గొన్నారు.

మున్సిపల్ బడ్జెట్‌ను చైర్మన్ రాఘవేంద్ర, ఎంఎల్ఏ రాజగోపాల్‌లకు ప్రత్యేక బ్యాగ్ ద్వారా అందజేస్తున్న కమిషనర్ రామ్మోహన్.

నష్ట పోయిన రైతును ప్రభుత్వం ఆదుకోవాలి

వచ్చేది మన ప్రభుత్వమే - వచ్చిన నెలకే రైతుల కళ్లలో ఆనందం కలిగిస్తా

పులివెందుల,మార్చి24,ప్రభాతవార్త: నియోజక వర్గంలోని లింగాల మండలంలోను మరియు సరిహద్దు శివారులోనీ అనంత జిల్లా గ్రామాలలో శనివారం రాత్రి కురిసిన అకాల వడగండ్ల వర్షానికి కనీ వినీ ఎరుగని రీతిలో అపార నష్టం వాటిల్లింద ని మాజీ సిఎం జగన్ మోహన్ రెడ్డి అన్నారు.సోమవారం లవైఎస్సార్ జిల్లాలలోని లింగాల మండలం లోని పార్న పల్లి ,తాతిరెడ్డిపల్లి గ్రామంలో అకాల వర్షం కారణంగా పడిపోయిన అరటి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా పంట నష్టపోయిన రైతులతో ఆయన మాట్లాడారు. పంట నష్టం కారణంగా వారి ఆవేదనను అర్థం చేసుకు న్నారు. రైతులను ఆదుకుంటా మని హామీ ఇచ్చారు. ప్రభుత్వం ఆదుకోకపోతే రైతుల కోసం పోరాటం చేస్తామన్నారు.అనంతరం మీడియా సమావేశంలో వైకాపా అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రైతులపై కపట ప్రేమ చూపుతోంద న్నారు.రాష్ట్రంలో అకాల వర్షాల కారణంగా రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని ఇలాంటి సమయంలో ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైతులకు భీమా, ఇన్ పుట్ సబ్సిడీ అందజే యాలన్నారు. ఇలాంటి సమయంలో ప్రభుత్వం వారసత్వంతో వ్యవహరించాలన్నారు. కూటమి ప్రభుత్వంలో ఉచిత పంటల బీమాను ఎత్తి వేశారు అని చంద్రబాబు ప్రభుత్వంలో రైతులకు సున్నా వడ్డీ రుణాలు కూడా అందడం లేదనీ రైతులకు ఇన్పుట్ సబ్సిడీ, భీమా ఇవ్వాలి అని డిమాండ్ చేశారు.అకాల వర్షాల కారణంగా రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. వర్షాలు, గాలులతో పంట నష్టం తీవ్రంగా ఏర్పడిందనీ అరటి టన్ను నెల కిందట రూ.26 వేలు ధర పలికితే ఇప్పుడు ఎవరూ అడిగేవారు కానీ కొనే వారు లేరు అని ప్రభుత్వం కొనుగోలు చేయాలి అని డిమాండ్ చేశారు. వైఎస్సార్సీపీ హయాంలో ఉచిత పంటల బీమా రైతులకు హక్కుగా ఉండేది అని , మన వైఎస్సార్సీపీ పాలనలో ప్రతీ రైతుకు న్యాయం చేశామన్నా రు. అరటి సాగులో రాష్ట్రంలోనే పులివెందుల నంబర్ వన్ స్థానంలో ఉందినీ మా ప్రభుత్వంలో రూ.25 కోట్లతో ఇంటిగ్రేటెడ్ కోల్డ్ స్టోరేజ్లు ఏర్పాటు చేశామని కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇంటిగ్రేటెడ్ కోల్డ్ స్టోరేజ్లు కూడా వాడుకోలేక పోతున్నారు.ప్రభుత్వం స్పందించి యూజర్ ఏజెన్సీకి అప్పగించి ఉంటే నష్టం జరిగేది కాదన్నారు. మళ్లీ అధికారంలోకి వచ్చేది మన ప్రభుత్వమే అని మళ్లీ ప్రతీ రైతు కళ్లలో ఆనందం కనిపించేలా చేస్తామన్నారు.

నేల కొరిగిన అరటిని మాజీ సిఎంకి చూపిస్తున్న రైతులు

ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌ను సత్కరించిన ఎపిఎన్జీజివో నేతలు

విజయవాడ, మార్చి24,ప్రభాత వార్తప్రతినిధి:ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సచివాలయంలో ఆర్థిక శాఖా మంత్రి పయ్యావుల కేశవ్‌ను మన రాష్ట్ర ఏపీఎన్జీజివో అధ్యక్షులు కా. కె. వి. శివారెడ్డి.ప్రధాన కార్యదర్శి కా. ఎ. విద్యాసాగర్ మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలియ జేశారు.రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు జి.పి.ఎఫ్., ఏ.పి.జి.ఎల్.ఐ లకు సంబంధించిన రు.6200 కోట్ల బకాయిలు చెల్లించినందులకు ధన్యవాదములు తెలియజేశారు. ప్రభుత్వంలో భాగస్వాములయిన ఉద్యోగుల బాగోగులు చూసుకోవడం ప్రభుత్వ బాధ్యత, అందుకనే ముఖ్యమంత్రి గారు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని నిధులు విడుదల చేశారని మంత్రి తెలియజేశారు. పబ్లిక్ సెక్టార్ ఉద్యోగులు, గురుకుల ఉద్యోగులకు పదవీ విరమణ వయసు 62 సంవత్సరాలకు పెంచే విషయం, మిగిలిన కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని, పి.ఆర్.సి కమీషన్ చైర్మన్ ని నియామకం వంటి విషయాలను ఆర్థిక మంత్రి దృష్టికి తీసుకొని వచ్చి చర్చించారు.ఈ కార్యక్రమంలో ఏపీ ఎన్జీజివో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కె. జగదీశ్వర రావు, కోశాధికారి రంగారావు, నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘ అధ్యక్షులు ఎన్. చంద్రశేఖర్, విజయవాడ నగర శాఖ అధ్యక్షులు సి హెచ్. సి. వి. ఆర్. ప్రసాద్, కాపిటల్ సిటీ అమరావతి కార్యనిర్వాహక కార్యదర్శి ఎన్. భారతీ ప్రసాద్, రాష్ట్ర మహిళా విభాగం నాయకురాలు పి.సురేఖ పాల్గొన్నారు.

బలభద్రపురంలో 31వైద్య బృందాలతో క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు

- ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్

సచివాలయం,మార్చి 24,ప్రభాతవార్త : తూర్పుగోదావరి జిల్లా బలభద్రపురం గ్రామంలో 31వైద్య బృందాలతో సార్వత్రిక క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలను నిర్వహించారని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖమంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు.ఇటీవల అసెంబ్లీ సమావేశాల్లో అనపర్తి శాసన సభ్యులను బలభద్రపురంలో క్యాన్సర్ కేసులు అధికంగా నమోదు అవడంతో పాటు మరణాలు కడా సంభవిస్తున్నట్లు సభ దృష్టికి తెచ్చారని పేర్కొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర సచివాలయంలోఆయన మీడియాతో మాట్లాడుతూ ఆరోగ్యశాఖ ఇప్పటికే నవంబర్ 2024నుండి నోటి రొమ్ము,గర్భాశయ క్యాన్సర్ నిర్ధారణ చేసే సార్వత్రిక క్యాన్సర్ స్క్రీనింగ్‌ను నిర్వహిస్తుందని ఇప్పటికే 47శాతం జనాభాను కవర్ చేయడం జరిగిందన్నారు.బలభద్రపురంలో 3500గృహాలుండగా 10.800మంది జనాభా ఉండగా వైద్యబృందాలు 2025మార్చి 22,23 తేదీల్లో 8830మంది వ్యక్తులను కవర్ చేసూ 2803గృహాలను స్క్రీ చేయడం జరిగిందని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు.సమావేశంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రదాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు మాట్లాడుతూ క్యాన్సర్ అనేది నేడుప్రపంచ వ్యాప్తంగా ఉన్న వ్యాధిని క్యాన్సర్‌వా ్యధిని ప్రాదమిక దశలోనేగుర్తించ గలిగితే మెరుగైన ఫలితాలు వస్తాయని సకాలంలో తగిన నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని విజ్ఞప్తి చేశారు. క్యాన్సర్‌అనుమానిత కేసులుగా గుర్తించినవారికి మెరుగైన చికిత్సలకై విశాఖపట్నం హోమీబాబా క్యాన్సర్‌కేంద్రం ద్వారా గాని లేదా ఎన్టీఆర్ వైద్యసేవలో ఎంపానల్డ్ ఆసుపత్రుల్లో చికిత్స పొందాలని వారికే ఆప్షన్ ఇవ్వడం జరిగిందన్నారు,అంతేగాక కాన్సర్‌కు సంబంధించి ఎన్టీఆర్ వైద్యసేవలో 256ప్రొసీజర్లను పొందుపర్చడం జరిగిందన్నారు.

విద్యార్థులకు స్కాలర్‌షిప్పులను ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌తో కలిసి అందిస్తున్న మంత్రి పార్థసారథి

మలబార్ సామాజిక బాధ్యత అభినందనీయం : మంత్రి కొలుసు పార్థసారథి

విజయవాడ, మార్చి 24, ప్రభాతవార్త : సామాజిక బాధ్యతతో మలబార్ అందిస్తున్న సేవలు అభినందనీయమని సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. సోమవారం విజయవాడలో మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ నేతృత్వంలో విద్యార్థినిలకు ఇచ్చే స్కాలర్‌షిప్పులను మంత్రి చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 60 వేల మందికి దేశవ్యాప్తంగా భోజనం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.

ఎర్రచందనం అక్రమ రవాణాపై ఉక్కుపాదం

- ముద్దాయిపై పిడి యాక్ట్ అమలు

ఎర్రచందనం తిరుపతి కార్పొరేషన్, మార్చి 24, ప్రభాతవార్త ఎర్రచందనం అక్రమ రవాణాకు పలు కేసుల్లో ముద్దాయిగా ఉన్న తమిళనాడుకు చెందిన శివమణి గోవిందన్ ఎలియాస్ శివమణిపై పీడీయాక్ట్‌ను టాస్క్ ఫోర్సు అధికారులు అమలు చేశారు. టాస్క్ ఫోర్స్ హెడ్ ఎల్. సుబ్బారాయుడు ప్రత్యేక కార్యాచరణ అమలులో భాగంగా టాస్క్ ఫోర్సు ఎస్పీ పీ.శ్రీనివాస్ అధ్వర్యంలో ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధించడమే కాకుండా నమోదైన కేసులను నిరూపించే విధంగా దర్యాప్తు చేపడుతున్నారు. ఇందులో భాగంగా ఎర్రచందనం అక్రమ రవాణాకు చెందిన కేసుల్లో ముద్దాయిగా ఉన్న శివమణి గోవిందన్ (35)ను అరెస్టు చేశారు. ఇతను తమిళనాడు తిరువన్నామలై జిల్లా జమునామత్తూరు తాలూకా, అత్తిపట్టు పోస్టు లోని నల్లపట్టు గ్రామానికి చెందిన వ్యక్తి. ఇతనిపై పీడీ యాక్ట్ కు టాస్క్ ఫోర్స్ హెడ్ ఎల్. సుబ్బారాయుడు సిఫారసు చేశారు. ఈ మేరకు తిరుపతి జిల్లా కలెక్టరు, జిల్లా మెజిస్ట్రేట్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ గారు పీడీ యాక్ట్ అమలుకు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ వ్యక్తి విలువైన ఎర్రచందనాన్ని కొల్లగొడుతూ అటవీ వన్య మృగాల చట్టాలను ఉల్లంఘించి నేరములు చేస్తూ ప్రజా జీవనానికి ఆటంకం కలిగిస్తున్నది.

తిరుమల సమాచారం

ఏప్రిల్ 6నుండి ఒంటిమిట్ట కోదండరాముని బ్రహ్మోత్సవాలు

తిరుమల,మార్చి 24ప్రభాత వార్తప్రతి నిధి: టిటిడి ఆధ్వర్యంలోని కడప జిల్లా ఒంటిమిట్ట కోదండరామ స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు ఏప్రిల్ 6వతేదీ నుండి 14వతేదీ వరకు జరగనున్నాయి. ఈ బ్రహ్మోత్సవాలకు సంబంధించి బుక్‌లెట్స్‌ను సోమవారం సాయంత్రం తిరుమల అన్నమయ్య భవనంలో పాలకమండలి చైర్మన్ బిఆర్‌నాయుడు, ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, జెఇఒ వీరబ్రహ్మంతో కలసి బోర్డు సభ్యులు ఆవిష్కరించారు. ఈ బ్రహ్మోత్సవాలకు ఏప్రిల్ 5వతేదీ అంకురార్పణ జరుగుతుంది. ఏప్రిల్ 9న హనుమంతవాహనం, 10న గరుడవాహనం, 11న సాయంత్రం 6.30గంటల నుండి 8.30గంటల వరకు సీతారాముల కల్యాణం వేడుకగా జరగనుందన్నారు. టిటిడి విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులందుకోవాలన్నారు.

టిటిడికి దాతలు విరాళాలు రూ.16.67లక్షలు

తిరుమల,మార్చి 24ప్రభాత వార్తప్రతి నిధి: కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిపై భక్తి విశ్వాసాలతో ఓ దాత పెద్ద మొత్తంలో విరాళాలందజేశారు. విజయవాడకు చెందిన ఎన్. శివరామ్‌ప్రసాద్ ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్‌కు 10,01,116రూపాయలు విరాళంగా అందజేశారు. కాకినాడకు చెందిన ఎలైట్‌ఇన్‌స్ట్రూమెంట్స్ మేనేజింగ్ పార్టనర్ సూర్య నారాయణరెడ్డి 6.66లక్షలు రూపాయలు విరాళాలను సోమవారం ఉదయం టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడుకు డిడిల విరాళాలు అందజేశారు. దాతలను బోర్డుసభ్యురాలు పనబాకలక్ష్మితో కలసి ఛైర్మన్ అభినందించారు.

'కాంతా' చిత్రం తెలుగు, హిందీభాషల్లో

- అందరూ బాగుండాలన్న సినీనటుడుసుమన్

తిరుమల,మార్చి 24ప్రభాతవార్తప్రతినిధి: తాను నటిస్తున్న కాంతా చిత్రం తెలుగు, హిందీభాషల్లో త్వరలోనే విడుదల కానుందని, ఇప్పుడు చిత్రాలు నిర్మాణదశలో ఉన్నాయని సినీనటుడు సుమన్ తెలిపారు. తాను నటిస్తున్న చిత్రాలు మలయాళం, ఒరియా,కన్నడ భాషల్లోనూ రానున్నా యన్నారు. రాష్ట్రం బాగుండాలని, ప్రజలందరూ సంతో షంగా ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు. సోమవారం ఉదయం ఆయన తిరుమలకు చేరుకుని శ్రీవారిని దర్శించుకున్నారు. అందరికీ మంచి జరగాల న్నారు.

వెంకన్న సేవలో వేదవర్ధనతీర్థస్వామి

తిరుమల,మార్చి 24ప్రభాతవార్తప్రతినిధి: ఉడిపి శిరూర్‌మఠం పీఠాధిపతి వేదవర్ధనతీర్థస్వామి సోమవారం ఉదయం తిరుమలకు విచ్చేశారు. శిష్యులతో కలసి వచ్చిన స్వామికి ఆలయ పేష్కార్ రామకృష్ణ, ఆలయ పారుపత్తేదార్ హిమత్‌గిరి,అర్చకులు సాంప్రదాయంగా స్వాగతం పలికారు. ఆలయంలోనికి చేరుకున్న స్వామి ధ్వజస్తంభానికి మొక్కారు. ఆనందనిలయంలో శ్రీవారిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. వేదవర్ధనస్వామికి పెద్దమర్యాద చేశారు.

జ్ఞానామృతం - తాత్విక రహస్య ప్రకాశం గ్రంథం ఆవిష్కరించిన కంచి స్వామి

శ్రీకాళహస్తి,మార్చి 23 ప్రభాతవార్త శ్రీకాళహస్తికి చెందిన కవి,రచయిత పలు గ్రంథాలలో శ్రీకాళహస్తీశ్వరుని మహాత్మ్యాలను తెలియజేసిన ప్రసూనా దోరస్వామి రచించిన 'జ్ఞానామృతం-తాత్విక రహస్య ప్రకాశం' అనే గ్రంథాన్ని సోమవారం కంచికామకోటి పీఠాధిపతి శంకర విజయేంద్ర స్వామి ఆవిష్కరించారు. కంచికామకోటి పీఠాధిపతి తన విజయ యాత్రలో భాగంగా పుణ్యక్షేత్రమైన దక్షిణకైలాసం శ్రీకాళహస్తి దివ్యక్షేత్రంలో ఆరు రోజుల పాటు పూజలు జరుపుటకు వచ్చారు. కైలాసగిరుల్లోని గంగా సదన్‌లో తమ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. స్థానికులకు దిశ దెశ నిర్దేశం చేస్తూ ధార్మిక ప్రవచ నాలతో తన విజయయాత్రను నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తికి చెందిన ప్రసూనాదొరస్వామి రచించిన గ్రంథాన్ని ఆవిష్కరణ కార్యక్రమాలను ఏర్పాటు చేసారు శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రానికి సంబంధించిన నిగూఢ అంశాలతో పాటు వేద వేదాల్లో గల పరాశక్తి అమ్మవారి విశిష్టతను,శ్రీలలితా సహస్రనామాల సమన్వయంతో నసౌందర్యలహరి,,కనక ధారా స్తోత్రాల లాంటి గ్రంథంగా తీర్చి దిద్దారు.ఈ గ్రంథాన్ని ఆవిష్కరించిన విజయేంద్ర సరస్వతి మాట్లాడుతూ గ్రంథాలు సనాతన ధర్మాన్ని చాటాలన్నారు. ఈ గ్రంథంలోమన సనాతన ధర్మం యొక్క మూలాలను అధ్యయనం చేస్తున్నపుడు ముఖ్యమైన అంశం వేదాలు,వేదాంగాల గురించి చక్కని వివరణ పొందుపరచటం కవిలోని ఆధ్యాత్మిక చింతనకు నిదర్శనం అన్నారు.ఈ విభాగంలో మహర్షి వేదవ్యాసుడు భావించిన వేదాల నిర్మాణం వర్గీకరణతో చర్చించబడిందన్నారు.

గ్రంథాన్ని ఆవిష్కరించిన కంచిస్వామి శంకర విజయేంద్రసరస్వతి

మరో సైబర్ నేరంను ఛేధించిన సైబర్ పోలీసులు

- బాధితుడికి రూ.1.35 లక్షలు రికవరీ చేసి ఇచ్చిన వైనం

చిత్తూరు, మార్చి 24 ప్రభాతవార్త: చిత్తూరు సైబర్ పోలీసులు మరో సైబర్ నేరంను చేధించి బాధితుడు పొగొట్టుకున్న 1,35,900 రూపాయలను రికవరీ చేసి ఇచ్చారు. బాధితుడి ప్రమేయం లేకుండా తన క్రెడిట్ కార్డు నుండి రెండు విడతలుగా 1,35,900 రూపాయలు అమెజాన్ పేకి సైబర్ నేరగాళ్ళు కాజేయడంతో సత్వరం గుర్తించి బాధితుడు పోలీసులను ఆశ్రయించడంతో అతను పొగొట్టుకున్న మొత్తం రికవరీ అయ్యింది. చిత్తూరు సబ్ డివిజన్ పరిధిలో యాదమరి మండలానికి చెందిన ఒక వ్యక్తికి ఈ నెల 20వ తేదీ రాత్రి 10.40 గంటలకు అతని ఫోన్‌కు వరుసగా రెండు సార్లు ఓటిపి మెసేజ్‌ల వచ్చాయి. మొదటి సారి 1,12,900 రూపాయలు ఆమెజాన్ పే ద్వారా డెబిట్ అయినట్లు, ఆ తరువాత మరొక సారి 23 వేల రూపాయలు డెబిట్ అయినట్లు మెసేజ్‌లు వచ్చాయి. తన ఫోన్‌కు వచ్చిన మెసేజ్‌లను గుర్తించిన ఆ వ్యక్తి ఏం జరుగుతుందో అర్థం కాక రాత్రి 10.50 గంటలకు యాదమరి ఎస్ఐ ఈశ్వర్ యాదవ్‌కు ఫోన్ చేసి సమాచారం అందించాడు. ఎస్ఐ ఈశ్వర్‌యాదవ్ సూచన మేరకు బాధితుడు నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేసి 21వ తేదీ ఉదయం చిత్తూరు సైబర్ క్రైమ్ పోలీసు రాత పూర్వకంగా ఫిర్యాదు చేశాడు.

25-3P□g7exHMNWJQE.qxd:25-3P□g7exHMNWJQE.qxd 01/01/01 10:20 AM Page 1

కొమురవెల్లి బ్రహ్మోత్సవాల్లో వైభవంగా అగ్నిగుండాలు

కొమురవెల్లి, మార్చి 24, ప్రభాతవార్త : సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండల కేంద్రంలోని కొమురవెల్లి మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల్లో అత్యంత కీలకమైన అగ్నిగుండాల కార్యక్రమం ఆదివారం అర్ధరాత్రి నుంచి ప్రారంభమై సోమవారం వేకవజాము వరకు ఉత్కంఠ భరితంగా కొనసాగింది. దేవాలయం ఆధ్వర్యంలో అగ్నిగుండాల కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్వామి వారి బ్రహ్మోత్సవాల ముగింపు సందర్భంగా నిర్వహించే అగ్నిగుండాలకు ఎంతో ప్రాముఖ్య ఉంది. అగ్నిగుండం దాటి శ్రీ మల్లికార్జున స్వామిని దర్శించుకుంటే కొరిన కోరికలు తీరడడంతో పాటు కష్టాలు తొలిగిపోతాయని భక్తుల నమ్మకం. ఆలయ ఈవో రామాంజ నేయు లు, ధర్మకర్తలు ఆలయ సిబ్బంది, అర్చకులు, ఒగ్గు పూజారుల ఆధ్వర్యంలో స్వామి వారి కళ్యాణ వేదిక అవరణలో రాత్రి 7 గంటలకు వీరభద్ర ప్రస్తాయం, భద్రకాళి పూజ, 11 గంటలకు అగ్నిగుండముల ప్రజ్వలన కార్యక్రమం నిర్వహించారు. సోమవారం ఉదయం 5 గంటలకు గురుపూజ, బలహరణం,అగ్నిగుండాల ప్రవేశం, విజయోత్సం, 11 గంటలకు స్వామి, అమ్మవార్లకు ఏకాదశ రుద్రాభిషేకం,మహామంగళహారతి, మంత్రపుష్పం, జంగమర్చాన. అనంతరం తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు.

ఉత్సవమూర్తులకు పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

పోలీసు సిబ్బందిని అభినందించిన సిపి అనురాధ

జిల్లాలో జరిగే అతిపెద్ద జాతర కొమురవెల్లి మల్లికార్జునస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా గత మూడు నెలల నుంచి 10 ఆదివారాల పాటు ముఖ్యట ఘట్టాలైన చిన్న పట్నం,పెద్ద పట్నం, లస్కర్ బోనాలు, చివరి ఆదివారం అగ్నిగుండాలు సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించిన పోలీసు అధికారులు, సిబ్బందని అమె అభినందించారు.

బిసిలు ఐక్యతతో కూటమిగా ఉద్యమించాలి

అఖిలపక్ష రౌండ్‌టేబుల్ సమావేశంలో వక్తలు

హైదరాబాద్, మార్చి 24,ప్రభాతవార్త: రాజ్యాధికారమే లక్ష్యంగా బిసిలు ఐక్య కూట మిగా ఏర్పడి ఉద్యమించాలని పలువురు వక్తలు సూచించారు. సోమవారం హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో బిసి రాజ్యాధికార సమితి చైర్మన్ దాసు సురేశ్ అధ్యక్షతన జరిగిన అఖిలపక్ష బిసి నాయకుల రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి శాసనమండలి ప్రతిపక్ష నేత మధుసూదనాచారి, ఎంపి ఆర్.కృష్ణయ్య, ఎంఎల్సి అద్దంకి దయాకర్, బిసి ఇంటెలెక్చువల్ ఫోరం చైర్మన్ టి.చిరంజీవులు, ధర్మ సమాజ్ పార్టీ అధ్యక్షులు విశారదన్ మహారాజు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మధుసూదనాచారి మాట్లాడుతూ 75 ఏండ్లుగా బిసిలు రాజకీయంగా అణచివేయబడుతున్నారని తెలిపారు. బిసిలు భేషజాలు వదిలి ఒక శక్తిగా రూపాంతరం చెంది, రాజ్యాధికార సాధనే లక్ష్యంగా ఉద్యమించాలని సూచించారు. ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ బిసి ఉద్యమం బలంగా మారిందన్నారు. చిరంజీవులు మాట్లాడుతూ బిసి ఉద్యమానికి అస్తిత్వబలం, సైద్ధాంతిక పునాది అవసరమన్నారు. సమావేశంలో మాజీ ఎంపి రాపోలు ఆనందభాస్కర్, ఎంబిసి కార్పొరేషన్ మాజీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, బిసి సంఘం నేతలు విఠల్, గుజ్జ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పెద్దఅంబర్‌పేట్ వరకు మెట్రోను విస్తరించండి

అసెంబ్లీలో పద్దులపై మాట్లాడిన ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

హైదరాబాద్, మార్చి 24, ప్రభాతవార్త: పెద్దఅంబర్‌పేట్ వరకు మెట్రోను విస్తరించాల్సిన అవసరం ఉందని ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం హయత్‌నగర్ వరకు విస్తరించే నిడివిని మరో 24కి.మి వరకు పెంచాలని ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్‌రెడ్డిరంగారెడ్డి అన్నారు.శాసనసభలో ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి పద్దుల డిమాండ్‌పై మాట్లాడతూ ప్యూచర్ సిటితో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హైదరాబాద్‌ను అమెరికా,లండన్,ఇస్తాంబుల్ చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. సాగర్‌రోడ్డు, శైలం సిటి మధ్య ఒక గొప్పసిటి వస్తుందని ఆయన తెలిపారు. గత ఎన్నికలలలో మోసం చేసి నన్ను ఓడించి ఫార్మసిటి తో గత పాలకులు విషం చిమ్మాలనుకున్నారని అయితే ప్రజలు వారినికట్టడిచేశారని అన్నారు.గత ప్రభుత్వ హయాంలో మాయమైన చెరువులపై హైడ్రా చర్యలుతీసుకోవాలని సూచించారు. తుర్కయాంజల్ చెరువు మధ్య రోడ్డువేసిన వారి తోనే దాని మట్టిని తొలిగించేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్‌చేశారు. రియలర్ట్ కంపెనీలకు చెరువులు అప్పగించడంతో 141చెరువుల విస్తీర్ణం తగ్గిపోయిందని లేక్‌వ్యూపేరుతో వెంచర్లు చేసుకొని ప్రభుత్వ జాగలు అమ్ముకొంటున్నారని వారిపై హైడ్రా కొరఢా విదిలించాలనిఆయన సూచించారు. జంట నగరాలకు కృష్ణానది నీటిని తెచ్చింది కాంగ్రెస్, గోదావరి నీళ్లు తెచ్చేది కూడ మూసిలో నింపేది కూడా కాంగ్రెస్ అని ఆయన అన్నారు. మూసి ప్రక్షాళన చేయాలని ఆయన కోరారు.గత ప్రభుత్వం మున్సిపాల్టీలను కుదవబెట్టి అప్పులు తెచ్చి వాటిని డైవర్షన్ చేసిందని ఆరోపించారు. మౌళిక సదుపాయలు కొత్త మున్సిపాల్టీలలో కల్పించాలని సూచించారు. కొత్తమున్సిపాల్టీలకు 4500 కోట్ల రూపాయలు కేటాయించాలిన కోరారు. సైకిల్‌కు సైకిల్,బైకు బైకు, కారుకు కారు అని గత వరదల సమయంలో హామి ఇచ్చిన రాజకీయపార్టీలు ప్రజలను మోసం చేశారని ఇప్పటికీ వారిహామిలు ఏమైనాయని ప్రశ్నించారు. హైదరాబాద్‌ను మురికి కూపంగా గత పాలకులు మార్చినారని ఆయన ఆరోపించారు. రంగారెడ్డి కలెక్టరేట్ ఎదుటను 95ఎకరాల భూమిని కబ్జా చేశారని ఆయన ఆవేదన చెందారు. బతుకమ్మకుంటలో నీళ్లు నింపుతామని ఆయన తెలిపారు.

ఆర్థికం తెలియకుండానే ఇన్ని హామీలు ఇచ్చారా?

రూ.49.50వేల కోట్లు రైతు రుణమాఫీ చేయాల్సిందే

మైనార్టీలకే పండుగలా? బిసిలకు పర్వదినాలు లేవా?

పద్దులపై చర్చలో బిజెపి ఎమ్మెల్యే పాయల్ శంకర్

హైదరాబాద్, మార్చి 24, ప్రభాతవార్త: 'ఏ మాటకు ఆ మాటే.. కఠిన నిర్ణయాలు తీసుకోనేందుకు ధైర్యం కూడా కావాలి, సిఎం వెనుకడాటం లేదు, తెలంగాణ ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం అవుతుందని భావిస్తే ఇంతమంది ప్రాణత్యాగం చేసేవారు కాదేమో..' అంటూ శాసనసభలో బిజెపి ఎమ్మెల్యే పాయల్‌శంకర్ పద్దులపై చర్చ సందర్భంగా అన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలు సరైన రీతిలో అమలు కావాలంటే ఉద్యోగులు కూడా సంతోషంగా ఉండాలి, లేదంటే సక్షేమ పథకాలు సరిగా అమలుకావని పాయల్ శంకర్ అన్నారు. సంక్షేమం మాట దేవుడు ఎరుగు.. నేను జమచేసుకొన్న నా పొదుపు రావడంలేదు. నా బిడ్డ పెళ్లి చేయాలే, నా కొడుకు పెళ్లి చేయాలే, ఆసుపత్రి బిల్లు కట్టాలే, ఇల్లు కట్టుకోవాలని ఆవేదన చెందుతున్నారు. రోజు అనేకమంది ఉద్యోగులు ఫోన్ చేస్తున్నారు. ముందు ఈ రాష్ట్ర పరిస్థితి బాగుపడాలే.. దానికోసం ఈ ప్రభుత్వం ఏం చేస్తున్నదని ఎమ్మెల్యే పాయల్ శంకర్ డిమాండ్ చేశారు. నేను ఈరోజు ఉన్న ప్రభుత్వంపై నిందేసి... గతంలో ఉన్నవారిపై అనేసి నేను ముగించాలని అనుకోవడంలేదు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగుంటేనే కదా ఈ సంక్షేమ పథకాలు అమలు అయ్యేది. ఒక పక్క మా ప్రభుత్వ ఉద్యోగులు 310 జిఒతోని ఆ రకంగా ఇబ్బంది ఉంటే వాళ్లు జమ చేసుకున్న డబ్బులు కూడా ఇవ్వలేని దుస్థితిలో ఉంటే సంక్షేమ పథకాలు ఏరకంగా అమలు చేయగలరో ప్రభుత్వం ఆలోచించాలే. తెలంగాణ వచ్చిన తరువాత రాష్ట్రం ఆర్థిక వ్యవస్థ ఇంత చిన్నాభిన్నం అవుతుందని, జీతాలు ఇవ్వని పరిస్థితిలోకి వెళుతుందని ఎవ్వరు భావించలేదని ఆయన ఆవేదన చెందారు. ముఖ్యమంత్రికి తెలియదా అధ్యక్షా రాష్ట్ర ఆర్థికవ్యవస్థకు కేన్సర్ ఉన్నదని ఆ రోజు ఎంపిగా, మాజీ శాసనసభ్యుడిగా పిసిసి చీఫ్‌గా ఈ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ గురించి తెలియకుండానే ఇన్ని హామీలు ఇచ్చారా అని ఆయన నిలదీశారు. ఈ రాష్ట్రం మా చేతికి ఇస్తే అన్ని రకాలుగా చక్కబరుస్తామని అనేక బహిరంగ సభల్లో మాట్లాడిన రేవంత్‌రెడ్డి ఇప్పుడు తప్పించుకోవడానికి వీలులేదని శంకర్ అన్నారు.

ఎస్ఎల్‌బిసి లెక్కల ప్రకారం రూ.49వేల 500కోట్లు రుణాలు రైతులు తీసుకొన్నారు. గత బడ్జెట్‌లో రైతుల రుణమాఫీ కోసం 31వేల కోట్లు బడ్జెట్‌లో పెట్టామని తెలిపారు. 19వేల కోట్లు త్వరలో సమకూర్చుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అంటే మొత్తం రుణమాఫీ అవుతుందని భావించామని అన్నారు. రెండులక్షల లోపు రుణం ఉండి కూడా రుణమాఫీ కాని ఒక వ్యక్తి కలెక్టర్, వ్యవసాయ అధికారి చుట్టు తిరుగుతున్నా ఫలితంలేదు. రైతుల బాధలను అర్థం చేసుకోండి అని పాయల్‌శంకర్ అన్నారు.

వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమాధానం ఇస్తూ.. చిన్న రాష్ట్రం, కొత్తరాష్ట్రం ఇప్పుడు 20వేల కోట్లు మొదటి సంవత్సరంలోనే ఆర్థిక పరిస్థితి వెసులుబాటులేని స్థితిలోనే రుణమాఫీ చేశాం. గతంలో 11వేల కోట్లు అరకొరగా గత ప్రభుత్వం చేసిందని తుమ్మల వివరించారు. దానికి ఎనిమిదివేల 8,500 కోట్లరూపాయలు వడ్డీకోసం కట్టారని గత పాలనలోని రుణమాఫిపై మాట్లాడుతుంటే బిఆర్ఎస్ అభ్యర్థి పల్లారాజేశ్వర్‌రెడ్డి రైతుబంధు సంగతేంటని రన్నింగ్ కామెంట్రీ వినిపించడంతో పల్లా... రైతుబంధు విషయం నాకు తెలుసు అని తుమ్మల ప్రతిస్పందించారు. 33వేల కోట్లు రైతు భరోసా చెల్లించామని, అందులో రూ.7625కోట్లు గత ప్రభుత్వం బకాయిలు కూడా చెల్లించామని తెలిపారు. తదనంతరం పాయల్ శంకర్ మాట్లాడుతూ ఫీజు రియింబర్స్‌మెంట్ అంశంలో బిసిలకు అన్యాయం చేసి మైనార్టీలకు మాత్రమే ఇచ్చారని మాకు పండుగలు లేవా బిసిలకు ఉగాది పండుగలు అని ప్రశ్నించారు. రాష్ట్ర ఆర్థిక సంపద పెంచండి వాటి ఫలాలు పంచండి కానీ భూములు విక్రయించి అప్పులు తెచ్చి పెట్టవద్దని ఆయన సూచించారు.

'మార్పు ప్రాణాంతకంగా పరిణమించింది!'

హైదరాబాద్ అభివృద్ధిని విస్మరిస్తున్న ప్రభుత్వం

తగ్గుతున్న ఉద్యోగకల్పన.. నిష్క్రమిస్తున్న పరిశ్రమలు

శాసనసభలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే వివేకానంద

హైదరాబాద్, మార్చి 24, ప్రభాతవార్త: 'మార్పు ప్రాణాంతకంగా మా తమ్ముడు వేణుగోపాల్‌రెడ్డికి పరిణమించింది. మన ప్రభుత్వం గెలిపించు కోవాలని తమ్ముడు నాకు ఫోన్‌చేసి చెప్పాడు కాంగ్రెస్‌కు ఓటేయించి వాడి ప్రాణాలమీదికి తెచ్చుకొన్నాడు... ఇప్పుడు రియల్ కుదేలవడంతో బలవన్మరణం చెందాడు..' కొంపల్లిలో ఇటీవల నేను, కెటిఆర్ ఇద్దరం పరామర్శకు వెళ్లిన ఇంట్లో ఓ సోదరి ఇలా కన్నీరు పెట్టుకొంది. గత పదిహేను నెలలుగా తెలంగాణలో అన్ని రంగాలు కుదేలైనాయనని బిఆర్ఎస్ ఎమ్మెల్యే వివేకానంద విమర్శించారు. సోమవారం బడ్జెట్ పద్దులపై చర్చ జరిగింది. పురపాలక సంక్షేమ పరిశ్రమలు, ఐటీ, పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి పద్దులపై చర్చను శాసనసభ వ్యవహారాల మంత్రి డి. శ్రీధర్‌బాబు, మహిళా శిశుసంక్షేమంశాఖ మంత్రి సీతక్క ప్రతిపాదించారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యే వివేకానంద పద్దుల డిమాండ్‌పై మాట్లాడుతూ సింగాపూర్‌కు మన సిఎం, ఐటి మంత్రి పోయి ప్రైవేటు కంపెనీలతో పెట్టుబడులకు సమావేశాలు నిర్వహిస్తే సింగపూర్‌ప్రైమినిస్టర్ ఒడిశాకు వచ్చి ఎంవోయులు కుదుర్చుకున్నారని, ఇక్కడకు పెట్టుబడులు రాకపోగా ఉన్న అభివృద్ధి దెబ్బతింటున్నదని ఆవేదన చెందారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో కొత్తగా ఒకలక్షా 47వేల మంది యువతకు ఐటి కంపెనీలు ఉద్యోగాలు కల్పిస్తే ఈ పదిహేను నెలలలో వాటి సంఖ్య కేవలం 42వేలకు పడిపోయిందని గణాంకాలతో వివేకానంద వివరిం చారు. ఐటి ఎగుమతుల విలువ గతంలో 2,41,235 కోట్లు అంటే 31శాతం వృద్ధిరేటుతో ఉండేదని తెలిపారు. ప్యూచర్ సిటీ పేరుతో హైదరాబాద్ నగరం అభివృద్ధిని పూర్తిగా పాలకులు విస్మరి స్తున్నా రని హైదరాబాద్ నగరం అభివృద్ధి పాలకులు విస్మరించడంతోపాటు హైడ్రా, మూసీ సుందరీకరణ పేరుతో ఇళ్లను కూల్చివేయడం, రాయదుర్గం నుంచి ఎయిర్‌పోర్టుకు వెళ్ళే మెట్రో ప్రాజెక్టును అటుకెక్కించడంతో తెలంగాణ ఆర్థిక వ్యవస్థపైనే పెను ప్రతికూల ప్రభావం పడిందని పేరెన్నికగల పలు కార్పొరేట్ కంపెనీలు హైదరాబాద్ నుంచి పెట్టుబడి ఉపసంహరించుకొని పొరుగు రాష్ట్రాలకు పారిపోతున్నాయని ఆవేదన చెందారు. జిహెచ్ ఎంసికి రూ.2654కోట్లు కేటాయిస్తే కేవలం రూ1.200కోట్లు మాత్రమే విడుదలచేశారని వివేకానంద విమర్శించారు. జలమండలికి రూ.3385కోట్లు కేటాయిసేనత రుణాలకే రూ.800కోట్లు విడుదల చేశారని ఆయన అన్నారు. రాయదుర్గం నుంచి ఆర్‌జిఐ వరకు మెట్రో రైలు సర్వేసు అభివృద్ధి పనులు చేయాల్సి ఉండగా ఆ పనులు మధ్యలోనే నిలిపివేశారని దీనితో ఐటి కంపెనీలు పెట్టుబడి పెట్టడానికి వెనుకాడుతున్నారని ఆవేదన చెందారు. పాతబస్తీ నుంచి మెట్రోకు రూ.1100 ప్రతిపాదించి రూ.300 కోట్లు మాత్రమే ఇచ్చారని ఆయన విమర్శించారు. మూసీ నది ప్రక్షాళనకు కాలుష్య రహిత నదిగా తీర్చిదిద్దేందుకు రూ.1500కోట్లు ప్రతిపాదించి 80కోట్లు విడుదల చేశారని ఆయన అన్నారు. గత ఏడాది గణాంకాలను పరిశీలిస్తే పూర్తిగా హైదరాబాద్ విస్మరిస్తున్నట్లుగా ఉందని పేర్కొన్నారు. రీజినల్‌రింగ్ రోడ్ రూ.2000కోట్లు హెచ్ఎండిఏ 2000కోట్లు అభివృద్ధి పనునలకు రూ.500కోట్లు కేటాయించినా వాటిని విడుదల చేయలేదని విమర్శించారు. నీటికోసం ప్రజలు పాట్లు పడుతున్నారని అన్నారు. ఎన్ఎస్‌పి డెడ్‌స్టోరేజి నుంచి నీటిని తరలించే సుంకిశాల కూలిన ఘటనపై మెగా ఇంజనీర్ కంపెనీ ఎందుకు చర్యలు తీసుకోవడంలేదని ఆయన నిలదీశారు. కొండపోచమ్మ నుంచి నీటిని హైదరాబాద్‌కు తరలించకుండా 63 కిమి దూరంలో ఉన్న మల్లన్నసాగర్ నుంచి ఆరేడువేల కోట్ల రూపాయలు పెట్టి నీరు తీసుకొని రావడానికి ప్రభుత్వం పూనుకోవడం పట్ల ఆయన అభ్యంతరం వ్యక్తంచేశారు. ఒకే కంపెనీకి 200 పైగా సబ్‌స్టేషన్‌లను నిర్మించే పనులు అప్పగించడంతో అవి జరుగకపోగా కరెంటు లోడ్ పెరిగి నిత్యం కరెంటు పోతున్నదని వివేకానంద తెలిపారు. ఐటి కారిడార్‌లో రెండేసి గంటలు కరెంటు కోతలు సరికాదని ఆయన సూచించారు. కూట్లో రాయితీయనోళ్ళు ఏట్లో రాయితీస్తారా ఒలంపిక్స్ తెలంగాణలో నిర్వహిస్తారా అని వివేకానంద ప్రశ్నించారు.

వ్యవసాయ, ఉద్యానవన విశ్వవిద్యాలయాలకు నిధులు ఇవ్వండి

కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్‌కు మల్లు రవి విజ్ఞప్తి

హైదరాబాద్,మార్చి24,ప్రభాతవార్త: తెలంగాణలోని వ్యవసాయ, ఉద్యానవన, పశుసంవర్ధక విశ్వవిద్యాలయాలలో మౌళిక వసతులతోపాటు అకాడమిక్ అంశాల అభివృద్ధికి యాభైశాతం కేంద్రప్రభుత్వ నిధులు సమకూర్చాలని నాగర్‌కర్నూల్ ఎంపి మల్లురవి విజ్ఞప్తి చేశారు.ఢిల్లీలో సోమవారం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మాలా సీతారామన్‌ను కలిసి తెలంగాణలో సాగు విస్తీర్ణం దినదినం పెరుగుతోందని సాంప్రదాయక పంటలు మాత్రమే కాకుండా రైతుకు లాభదాయకంగా ఉండే ఆహారపంటలు వాణిజ్యతరహాలో పండించేందుకు వీలుగా వ్యవసాయ విశ్వవిద్యాలయాలను అభివృద్ధి చేసుకోవాల్సిన అవసం ఉందని తెలిపారు. అదే విధంగా కూరగాయల, పండ్ల వంటి సాగు విస్తీర్ణం పెంచి వాతావర్ణసమతుల్యత కాపాడేందుకు వీలుగా రసాయనేతర పంటలు దిగుబడికి వీలుగా పరిశోదనలు జరిపేందుకు నిధులు సమకూర్చాల్సిన అవసం ఉందని తెలిపారు. పశుసంవర్ధ యూనివర్సిటీ ఆవశ్యకతను వివరించారు.పాడిపంటలు ఉంటేనే పల్లెలు ఆర్థికంగా పుష్టితో ఉంటాయని వీటిని కొత్తగా తెలంగాణలో అభివృద్ధి పరిచేందుకు వీలుగా సహాయం అందించాలని కోరారు. అలాగే ఏవియేషన్ మంత్రిని కలిసి మహాబూబ్‌నగర్‌కు ఏయిర్‌పోర్టు ఇవ్వాలని కోరారు.

గిరిజన తండాలకు రహదారులు నిర్మించాలి

సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ

హైదరాబాద్, మార్చి 24, ప్రభాతవార్త: మారుమూల గిరిజన తండాలకు కూడా రహదారులు నిర్మించాలని.. వైద్య సదుపాయం బాగా పెరగాల్సిన అవసరం ఉందని సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ డిమాండ్ చేశారు. గిరిజనులు పండించే ఆరుకు కాఫీ ప్రోత్సాహానికి అటు ఆంధ్రప్రదేశ్‌తోపాటు ఇటు కేంద్రప్రభుత్వం కలిసి అరుకు కాఫీని పార్లమెంట్ సభ్యులకు రుచి చూపించడంతోపాటు రెండు షాపులుకూడా ప్రారంబించినందుకు అభినందిస్తున్నట్టు నారాయణ తెలిపారు. అలాగే గిరిజనప్రాంతంలో చిరుధాన్యాలు, పిప్పళ్ళు, మిరియాలు, ఔషద ప్రయోజనాలకు ఉపయోగపడే వన మూలికల పెంపుదలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సహించాలన్నారు.

దేశంలో జనగణనతో కులగణన చేపట్టాలి

సీనియర్ కాంగ్రెస్ నాయకుడు వి.హనుమంతరావు

హైదరాబాద్, మార్చి 24ప్రభాతవార్త: దేశంలో జనగణన తోపాటు కులగణన చేపట్టాలని సీనియర్ కాంగ్రెస్ నాయకుడు వి.హనుమంతరావు డిమాండ్‌చేశారు. సోమవారం గాంధీభవన్‌లో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన చేపడితే జనాభా ప్రాతిపదికన చేయకుండా భౌగోళిక చదరపు అడుగులకు అనుగుణంగా చేయాలని సూచించారు. జనాభా ప్రాతిపదికన చేయడం వల్ల దక్షిణభారత దేశం తీవ్రంగా నష్టపోతుందని ఆయన ఆవేదనచెందారు. దక్షిణభారత దేశంలోని అన్ని రాజకీయపార్టీలు దీనిని వ్యతిరేకించాలని కోరారు. పార్లమెంట్‌లో 42శాతం రిజర్వేషన్‌కు అనుకూలంగా మోడీ ప్రభుత్వం కూడా పార్లమెంట్‌లో తీర్మాణం చేసిబిల్లుకు మద్దతు తెలుపాలని కోరారు. లోక్‌సభ ప్రతిపక్షసభ్యుడు రాహుల్‌గాంధీ ఈ విషయంలో నరేంద్రమోడీని కలుస్తానరని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా ఢిల్లీకి వెళ్ళి అదే పనిపై పోయారని తెలిపారు.

రేవంత్‌రెడ్డి చిల్లర రాజకీయాలు మానుకోవాలి

గజ్వేల్‌తో కెసిఆర్‌కు తల్లీపిల్ల బంధం

మాజీమంత్రి హరీశ్‌రావు

మీడియాతో మాట్లాడుతున్న మాజీమంత్రి హరీశ్‌రావు

గజ్వేల్, మార్చి 24, ప్రభాతవార్త: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిల్లర, దివాల్‌కోర్ రాజకీయాలు చేస్తున్నారని సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. సోమవారం గజ్వేల్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గజ్వేల్‌తో కెసిఆర్ బంధం తల్లి పిల్ల బంధమని, కెసిఆర్ కృషితోనే సకల సౌకర్యాలు, అభివృద్ధితో ఆదర్శ పట్టణంగా తయారైందన్నారు. రాష్ట్రంలోనే గజ్వేల్‌ను రోల్‌మోడల్‌గా తీర్చిదిద్దిన ఘనత కెసిఆర్‌దే అన్నారు. సాగునీరు, త్రాగునీరుతో పాటు గజ్వేల్‌ను అన్ని రంగాలలో అభివృద్ధి చేశారని, గజ్వేల్‌కు రైలు తీసుకువచ్చిన ఘనత కెసిఆర్‌దే అన్నారు. రేవంత్‌రెడ్డి అధికారంలోకి రావడంతోనే భూములు అమ్ముకునే పరిస్థితి ఏర్పడిందన్నారు.

రాష్ట్రం మొత్తం దివాలా తీసిందని, గతంలో ఉన్న నాయకులు కనీసం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మూడు కిలోమీటర్ల రోడ్డులో 36 గుంతలు పడినా ఎవరూ పట్టించుకోలేదని, కెసిఆర్ గజ్వేల్ రాకతోనే నాలుగు లైన్ల రోడ్డును ఏర్పాటు చేశారన్నారు. రేవంత్‌రెడ్డి సిఎం అయినా గజ్వేల్ మీద ఏడుస్తూనే ఉన్నాడని, కెసిఆర్ అంటే రైతుబంధు అని, రేవంత్‌రెడ్డి అంటే రైతుబంధు మింగిన రాబందు అని ఘాటుగా విమర్శించారు. కెసిఆర్‌ను విమర్శించే నైతిక హక్కు రేవంత్‌రెడ్డికి లేదని హెచ్చరించారు.

నిర్వాసితుల సమస్యలపై అసెంబ్లీలో నిలదీస్తా

కొండపోచమ్మ, మల్లన్నసాగర్ భూ నిర్వాసితుల సమస్యలపై ఈనెల 26న అసెంబ్లీలో కట్ మోషన్ ఇస్తున్నానని, ఇరిగేషన్ మీద మల్లన్నసాగర్ ముంపు బాధితుల సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తానన్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు ముంపు బాధితులకు సుమారు 90 శాతం వరకు ప్యాకేజీలు అందించారని, కొంత మంది నిర్వాసితులకు కోర్టు ఉత్తర్వులు ఇవ్వడం జరిగిందని, మరో 200 కోట్ల నిధులు విడుదల చేస్తే వారి సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. రేవంత్‌రెడ్డికి దమ్ముంటే ముంపు గ్రామాల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం గజ్వేల్ పట్టణంలో మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో తంజుముల్ మజీద్‌లో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్‌హుస్సేన్, మాజీ కార్పోరేషన్ చైర్మన్లు దేశపతి శ్రీనివాస్, ఎర్రోళ్ల శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి, ఏఎంసి మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, అంజిరెడ్డి, నూనె కుమార్‌యాదవ్, పంగ మల్లేశం, ఊడెం కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హిందూ సమాజానికి కెటిఆర్ క్షమాపణ చెప్పాలి

బిజెపి అధికార ప్రతినిధి రాణిరుద్రమ

హైదరాబాద్, మార్చి 24, ప్రభాతవార్త: మాజీ మంత్రి కెటిఆర్ రాములవారి అక్షింతలపై రాజకీయ వ్యాఖ్యలు చేస్తూ, చివరకు దేవుడిని కూడా రాజకీయాల్లోకి తీసుకురావడం సిగ్గుచేటు అని బిజెపి అధికార ప్రతినిధి రాణి రుద్రమ మండిపడ్డారు. సోమవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. మాజీ మంత్రి కెటిఆర్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని, హిందూ సమాజానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. కరీంనగర్ సభలో కెటిఆర్ అహంకారంతో మాట్లాడారు. అయోధ్యనుంచి అక్షింతలు రాలేదని, తెలంగాణలో రేషన్ బియ్యాన్ని ఇంటింటికి పంచి బిజెపి అధికారంలోకి వచ్చిందని తప్పుడు ఆరోపణలు చేశారన్నారు. అయోధ్యలో ఉన్నది బాలరాముడి గుడి లేదా సీతారాముల గుడి అన్న విషయం కెటిఆర్‌కి తెలియదు అన్నారు. తెలంగాణలోని రేషన్ బియ్యాన్ని అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలుగా ప్రజలకు పంచారంటూ హిందూ సమాజాన్ని కించపరిచేలా మాట్లాడారు. రంజాన్ సందర్భంగా ముస్లింలను శాంతిపరిచే ఉద్దేశంతో, హిందూ దేవుళ్లను కించపరిచేలా కెటిఆర్ చేసిన వ్యాఖ్యలకు ఆయన సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కెసిఆర్, కెటిఆర్ వంటి నాయకులతో పాటు, కాంగ్రెస్ నాయకులు కూడా హిందుత్వాన్ని హేళన చేస్తూ బిజెపిపైన విమర్శలు గుప్పిస్తు న్నారని అన్నారు. ఎన్నికల సమయంలో ముస్లింల ఓటుబ్యాంకు కోసం హిందూ దేవుళ్లను, హిందువుల మనోభావాలను కించపరిచే విధంగా మాట్లాడటం దారుణంగా ఉందన్నారు. 'దక్షిణాది రాష్ట్రాల ప్రజలు పిల్లలను కనడం లేదని, అందుకే తమపై కుట్ర జరుగుతోందని హీనంగా మాట్లాడటం దారుణం. బిజెపి ఎక్కడైనా పిల్లలు కనొద్దు, సంతానాన్ని పెంచవద్దు, జనాభా తగ్గించుకోవాలి' అని చెప్పిందా? అంటూ ప్రశ్నించారు.

తులం బంగారం ఎక్కడ.. రంజాన్ తోఫాలు ఎక్కడ?

ప్రజలకు హామీలు ఇస్తున్నారు.. నెరవేర్చేందుకు నిధులు లేవు

ఫేక్‌ల గురించి కథ చెప్పిన అక్బరుద్దీన్ ఒవైసి

హైదరాబాద్, మార్చి 24, ప్రభాతవార్త: ప్రభుత్వాలు ప్రజలకు ఎన్నో హామీలు ఇస్తున్నాయని, అయితే ఆ హామీలు నెరవేర్చేందుకు నిధులు లేవని ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసి అన్నారు. ఇది చేస్తాం, అది చేస్తాం అంటూ ప్రజలను విశ్వసింపజేసేలా హామీలు ఇస్తూ, ఆర్థిక భారం పెంచుకుంటే రాష్ట్ర ఖజానా ఖాళీ అయిప

25-3pg10.qxd:25-3pg10.qxd 01/01/01 7:40 AM Page 1

ముంబై ఇండియన్స్ పడి లేచేనా?

కెప్టెన్స్ మారినా మారని అదృష్టం
13 సీజన్లుగా ఫస్ట్ మ్యాచ్‌లో ఓటమి
అయినా 5 సార్లు టైటిల్ కైవసం

న్యూఢిల్లీ: ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్) చరిత్రలో ముంబై ఇండియన్స్ ఇండియన్ అత్యంత విజయవంతమైన జట్లలో ఒకటి. ఐదుసార్లు టైటిల్ విజేతగా నిలిచిన ఈ జట్టుకు తొలి మ్యాచ్‌లో మాత్రం ఓడిపోవడం అలవాటుగా మారింది. ప్రస్తుత ఐపిఎల్ 2025, 18వ సీజన్‌లోనూ అదే సీన్ రిపీట్ అయింది. చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ముంబై ఓటమిపాలైంది. దీంతో గత 13 సీజన్లుగా తొలి మ్యాచ్‌లో ఓడిపోయే పరంపర కొనసాగుతోంది. 2013 నుంచి ముంబై ఇండియన్స్ ఏ ఐపిఎల్ సీజన్‌లోనూ తొలి మ్యాచ్‌లో గెలవలేదు. చివరిసారిగా 2012లో తొలి మ్యాచ్‌లో విజయం సాధించింది. అయినప్పటికీ ఆ తర్వాత అద్భుతంగా పుంజుకొనిన ఐదు సార్లు టైటిల్ గెలుచుకుంది. ఈ 13 సీజన్లలో ముంబై ఇండియన్స్ ముగ్గురు కెప్టెన్లను మార్చింది. అయినా ఫలితం మాత్రం మారలేదు. రోహిత్ శర్మ, హార్దిక్ పాండ్యా, సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్లుగా ఉన్నా, తొలి మ్యాచ్‌లో విజయం సాధించలేకపోయారు. ఈ నెల 23న చెన్నైతో జరిగిన ఐపిఎల్ మ్యాచ్‌లో ముంబై తొలుత బ్యాటింగ్ చేసి 155 పరుగులు చేసింది. ముంబై బ్యాటింగ్ లైనప్ విఫలమైంది. చెన్నై బౌలర్ నూర్ అహ్మద్ 4 వికెట్లు తీశాడు. రచిన్ రవీంద్ర (65 నాటౌట్) రాణించడంతో చెన్నై విజయం సాధించింది. రుతురాజ్ గైక్వాడ్ (53) కూడా కీలక ఇన్నింగ్స్ ఆడాడు. ముంబై రికార్డ్ ఐపిఎల్‌లో అత్యధిక సీజన్లలో తొలి మ్యాచ్‌లో ఓడిన రికార్డు ముంబై పేరిట ఉంది. అయితే, ఇలా తొలి మ్యాచ్‌లో ఓడిపోయినా. ఆ తర్వాత పుంజుకుని ఐదుసార్లు టైటిల్ విజేతగా నిలిచింది. ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2013, 2015, 2017, 2019, 2020లలో టైటిళ్లను ముంబై ఇండియన్స్ సాధించింది. ఆ సమయాల్లో కూడా ఐపిఎల్‌లో జరిగే తొలి మ్యాచ్‌లో ఓటములే ఎదురయ్యాయి. అదే సంప్రదాయాన్ని ఈ ఐపిఎల్ 18వ సీజనులోనూ పునరావృతం కావడం ముంబై ఇండియన్స్ అభిమానులకు ఇది నిరాశ కలిగించే విషయమే అయినప్పటికీ, టోర్నమెంట్ ఇంకా చాలా మ్యాచ్‌లు మిగిలి ఉన్నాయి. మరి ఈ సారి ముంబై ఇండియన్స్ జట్టు పరిస్థితి ఎలా ఉంటుందనేది ఆసక్తికరంగా తయారయింది.

ఆస్ట్రేలియా గ్రాండ్‌ప్రి రేస్‌లో..
విజేతగా ఆస్కార్ పియాస్ట్రి
హామిల్టన్, లెక్‌లెర్క్, పియరీ గ్యాస్లీలపై అనర్హత వేటు

న్యూఢిల్లీ: ఈ ఏడాది ఫార్ములావన్ సీజన్‌లో మెక్లారెన్ జట్టు అదరగొడుతోంది. ఈ సీజన్‌లోని తొలి రేసు ఆస్ట్రేలియా గ్రాండ్‌ప్రిలో మెక్‌లారెన్‌జట్టు డ్రైవర్ లాండో నోరిస్ విజేతగా నిలిచాడు. ఇక రెండో రేసు చైనా గ్రాండ్‌ప్రిలో మెక్‌లారెన్ జట్టుకే చెందిన రెండో డ్రైవర్ ఆస్కార్ పియాస్ట్రి టైటిల్ సొంతం చేసుకున్నాడు. షాంఘైలో జరిగిన ప్రధాన రేసును పోల్ పొజిషన్‌తో ఆరంభించిన 23 ఏళ్ల పియాస్ట్రి రేసు ముగిసే వరకూ తన ఆధిక్యాన్ని నిలబెట్టుకున్నాడు. నిర్ణీత 56 ల్యాప్‌ల రేసును ఆస్ట్రేలియా జాతీయుడైన పియాస్ట్రి అందరికంటే వేగంగా, అందరికంటే ముందుగా 1 గంట 30 నిమిషాల 55.026 సెకన్లలో ముగించి చాంపియన్‌గా అవతరించాడు. 2023లో మెక్లారెన్ జట్టు తరఫునే ఫార్ములా వన్‌లో అరంగేట్రం చేసిన పియాస్ట్రి వరుసగా మూడో ఏడాది అదే జట్టుతో ఉన్నాడు. గత ఏడాది హంగేరి గ్రాండ్‌ప్రి, అజర్ బైజాన్ గ్రాండ్‌ప్రిలలో అగ్రస్థానాన్ని దక్కించుకున్న పియాస్ట్రి తాజా గెలుపుతో తన కెరీర్‌లో మూడో విజయాన్ని అందుకున్నాడు. మెక్‌లారెన్‌కే చెందిన లాండో నోరిస్ రెండో స్థానంలో నిలిచాడు. నోరిస్ 1 గంట 31 నిమిషాల 04.774 సెకన్లలో గమ్యానికి చేరాడు. ఫార్ములా వన్ రేసులో ఓవరాల్‌గా 1-2 స్థానాలు మెక్‌లారెన్ జట్టు డ్రైవర్లే సొంతం చేసుకోవడం ఇది 50వ సారి అయింది. మెర్సిడెస్ డ్రైవర్ జార్జి రసెల్ మూడో స్థానంలో నిలువగా, ప్రస్తుత ప్రపంచ చాంపియన్, రెడ్‌బుల్ జట్టు డ్రైవర్ మాక్స్ వెర్‌స్టాపెన్ నాలుగో స్థానంతో సరిపెట్టుకున్నాడు. ఇక ఫెరారీ జట్టు డ్రైవర్లు చార్లెస్ లెక్‌లెర్క్, లూయిస్ హామిల్టన్ వరుసగా ఐదు, ఆరు స్థానాల్లో నిలిచారు. అలాగే పియరీ గ్యాస్లీ (ఆల్పైన్) 11వ స్థానంలో నిలిచారు. అయితే సాంకేతిక కారణాలరీత్యా రేసు ముగిశాక ఈ ముగ్గురిపై అనర్హత వేటు వేశారు. లెక్‌లెర్క్ 10 పాయింట్లను, హామిల్టన్ 8 పాయింట్లను చేజార్చుకున్నారు. 11వ స్థానంలో నిలిచినందుకు గ్యాస్లీకి ఎలాంటి పాయింట్లు లభించలేదు. ఫార్ములా వన్ నిబంధనల ప్రకారం రేసు ముగిసిన తర్వాత డ్రైవర్ల కారు కనిష్ట బరువు 800 కేజీలు ఉండాలి. అయితే లెక్‌లెర్క్, హామిల్టన్, గ్యాస్లీల కార్ల బరువు 799 కేజీలు చూపించింది. దాంతో ఈ ముగ్గురిపై రేసు నిర్వాహకులు వేటు వేసి వారిఫలితాలను రద్దు చేశారు.

ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్‌లో శ్రీనిధి డ్రా

న్యూఢిల్లీ: ఐ-లీగ్ జాతీయ ఫుట్‌బాల్ చాంపియన్‌షిప్‌లో హైదరాబాద్‌కు చెందిన శ్రీనిధి డెక్కన్ ఫుట్బాల్ క్లబ్ (ఎఫ్సీ) జట్టు ఆరో డ్రా నమోదు చేసుకుంది. చర్చిల్ బ్రదర్స్ ఎఫ్సీజట్టుతో పనాజీలో జరిగిన మ్యాచ్‌ను శ్రీనిధి డెక్కన్ ఎఫ్సీ జట్టు 1-1 గోల్స్‌తో డ్రా చేసుకుంది. ఇంటర్ కాశీ జట్టుతో జరిగిన గత మ్యాచ్‌లో స్టాపేజ్ టైమ్‌లో గోల్ సమర్పించుకొని గెలవాల్సిన మ్యాచ్‌ను శ్రీనిధి జట్టు డ్రా తో సరిపెట్టుకోగా, చర్చిల్ బ్రదర్స్ జట్టుతో స్టాపేజ్ టైమ్‌లో (90+11వ నిమిషంలో) గోల్ సాధించి ఓడిపోవాల్సిన మ్యాచ్‌లో డ్రాతో గట్టెక్కింది. స్టాపేజ్ టైమ్‌లో లభించిన పెనాల్టీ కిక్‌ను శ్రీనిధి డెక్కన్ జట్టు స్టార్ ప్లేయర్ డేవిడ్ కాస్టనెడా గోల్గా మలిచాడు. ఈ లీగ్‌లో టాప్ గోల్ స్కోరర్‌గా కొనసాగుతున్న కాస్టనెడాకిది 15వ గోల్ కావడం విశేషం. అంతకు ముందు 29వ నిమిషంలో పాపె గసామా చేసిన గోల్‌తో చర్చిల్ బ్రదర్స్ జట్టు 1-0తో ఆధిక్యంలోకి వెళ్లింది. ఇక 13 జట్లు పోటీపడుతున్న ఈ ఐ-లీగ్‌లో శ్రీనిధి డెక్కన్ జట్టు 20 మ్యాచ్‌లు పూర్తిచేసుకుంది. ఇందులో 7 మ్యాచ్‌ల్లో గెలిచి, మరో 7 మ్యాచ్‌ల్లో ఓడి, ఇంకో 6 మ్యాచ్‌లను డ్రాగా ముగించి 27 పాయింట్లతో ఆరో స్థానంలో నిలిచింది. శ్రీనిధి హైదరాబాద్ జట్టు తమ తదుపరి మ్యాచ్ ఈనెల 30 గోకులం కేరళ ఎఫ్సీ జట్టుతో ఆడుతుంది.

సెపక్ తక్రా వరల్డ్ కప్‌లో..
భారత్‌కు రజతం

న్యూఢిల్లీ: ఇంటర్నేషనల్ సెపక్‌తక్రా ప్రపంచకప్ 2025 డబుల్స్ ఈవెంట్స్ విభాగంలో, భారత మహిళల జట్టు రజత పతకాన్ని గెలుచుకోవడం ద్వారా అద్భుతమైన ఆటతీరును ప్రదర్శించింది. బీహార్ రాజధాని పాట్నాలో మయన్మార్ జట్టుతో జరిగిన గట్టి పోటీలో ఆ జట్టు స్వర్ణాన్ని కోల్పోయింది. సెపక్ తక్రా ప్రపంచ కప్‌లో ఉమెన్స్ డబుల్స్ ఫైనల్‌లో భారత మహిళల జట్టు రజతంతో సత్తా చాటింది. ఈ మ్యాచ్‌లో భారత్ 0-2 (9-15,9-15)తో మలేషియాచేతిలోఓడింది. 20 దేశాలు పోటీపడుతున్న ఈ టోర్నీలో మహిళల డబుల్స్ ఈవెంట్‌ను ప్రవేశపెట్టడం ఇదే తొలిసారి. కాగా మొదటి ప్రయత్నంలోనే భారత జట్టు రజతం దక్కించుకోవడం విశేషం. పురుషుల డబుల్స్‌లోనూ భారత జట్టు కాంస్యం గెలిచింది. ఈ టోర్నీలో భారత జట్టు ఇప్పటికే ఒక రజతం, మూడు కాంస్యాలు సాధించగా మరో మూడు విభాగాల్లో పతకాలు దక్కించుకునే దిశగా ముందుకు సాగుతోంది.

ఇక మహిళల డబుల్స్ విభాగంలో జపాన్ మరియు ఇరాన్ సంయుక్తంగా కాంస్యం సాధించాయి. డబుల్స్ ఈవెంట్‌లో, భారత పురుషుల జట్టు మలేషియాతో కలిసి కాంస్య పతకాన్ని గెలుచుకోవడంలో విజయవంతమైంది. పురుషుల డబుల్స్ చివరి మ్యాచ్ థాయిలాండ్ మరియు మయన్మార్ మధ్య జరిగింది. పురుషుల డబుల్స్‌లో థాయిలాండ్ స్వర్ణం, మయన్మార్ రజత పతకం గెలుచుకుంది. మిక్స్‌డ్ డబుల్స్ ఈవెంట్లు కూడా ఈ రోజే ప్రారంభమయ్యాయి. సెపక్ తక్రా యొక్క సాధారణ కార్యక్రమాలు రేపటి నుండి జరుగుతాయి. పాట్నా సెపక్ తక్రా ప్రపంచ కప్ 2025 మార్చి 25న ముగియనున్నాయి.

న్యూజిలాండ్‌కే టి20 సిరీస్
ఏకపక్ష పోరులో 115 తేడాతో పాకిస్తాన్‌పై గెలుపు

న్యూఢిల్లీ: టి20 సిరీస్‌ను న్యూజిలాండ్ కైవసం చేసుకోగా, పాకిస్థాన్‌కు పరాభవమే ఎదురైంది. నాలుగో టి20లో పాకిస్తాన్ చిత్తుగా ఓడింది. న్యూజిలాండ్‌లోని మౌంట్ మాంగనీలో ఏకపక్షంగా సాగిన పోరులో ఆతిథ్య న్యూజిలాండ్ 115 పరుగుల తేడాతో పాకిస్తాన్‌పై గెలుపొందింది. ఫలితంగా 5 మ్యాచ్‌ల సిరీస్‌ను న్యూజిలాండ్ మరో మ్యాచ్ మిగిలుండగానే 3-1తో సొంతం చేసుకుంది. మొదట బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 220 పరుగులు చేసింది. టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌కు దిగిన న్యూజిలాండ్‌కు ఓపెనర్లు సీఫెర్ట్, అలెన్ అదిరిపోయే ఆరంభాన్నిచ్చారు. బౌలర్‌తో సంబంధం లేకుండా ఈ జోడీ ఎడాపెడా బౌండరీలతో చెలరేగడంతో స్కోరు బోర్డు పరుగులు పెట్టింది. ఇన్నింగ్స్ ఆరంభ ఓవర్లో 2 సిక్సులు బాదిన సీఫెర్ట్, అబ్రార్ వేసిన నాలుగో ఓవర్లో 6, 4, 6 కొట్టాడు. దీంతో 4 ఓవర్లు ముగిసేసరికి న్యూజిలాండ్ 54 పరుగులు చేసింది. ఓపెనర్లు టిమ్ సీఫెర్ట్ (22 బంతుల్లో 44; 3 ఫోర్లు, 4 సిక్సులు), ఫిన్ అలెన్ (20 బంతుల్లో 50; 6 ఫోర్లు, 3 సిక్సులు) ఆకాశమే హద్దుగా చెలరేగారు. బ్రేస్‌వెల్ (26 బంతుల్లో 46 నాటౌట్; 5 ఫోర్లు, 2 సిక్స్‌లు) కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడగా, మార్క్ చాప్‌మన్ (24; 2 ఫోర్లు, 2 సిక్సులు), మిచెల్ (29; 1 ఫోర్, 1 సిక్స్) ఉన్నంతసేపు దూకుడు కనబర్చారు. పాకిస్తాన్ బౌలర్లలో హారిస్ రవూఫ్ 3, అబ్రార్ అహ్మద్ 2 వికెట్లు పడగొట్టారు. అనంతరం లక్ష్యఛేదనలో పాకిస్తాన్ పూర్తిగా తడబడింది. 16.2 ఓవర్లలో 105 పరుగులకే ఆలౌటైంది. మొత్తం జట్టులో అబ్దుల్ సమద్ (30 బంతుల్లో 44; 4 ఫోర్లు, 2 సిక్సులు), ఇర్ఫాన్ ఖాన్ (24; 4 ఫోర్లు, 1 సిక్స్) మాత్రమే రెండంకెల స్కోరు చేశారు. గత మ్యాచ్ సెంచరీ హీరో హసన్ నవాజ్ (1), కెప్టెన్ ఆఘా సల్మాన్ (1), మొహమ్మద్ హరీస్ (2), షాదాబ్ ఖాన్ (1), ఖుష్దిల్ షా (6) విఫలమయ్యారు. న్యూజిలాండ్ బౌలర్లలో జాకబ్ డఫీ 4, ఫోల్క్స్ 3 వికెట్లు పడగొట్టారు. ఇక ఇరు జట్ల మధ్య నామమాత్రమైన చివరి టి20 ఈ నెల 26న వెల్లింగ్టన్‌లో జరుగుతుంది.

వాణిజ్యం

ఐదేళ్లలో మూడో అతిపెద్ద వాణిజ్య దేశంగా భారత్

న్యూఢిల్లీ, మార్చి 24: వచ్చే ఐదేళ్లలో ప్రపంచ వాణిజ్య వృద్ధిలో భారత్ కీలక పాత్ర పోషిస్తుందని డిహెచ్ఎల్ ట్రేడ్ అట్లాస్ నివేదిక అభిప్రాయపడింది. ఈ సమయంలో ప్రపంచ వాణిజ్యంలో భారత వాటా 6 శాతానికి చేరుకుంటుందని, ఇది చైనా 12శాతం, యుఎస్ 10శాతం తర్వాత మూడో స్థానానికి చేరుకుంటుందని నివేదిక తెలిపింది. ప్రధానంగా భారత్‌తో పాటు వియత్నాం, ఇండోనేషియా, ఫిలిప్పీన్స్ లాంటి ఇతర అభివృద్ధి చెందుతున్న ఆర్థికవ్యవస్థలతో పాటు అంతర్జాతీయ వాణిజ్యంలో భారత్ ప్రాధాన్యత వేగంగా పెరుగుతోంది. ఈ దేశాలు వేగవంతమైన, ఆర్థిక వాణిజ్యంలో మొదట 30 దేశాల జాబితాలో ఉంటాయని నివేదిక అంచనా వేసింది. మిగిలిన దేశాల కంటే భారత్ మరింత వేగవంతంగా మూడో అతిపెద్ద వాణిజ్య దేశంగా నిలవనుంది. ఇటీవలి సంవత్సరాల గణాంకాల ప్రకారం, 2024లో ప్రపంచ వ్యాప్తంగా 13వ అతిపెద్ద వాణిజ్య దేశంగా ఉన్న భారత్, 2019- 2024 మధ్య ప్రతి యేటా 5.2శాతం వాణిజ్య వృద్ధి రేటును నమోదు చేసింది. అదే సమయం లో ప్రపంచ వాణిజ్య వృద్ధి రేటు 2 శాతం కంటే ఎక్కువ కావడం విశేషం. ఆర్థికంగా భారత్ స్థిరంగా ఉండడం, అంతర్జాతీ యంగా అనేక దేశాలతో భారత్ కలిగి ఉన్న నెట్‌వర్క్ కూడా ప్రపంచ వాణిజ్యంలో వాటా పెరుగుదలకు కారణమని నివేదిక పేర్కొంది. మరో ఆసక్తికర అంశం ఏమిటంటే, అమెరికా, చైనాలతో సన్నిహితంగా లేని దేశాలతో వాణిజ్యవాటా క్రమంగా పెరుగుతోంది. ఇది 2016లో 42శాతం నుంచి 2024లో 47శాతానికి చేరుకుందని నివేదిక వెల్లడించింది.

జోరు తగ్గని స్టాక్ సూచీలు

ముంబై, మార్చి 24: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ లాభాల్లో ముగిశాయి. బ్యాంకింగ్ స్టాక్స్ సూచీలను ముందుండి నడిపించాయి. దీంతో వరుసగా ఆరో ట్రేడింగ్ సెషన్‌లోనూ సూచీలు భారీగా లాభపడ్డాయి. ఇంట్రాడేలో సెన్సెక్స్ 1200 పాయింట్లకు పైగా లాభపడడంతో చాలా రోజుల తర్వాత మళ్లీ 78 రోజుల మార్కును అందుకుంది. నిఫ్టీ 23,700 స్థాయిని దాటింది. మదుపర్ల సంపదగా భావించే బీఎస్ఈలోని కంపెనీల మార్కెట్ విలువ దాదాపు రూ.5 లక్షల కోట్ల మేర పెరిగి రూ.418 లక్షల కోట్లకు చేరింది. నిఫ్టీ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు సైతం ఒక శాతం మేర లాభపడ్డాయి. సెన్సెక్స్ ఉదయం 77,456.27 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా లాభాల్లోనే కదలాడింది. ఇంట్రాడేలో 78,107.23 వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి 1078.87 పాయింట్ల లాభంతో 78వేలకు కాస్త దూరంలో 77,984.38 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం ఇంట్రాడేలో 23,700 పాయింట్ల మార్కును దాటింది. చిరికి 307.95 పాయింట్లు లాభపడి 23,658.35 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 35 పైసలు బలపడి 85.64కు చేరింది. ఎన్టీపీసీ, కోటక్ మహీంద్రా, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, టెక్ మహీంద్రా, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ షేర్లు లాభాల్లో ముగిశాయి. టైటాన్, ఇండస్ ఇండ్ బ్యాంక్, జొమాటో, మహీంద్రా అండ్ మహీంద్రా, భారతీ ఎయిర్‌టెల్ షేర్లు నష్టాల్లో ముగిశాయి. గత కొన్ని నెలలుగా విదేశీ సంస్థాగత మదుపర్లు అమ్మకాలకు దిగడంతో మార్కెట్లు తీవ్ర నష్టాలు ఎదుర్కొన్నాయి. గత మూడు నాలుగు సెషన్లుగా నెట్ బయ్యర్లుగా నిలుస్తుండడం పాజిటివ్ సెంటిమెంట్‌కు కారణమైంది. శుక్రవారం పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు దాదాపు రూ.7,470 కోట్ల విలువైన షేర్లను కొనుగోలు చేశారు. అమెరికాలో బాండ్ల రాబడి తగ్గుముఖం పట్టడం కూడా మన మార్కెట్లకు పాజిటివ్‌గా మారింది.

ఎటిఎం ఛార్జీల పెంపు

ముంబై, మార్చి 24: ఎటిఎం ఇంటర్‌ఛేంజ్ ఫీజుల పెంపునకు రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఆమోదం తెలిపింది. ఆర్థిక లావాదేవీలకు రూ.2, ఆర్థికేతర లావాదేవీలకు రూ.1 ఛార్జీలను పెంచింది. మే 1 నుంచి అమల్లోకి రానున్న ఈ ఛార్జీల పెంపు పరిమిత ఎటిఎం నెట్‌వర్క్ ఉన్న చిన్న బ్యాంకులపై ఎక్కువ ప్రభావం చూపుతుందని భావిస్తున్నారు. పెంచిన ఇంటర్‌ఛేంజ్ ఫీజులను కస్టమర్లకు బదిలీ చేయాలా వద్దా అనే దానిపై బ్యాంకులు ఇంకా నిర్ణయం తీసుకోలేదు. కానీ చివరికి భారాన్ని వినియోగ దారులపైనే వేస్తారన్న చర్చ సాగుతోంది. గత పదేళ్లలో ఇంటర్ చేంజ్ ఫీజులను సవరించినప్పుడల్లా బ్యాంకులు ఆ భారాన్ని కస్టమర్ల పైనే వేశాయి. ఈసారి కూడా ఇందుకు భిన్నంగా ఏమీ ఉండదని, బ్యాంకులు కస్టమర్లకు ఫీజులు పెంచే అవకాశం ఉందని తెలుస్తోంది. ఎటిఎం ఇంటర్ చేంజ్ ఫీజు అనేది ఎటిఎం సేవలను ఉపయోగించడానికి ఒక బ్యాంకు మరొక బ్యాంకుకు చెల్లించే ఛార్జీ. ఆర్‌బిఐ గతంలో 2021 జూన్‌లో ఇంటర్‌చేంజ్ ఫీజును సవరించింది. నగదు ఉపసంహరణ వంటి ఆర్థిక లావాదేవీలకు ఇంటర్ఛేంజ్ ఫీజును రూ.17 నుంచి రూ.19కి, బ్యాలెన్స్ ఎంక్వైరీలు వంటి ఆర్థికేతర లావాదేవీలకు ఇంటర్ఛేంజ్ ఫీజును రూ.6 నుంచి రూ.7కు పెంచారు. ఇంటర్ఛేంజ్ ఫీజుల పెంపునకు అనుమతిస్తూ తీసుకున్న నిర్ణయాన్ని నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(ఎన్‌పిసిఐ) మార్చి 13న బ్యాంకులు, ఇతర వాటాదారులకు తెలియచేసింది. ఇంటర్ఛేంజ్ ఫీజుల పెంపును అమలు చేసేందుకు ఎన్‌పిసిఐ ఆర్‌బిఐ అనుమతి కోరింది. ప్రస్తుత ఫీజు విధానంలో కార్యకలాపాలు నడపడం ఆర్థికంగా కష్టంగా ఉన్న వైట్ లేబుల్ ఎటిఎం ఆపరేటర్ల విజ్ఞప్తుల మేరకు ఇంటర్ ఛేంజ్ ఫీజును పెంచినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి.

5జి విస్తరణపై నోకియా నివేదిక..

ముంబై, మార్చి 24: దేశంలో వివిధ టెలికం సంస్థలు 5జి నెట్‌వర్క్ పరిధిని విస్తరిస్తు న్నాయి. ఇందుకోసం అవసరమయ్యే మౌలిక సదు పాయాలపై భారీగా పెట్టుబడులు పెడుతున్నాయి. ఇటీవల విడుదలైన 'నోకియా 2024 మొబైల్ బ్రాడ్‌బ్యాండ్ ఇండెక్స్ రిపోర్ట్' దేశీయ 5జి నెట్‌వర్క్ విస్తరణను విశ్లేషించింది. దేశవ్యాప్తంగా మెరుగవు తున్న టెలికం కనెక్టివిటీని ఈ నివేదిక హైలైట్ చేసింది. 2024లోనే 5జి డేటా ట్రాఫిక్ మూడు రెట్లు పెరగడం విశేషం. మెట్రోపాటిటన్ ప్రాంతాల్లో మొబైల్ బ్రాడ్‌బ్యాండ్ వాడయంలో 5జి నెట్‌వర్క్ ప్రస్తుతం 43శాతం వాటాను కలిగి ఉంది. 2023 నుంచి ఈ వాటా దాదాపు రెట్టింపు అయింది. 2024లో ప్రతి వినియోగదారుడి సగటు నెలవారీ డేటా వినియోగం 27.5 జిబికి చేరు కుంది. గత ఐదేళ్లలో 19.5శాతం సమ్మిళిత వార్షిక వృద్ధి రేటు చొప్పున ఈ వినియోగం పెరిగింది. స్మార్ట్‌ఫోన్లు పెరగడం, మెరుగైన ఇంటర్నెట్ సేవలు, డిజిటల్ కంటెంట్ వ్యాప్తి ఈ పెరుగుదలకు కారణమవుతున్నాయి. దేశంలో 5జి ఎకోసిస్టమ్ వేగంగా అభివృద్ధి చెందుతోంది. అందుకు కావాల్సిన పరికరాలు, మౌలిక సదుపాయాలు రెట్టింపు అవుతున్నాయి. 2025 నాటికి దేశంలో దాదాపు 90శాతం స్మార్ట్‌ఫోన్లు 5జి సామర్థ్యాన్ని కలిగి ఉంటాయని అంచనా.

అదానీ గ్రూప్‌కు రూ.3.4 లక్షల కోట్ల నష్టం..

ముంబై, మార్చి 24: 2025 ఆర్థిక సంవత్సరం అదానీ గ్రూప్‌కు చాలా అస్థిరంగా ఉంది. గ్రూప్ కంపెనీల షేర్లలో గణనీయమైన క్షీ ణత కనిపించింది. ఈ క్షీ ణతకు ప్రధాన కారణం అమెరికాలో వచ్చిన ఆరోపణలే. దీనిని అదానీ గ్రూప్ ఎప్పుడూ అంగీకరించలేదు. స్టాక్ మార్కెట్ డేటాను పరిశీలిస్తే, 2025 ఆర్థిక సంవత్సరంలో అదానీ గ్రూప్ మార్కెట్ 21 శాతం లేదా రూ.3.4 లక్షల కోట్ల నష్టాన్ని చవిచూసింది. నివేదిక ప్రకారం.. అదానీ గ్రీన్ ఎనర్జీ షేర్లు ఎక్కువగా నష్టపోయాయి. ఈసంవత్సరం వారి మార్కెట్ కేపిటలైజేషన్‌లో దాదాపు సగభాగాన్ని తుడిచిపెట్టాయి. ఆతర్వాత అదానీ ఎంటర్‌ప్రైజెస్ ఉంది. అదానీగ్రీన్ ఎనర్జీ మొత్తం మార్కెట్ క్యాప్ రూ.1.46 లక్షల కోట్లు కాగా, మార్చి 28, 2024న, ఆర్థిక సంవత్సరం చివరి ట్రేడింగ్ రోజు, కంపెనీ మార్కెట్ క్యాప్ రూ.2.90 లక్షల కోట్లుగా నమోదైంది. దీని అర్థం కంపెనీ తన మార్కెట్ క్యాప్‌లో దాదాపు 50 శాతం కోల్పోయింది. ఈ సంవత్స రం షేరు ధర 27 శాతం పడిపోయిన గ్రూప్ ఫ్లాగ్‌షిప్ కంపెనీ అదానీ ఎంటర్‌ప్రైజెస్, మార్కెట్ క్యాప్‌లో రెండవ అతిపెద్ద క్షీ ణతను రూ. 94,096 కోట్లకు చేరుకుంది. అదానీ పోర్ట్స్ అండ్ స్పెషల్ ఎకనామిక్ జోన్ కూడా క్షీ ణతను చూసింది. అదే కాలంలో దాని మార్కెట్ కేపిటలైజేషన్ రూ.33,029 కోట్లు లేదా 11.40 శాతం తగ్గింది. అదానీ టోటల్ గ్యాస్ మార్కెట్ క్యాప్ 31.84శాతం తగ్గింది. అంటే కంపెనీ మార్కెట్ క్యాప్ రూ.32,411.40 కోట్లు తగ్గింది. అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ మార్కెట్ క్యాప్ 18.95 శాతం తగ్గి రూ.14,546.59 కోట్లకు చేరు కుంది. అదానీ యాజమాన్యంలోని సిమెంట్ స్టాక్స్ కూడా క్షీ ణించాయి. ఏసీసీ, అంబుజా సిమెంట్స్ వరుసగా 23.10శాతం, 15.92శాతం పడి పోయాయి. అదానీ విల్మార్ 17.35శాతం క్షీ ణించగా, సంఘి ఇండ స్ట్రీస్ 36.84శాతం క్షీ ణించాయి. ప్రాంతీయ అనుకూల పరిస్థితులు ఉన్నప్పటికీ అదానీ పవర్ మార్కెట్ క్యాపిటలైజేషన్‌లో 2.11శాతం స్వల్ప క్షీ ణతను చూసింది. 2025లో అదానీ స్టాక్ క్షీ ణతకు విస్తృత స్టాక్ మార్కెట్ బలహీనతతో సహా అనేక కారణాలు కారణమని చెప్పవచ్చు. మార్చి 31, 2025తో ముగిసే ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో భారత ఈక్విటీ మార్కెట్ స్థూల ఆర్థిక సవాళ్లు, బలహీనమైన పట్టణ వినియోగం, ట్రంప్ సుంకాల చుట్టూ అనిశ్చితితో సహా భౌగోళిక రాజకీయ నష్టాలను ఎదుర్కొంటుంది.

చిన్న విక్రేతలకు అమెజాన్ గుడ్‌న్యూస్..

ముంబై, మార్చి 24: ప్రముఖ ఇ-కామర్స్ సంస్థ అమెజాన్ తమ వేదికపై ఉత్పత్తులు విక్రయించే చిన్న విక్రేతలకు గుడ్‌న్యూస్ చెప్పింది. 135 కేటగిరీలకు చెందిన రూ.300 కంటే తక్కువ విలువ కలిగి 1.2 కోట్ల ఉత్పత్తులకు సెల్లర్ ఫీజును రద్దు చేస్తున్నట్లు సోమవారం ప్రకటించింది. ఏప్రిల్ 7నుంచి ఇది అమల్లోకి రానుంది. ఇప్పటి వరకు తమ వేదికను ఉపయోగించుకొని ఉత్పత్తులు విక్రయించినందుకుగానూ సెల్లర్ల నుంచి అమెజాన్ కమీషన్ తీసుకుంటుంది. ఈ మొత్తం కేటగిరీని బట్టి 2 శాతం నుంచి 16శాతం వరకు ఉంటుంది. అమ్మకం ధర ఆధారంగా ఈ ఫీజును నిర్ణయిస్తుంటుంది. దీంతోపాటు వెయిట్ హ్యాండ్లింగ్, షిప్పింగ్ ఛార్జీలను కూడా అమెజాన్ తగ్గించింది. ఈజీ షిప్, సెల్లర్ ఫ్లెక్స్ వంటి ఇతర ఫుల్‌ఫిల్‌మెంట్ ఛానెల్స్‌ద్వారా చేసే షిప్పింగ్ రేట్లను రూ.77 నుంచి రూ.65కి తగ్గించినట్లు అమెజాన్ తెలిపింది. వెయిట్ హ్యాండ్లింగ్ ఫీజును కూడా కేజీకి రూ.17 వరకు తగ్గిస్తున్నట్లు పేర్కొంది. సెల్లర్ ఎవరైనా ఒకటి కంటే ఎక్కువ వస్తువులను షిప్పింగ్ చేసినప్పుడు రెండో వస్తువుపై 90శాతం మేర సెల్లింగ్ ఫీజును ఆదా చేసుకోవచ్చని అమెజాన్ ఓ ప్రకటనలో తెలిపింది. కొత్త ఫీజు విధానంలో రెండు కొంటే 10 శాతం తగ్గింపు వంటి ఆఫర్లను ప్రకటించడం ద్వారా సెల్లర్లు ఎక్కువ ఆదా చేసుకోవడం వీలుపడుతుందని అమెజాన్ తెలిపింది. తక్కువ ధరకు, మరిన్ని ఉత్పత్తులను విక్రయించుకోవడానికి వీలుగా తమ వేదికను తీర్చిదిద్దే ఉద్దేశంతో ఫీజు విధానంలో మార్పులు చేపట్టినట్లు అమెజాన్ ఇండియా డైరెక్టర్ అమిత్ నందా తెలిపారు. చిన్న విక్రేతలకు ఇది ఉపయుక్తంగా ఉంటుందని పేర్కొన్నారు. 2024 సెప్టెంబర్‌లోనూ 59 రకాల ఉత్పత్తులపై సెల్లర్ ఫీజును 3 నుంచి 12శాతం మేర తగ్గించింది.

Print